ఫలితాలను బట్టి చేసినదాన్ని సమర్థించలేం

- కేంద్రం తీరుపై సిజెఐ వ్యాఖ్య
- ఆర్టికల్ 370 రద్దుపై కొనసాగిన విచారణ

• లోపలి పేజీలో..

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 25 | విజయవాడ, శుక్రవారం 25 ఆగస్టు 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 25 August 2023 | Rs

టైబ్రేక్‌లో ప్రజ్ఞానంద ఓటమి

ఫిడే ప్రపంచకప్ చెస్ టైటిల్ విజేత కార్ల్‌సన్

లోపలి పేజీలో..



ఎస్‌కెఎం, కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త సదస్సుకు హాజరైన ప్రతినిధులు, సదస్సునుద్దేశించి ప్రసంగిస్తున్న తపన్‌సేన్, హన్నన్ మొల్లా, హేమలత

మోడానీ పాలనకు సమాధి

• బిజెపిని ఇంటికి సాగనంపాలి • ప్రైవేటీకరణ, లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, ఎంఎస్‌పి కోసం ఉమ్మడి పోరాటాలు

- ఎస్‌కెఎం, కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త సదస్సు పిలుపు
- అక్టోబర్ 3న బ్లాక్ డే
- నవంబర్‌లో రాజ్ భవన్ల వద్ద మహా పడావ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రైవేటీకరణ, లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, కనీస మద్దతు ధర(ఎంఎస్‌పి)కి చట్టబద్ధమైన హామీ కోసం ఐక్య పోరాటాలు సాగించాలని ఎస్‌కెఎం, కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త సదస్సు పిలుపునిచ్చింది. దీంతోబాటు ఈ ముదనష్టపు విధానాలకు కారణమైన కార్పొరేట్, మతతత్వ శక్తుల పాలన (మోదాని పాలన)కు చరమ గీతం పాడాలని, బిజెపిని ఇంటికి సాగనంపాలని ఈ సదస్సు తీర్మానించింది. గురువారం నాడిక్కడి తల్కటోరా స్టేడియంలో కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) సంయుక్తంగా సదస్సు నిర్వహించాయి. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయండి, కనీస మద్దతు ధర నిర్ధారించండి, నిత్యావసరాలైన ఆహార పదార్థాలపై జిఎస్‌టి ఉపసంహరించండి అన్న నినాదాలతో సదస్సు ప్రారంభమైంది. ,సదస్సు యొక్క థీమ్ నినాదం' కార్పొరేట్ కమ్యూనల్ బిజెపి-ఆరెస్సెస్ హఠావో, దేశ్ బచావో'. మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తమ జీవనోపాధిపై జరుపుతున్న ఎడాపెడా దాడులను దృష్టిలో ఉంచుకుని రైతులు, కార్మికులు ఏకతాటిపై నిలవాలని కోరింది. ఇందుకు సంబంధించి నాలుగు పేజీల డిక్లరేషన్‌ను సదస్సు ఆమోదించింది.కీలక డిమాండ్ల కోసం ఆందోళనలను మరింత ఉధతం చేయాలని సదస్సు నిర్ణయించింది. రైతు ఉద్యమం, విద్యుత్ ఉద్యోగుల ఐక్య పోరాటాలు, బిపిసిఎల్, సిఈఎల్, స్టీల్ ప్లాంట్లలో కార్మికుల నిరసనలు వంటి ఉమ్మడి పోరాటాలు విజయం సాధించిన విషయాన్ని ప్రత్యేకంగా పేర్కొంది. ప్రభుత్వం అనుసరిస్తున్న విధ్వంసకర విధానాలకు వ్యతిరేకంగా, కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల ప్రయోజనాలను పరిరక్షించేందుకు దేశంలోని రైతులు, కార్మికులు, శ్రమజీవులు ఏకం కావాలని పిలుపునివ్వడంతో సదస్సు ముగిసింది.

ప్రధాన డిమాండ్లు ఇవే

- ధరల పెరుగుదలను నియంత్రించాలి. ఆహారం, మెడిసన్, వ్యవసాయ ఇన్‌పుట్స్, వ్యవసాయ యంత్రాలు వంటి నిత్యావసర వస్తువులపై జిఎస్‌టి ఉపసంహరించాలి. పెట్రోలియం ఉత్పత్తులు, వంట గ్యాస్‌పై సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ తగ్గించాలి.
- కోవిడ్ సాకుతో ఉపసంహరించిన సీనియర్ సిటిజన్, మహిళలు, వికలాంగులు, క్రీడాకారులు రైల్వే రాయితీలు పునరుద్ధరించాలి.
- ఆహార భద్రతకు హామీ ఇవ్వాలి. సార్వత్రిక ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రవేశపెట్టాలి.
- అందరికీ ఉచిత విద్య, ఆరోగ్యం, నీరు, పారిశుధ్యం హక్కుకు హామీ. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి.
- అందరికీ ఇళ్లు ఇవ్వాలి.
- అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఎ) కఠినంగా అమలు చేయాలి. అటవీ (పరిరక్షణ) చట్ట సవరణలను, బయో డైవర్సిటీ యాక్ట్, స్థానికులకు సమాచారం

మిగతా 7లో

తగ్గేదేలే!

- జాతీయ అవార్డుల్లో సత్తా చాటిన తెలుగు సినిమా
- ఉత్తమ నటుడు అల్లు అర్జున్
- 'ఆర్ఆర్ఆర్'కు ఆరు విభాగాల్లో అవార్డులు
- ఉత్తమ నటిగా ఆలియా భట్, కృతిసనన్
- ఉత్తమ చిత్రం రాకెట్రీ, ఉత్తమ తెలుగు చిత్రంఉప్పెన
- కాశ్మీర్ ఫైల్స్‌కు 'జాతీయ సమగ్రత' అవార్డు

న్యూఢిల్లీ : జాతీయ చలన చిత్ర అవార్డులలో తెలుగు సినీ పరిశ్రమ సత్తా చాటింది. 2021వ సంవత్సరానికి గానూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులను పెద్ద సంఖ్యలో తెలుగు పరిశ్రమ దక్కించుకుంది. జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ అవార్డును దక్కించుకున్నారు. 'పుష్ప' చిత్రంలో నటనకు గాను ఈ అవార్డును ఆయనకు ప్రకటించారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఈ అవార్డును దక్కించుకున్న మొట్టమొదటి నటుడిగా అల్లు అర్జున్ చరిత్ర సృష్టించారు. ఇక ఆర్ఆర్ఆర్ చిత్రానికి వరుసగా అరు విభాగాల్లో అవార్డులు వచ్చాయి. పుష్ప సినిమాకు రెండు విభాగాల్లో అవార్డులు దక్కాయి. ఉత్తమ గీత రచయిత అవార్డు చంద్రబోస్ (కొండపొలం)కు దక్కింది. వివాదాస్పద చిత్రం కాశ్మీర్ ఫైల్స్‌కు జాతీయ సమగ్రతపై ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా ఫీచర్ ఫిల్మ్‌గా నర్గీస్‌దత్ అవార్డు రావడం గమనార్హం. ఉత్తమ చిత్ర విమర్శ అవార్డును కూడా తెలుగు పరిశ్రమే కైవసం

మిగతా 2లో

ముఖ్యమంత్రి జగన్, చంద్రబాబు, పవన్ హర్షం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తెలుగు సినిమాలైన పుష్ప, ఆర్ఆర్ఆర్, ఉప్పెన సినిమాలకు జాతీయ అవార్డులు రావడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. జాతీయ ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్‌కు, ఇతర సినిమా బృందాలు మొత్తానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పుష్ప సినిమా హీరో అల్లు అర్జున్‌కు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అల్లు అర్జున్‌కి అభినందనలు

జై భీమ్‌కు అవార్డు రాకపోవడం విచారకరం : సిపిఎం

అల్లు అర్జున్‌కి జాతీయ ఉత్తమ నటుడి అవార్డు వచ్చిన సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు. ఆయన గురువారం నాడు ఈ మేరకు ఒక ప్రకటన విడులజేస్తూ, 'పుష్ప' సినిమాలో అల్లు అర్జున్ అద్భుతంగా నటించారని. ఈ సినిమా రెండు అవార్డులు గెలుచుకుని తెలుగు సినీ పరిశ్రమకు కీర్తి గడించిపెట్టిందని అన్నారు. అలాగే ఉప్పెన,

మిగతా 2లో

ఆరోగ్యశ్రీపై అవగాహన

- 15 నుంచి ప్రచార కార్యక్రమాలు
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ ఆరోగ్యశ్రీ సేవలపై అవగాహన పెంచేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబరు 15 నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఆరోగ్యశ్రీ అమలు, వైద్యారోగ్యశాఖ పనితీరుపై గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన 17 మెడికల్ కాలేజీల్లో ఈ ఏడాది నుంచి ఐదు కాలేజీల్లో కొత్తగా ప్రవేశాలు జరుగుతున్నాయని సిఎంకు వైద్యారోగ్యశాఖ అధికారులు వివరించారు. విజయనగరం, మచిలీపట్నం, రాజమండ్రి, ఏలూరు, నంద్యాలలోని ఐదు మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలు జరుగుతున్నాయని అన్నారు. వచ్చే ఏడాది మరో ఐదు మెడికల్ కాలేజీల్లో ప్రవేశాలకు సిద్ధం అవుతున్నాయని వివరించారు. పులివెందుల, పాడేరు, ఆదోని, మార్కాపూర్, మదనపల్లెలోని మెడికల్ కాలేజీల్లో వచ్చే ఏడాది నుంచి ప్రవేశాలకు సిద్ధం చేస్తున్నామని అన్నారు. సిఎం జగన్ మాట్లాడుతూ.. వైద్యసేవలను అందించే అంశంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఆరోగ్యశ్రీలో గతంలో వున్న చికిత్సల సంఖ్యను పెంచామని అన్నారు. గతంలో కేవలం వెయ్యి చికిత్సలు వుంటే, ఇప్పుడు 3,255 అందిస్తున్నామని అన్నారు. మెడికల్ కాలేజీలు, ఆస్పత్రుల నిర్వహణ అత్యంత సమర్థవంతంగా వుండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నిర్వహణకు నిధుల సమస్య రాకుండా చూసుకునేందుకు ఒక విధానాన్ని తీసుకురావాలని ఆదేశించారు. విలేజ్ క్లినిక్‌లు, పిహెచ్‌సిలను సమన్వయం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సేవలపై ఒక యాప్‌ను, కాల్‌సెంటర్‌ను ప్రజలకు అందుబాటులో వుంచాలన్నారు. పాలకొల్లు, పార్వతీపురంలలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని, సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖ స్పెషల్ సిఎస్ ఎమ్‌టి కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో వున్నవారి కొనసాగింపునకు నిర్ణయం !

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నామినేటెడ్ పదవుల్లో వున్న అధికార పార్టీ నాయకుల కాలపరిమితి తీరినా ఇప్పుడున్న వారినే ఎన్నికల వరకు కొనసాగించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించినట్లు తెలిసింది. రాష్ట్రంలోని నామినేటెడ్ పోస్టులు అన్నిటినీ మరొకరికి అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో సగటున ఏడాది నుండి మూడేళ్ల వరకు కాలపరిమితి వుంటుందని చెప్పి వైసిపి నాయకులకు కట్టబెట్టారు. రాష్ట్రంలో 196 వ్యవసాయ మార్కెట్ కమిటీలు, 137 ప్రభుత్వ కార్పొరేషన్‌లకు ఛైర్మన్ పదవులతో పాటు 484 డైరెక్టర్ పదవులు వున్నాయి. అలాగే 56 బిసి కార్పొరేషన్లు, మూడు ఎస్‌సి కార్పొరేషన్లు, ఒక ఎస్‌టి కార్పొరేషన్‌కు కలిపి 684 మంది డైరెక్టర్లు వున్నారు. ఇప్పటికే బిసి కార్పొరేషన్ల ఛైర్మన్‌లను కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కొన్ని నెలల్లో సాధారణ ఎన్నికలు వుండగా, పదవుల విషయంలో గందరగోళం, అసంతృప్తులు బహిర్గతం కాకూడదని అన్ని నామినేటెడ్ పదవులనూ కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిసింది.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే

తాడోపేడో తేల్చుకుంటాం

- మహాధర్నాలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు హెచ్చరిక
- సిఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- ఆప్కాస్ పేరుతో కార్మికులకు తీరని ద్రోహం : ఉమామహేశ్వరరావు

మహాధర్నాకు హాజరైన కార్మికులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మున్సిపల్ రంగంలో పనిచేసే కార్మికులకు ఎంతిచ్చినా తక్కువేనని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు తీరని అన్యాయం చేశారని, ఇచ్చిన హామీని విస్మరించారని, ఇప్పటికైనా హామీ అమలు చేయకపోతే తాడోపేడో తేల్చుకుంటామని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు హెచ్చరించారు. మున్సిపల్ రంగంలోని పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులు, క్లాప్ డ్రైవర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగాలు పర్మినెంటు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ గురువారం ఉదయం విజయవాడ ధర్నా చౌక్‌లో మహాధర్నా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పోలీసు నిర్బంధాన్ని ఎదిరించి వందలాదిమంది కార్మికులు విజయవాడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ధర్నానుద్దేశించి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్షంలో ఉండి పాదయాత్ర చేస్తున్న సందర్భంగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దుచేసి వారందరినీ పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం పర్మినెంటు చేయకపోతే గద్దెదించుతామని హెచ్చరించారు. గతంలో మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేసిన నారాయణ కూడా కార్మికులకు అన్యాయం చేశారని, ఎన్నికల్లో ప్రజలు ఆయన్ను ఓడించారని చెప్పారు. ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యే పదవులు శాశ్వతం కాదని,ఎన్నికల తరువాత ఎవరు ఎక్కడ ఉంటారో కూడా తెలియదని అన్నారు. కార్మికులు

మిగతా 2లో

బ్రిక్స్‌లోకి ఆరు కొత్త దేశాలు

- అర్జెంటీనా, ఈజిప్టు, ఇథోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యుఎఇకు చోటు
- జోహన్నెస్‌బర్గ్ డిక్లరేషన్‌కు బ్రిక్స్ అధినేతల ఆమోదం

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న లూలాడసిల్వా, జిన్‌పింగ్, రమఫోసా, మోడీ, సెర్గి లావ్రోవ్

జోహన్నెస్‌బర్గ్ : విశ్వ యువనికపై బహుళ ధ్రువ కూటములు బలోపేతం అవుతున్నాయి. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా సభ్యదేశాలుగా ఉన్న బ్రిక్స్ కూటమి మరింత విస్తరించింది. కొత్తగా ఆరు దేశాలను తమ కూటమిలోకి చేర్చుకుంటూ బ్రిక్స్ అధినేతలు ఆమోదం తెలిపారు. అర్జెంటీనా, ఈజిప్టు, ఇథోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యుఎఇలు బ్రిక్స్ దేశాలతో జట్టుకట్టనున్నాయి. 2024 జనవరి నుంచి పూర్తి స్థాయి సభ్య దేశాలుగా చలామణి అవుతాయి. జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన 15వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. కొత్త సభ్యుల చేరిక వల్ల కూటమికి బలం చేకూరుతుందని, బహుళ ధ్రువ ప్రపంచం ఆలోచనపై విశ్వాసం పెరుగుతుందని ఆయన అన్నారు. 'బ్రిక్స్ విస్తరణపై కూటమి ఏకాభిప్రాయంతో వ్యవహరించినందుకు ఆనందంగా ఉంది. బ్రిక్స్‌లో అర్జెంటీనా, ఈజిప్ట్, ఇరాన్, సౌదీ అరేబియా, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ చేరికకు అంగీకరిస్తున్నాము. ఈ దేశాల నాయకులకు, ప్రజలకు అభినందనలు' అని మోడీ పేర్కొన్నారు. బ్రిక్స్ ప్రస్తుత అధ్యక్షులు దక్షిణాఫ్రికా ప్రెసిడెంట్ సిరిల్ రమాఫోసా జోహన్నెస్‌బర్గ్ డిక్లరేషన్‌ను సమర్పించారు. 'ఐక్యరాజ్యసమితి చార్టర్‌లో పొందుపరచబడిన ప్రయోజనాలు, నిబంధనలతో సహా, సమగ్రమైన బహుళ పక్ష, అంతర్జాతీయ చట్టాలను సమర్థించడంలో నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాము. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణల గురించి ఆందోళన చెందుతున్నాము. చర్చలతో కూడిన సంప్రదింపుల ద్వారా విభేదాలు- వివాదాల శాంతియుత పరిష్కారానికి నిబద్ధతతో కట్టుబడివున్నాం' అని ఆయన అన్నారు.

బ్రిక్స్ కూటమిలో 2010లో దక్షిణాఫ్రికా చివరిగా చేరింది. మళ్లీ 13 సంవత్సరాల తర్వాత బ్రిక్స్‌ను విస్తరించాలనే నిర్ణయం తీసుకున్నారు.

చందమామపై రోవర్ చక్కర్లు

న్యూఢిల్లీ : చంద్రయాన్-3 కార్యక్రమాలు సజావుగా సాగుతున్నాయని ఇస్రో వెల్లడించింది. కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం జరుగుతున్నాయి, అన్ని వ్యవస్థలు సాధారణంగా ఉన్నాయని గురువారం తెలిపింది. విక్రమ్ ల్యాండర్ నుంచి బయటకు వచ్చిన ప్రజ్ఞా రోవర్ గురువారం తెల్లవారు జాము నుంచి చంద్రుడిపై తిరగడం ప్రారంభించినట్లు వెల్లడించింది. విక్రమ్ ల్యాండర్ చంద్రుడిపై దిగిముందే తీసిన చిత్రాలను ఇస్రో గురువారం విడుదల చేసింది. చంద్రయాన్-3 గురించి ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ మాట్లాడుతూ ల్యాండర్, రోవర్ ప్రస్తుతం సక్రమంగానే పనిచేస్తున్నాయని తెలిపారు. అయితే చంద్రుడిపై వాతావరణం లేనికారణంగా అంతరిక్షం నుంచే వచ్చే గ్రహ శకలాలు, ఇతర వస్తువులు ఈ రెండిండిని ఢీకొనే ప్రమాదం ఉందని తెలిపారు.

కాగా, చంద్రయాన్-3 విజయవంతమైన సందర్భంగా ఇస్రో బృందాన్ని అభినందించడానికి ఈ నెల 26న బెంగళూరుకు ప్రధానమంత్రి మోడీ రానున్నారు.

'జిపిఎస్' బాయ్‌కట్

- ప్రభుత్వ చర్చలకు వెళ్లని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు
- ముసాయిదా ఇవ్వకుండానే హడావుడిగా పిలుపు
- వాయిదా పడ్డ సమావేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్యారంటీ పెన్షన్ విధానం (జిపిఎస్)పై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమావేశాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు బహిష్కరించాయి. జిపిఎస్ ముసాయిదాను సంఘాలకు ఇవ్వకుండానే చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన హడావుడి ప్రయత్నం బెడిసికొట్టింది. జిపిఎస్ అమలుపై త్వరలో ఆర్డినెన్స్ తీసుకొస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల జరిగిన ఎపిఎన్‌జిఒ మహాసభల్లో వెల్లడించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఇందుకు సంబంధించిన ముసాయిదాపై చర్చించి ఆమోదించుకోవాలని ప్రభుత్వం చూసింది. ఈ అంశంపై చర్చించేందుకు గుర్తింపు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో గురువారం సాయంత్రం ఐదు గంటలకు సమావేశాన్ని ఏర్పాటు చేసింది. అయితే సమావేశానికి కేవలం గంటన్నర ముందే ఆయా సంఘాల నేతలకు అధికారులు ఆహ్వానాన్ని పంపారు. జిపిఎస్‌పై తాము చర్చించబోమని, పాత పెన్షన్ విధానం (ఒపిఎస్) అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్, ఎపిటిఎఫ్, ఎస్‌టియు సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ముందే ప్రభుత్వానికి సమాధానం పంపాయి. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీకృష్ణ, ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు సమావేశానికి వెళ్లారు. మిగిలిన సంఘాలు ఎవరూ రాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నామని ఆర్థికశాఖ కార్యదర్శి చిరంజీవి చౌదరి వారికి చెప్పారు. జిపిఎస్ ముసాయిదా ఇవ్వాలని శ్రీకృష్ణ, బొప్పరాజు కోరారు. ముసాయిదా ఇచ్చేది లేదని, ముసాయిదా సారాంశాన్ని మాత్రమే ఇస్తామని అధికారులు చెప్పారు. ఈ సారాంశంపై మరో వారం రోజులు తరువాత సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

పాత పెన్షన్ విధానమే అమలు చేయాలి : యుటిఎఫ్

రాష్ట్రంలో 3 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగుల ఆకాంక్షలను చిదిమేస్తూ జిపిఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా అమలు చేయడాన్ని నిరసిస్తూ తాము చర్చలను బహిష్కరించినట్లు యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ చెప్పారు. గతేడాది ఏప్రిల్‌లో

మిగతా 2లో

విదేశాల్లో వున్నా అండగా ప్రభుత్వం

- మక్కా యాత్రికులకు సిఎం హామీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రం నుంచి ఏ దేశానికి వెళ్లినా వారి యోగక్షేమాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ అండగా వుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సిఎంను డిప్యూటీ సిఎం ఎస్‌బి అంజాద్ బాషాతోపాటు ఎపి ఎన్‌ఆర్‌టి సొసైటీ అధ్యక్షులు మేడపాటి వెంకట్, గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్, దుబాయ్ కో-ఆర్డినేటర్ సయ్యద్ నాసర్, ఖతార్ కన్వీనర్ బాలిరెడ్డి, రీజనల్ కో-ఆర్డినేటర్ ఎన్ మహేష్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా వారు మక్కా యాత్రకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన రాయితీల పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గల్ఫ్ ప్రాంతంలో వున్న ఆంధ్రప్రదేశ్ నుండి వెళ్లినవారి పరిస్థితులను వివరించారు. మక్కా నుండి తెచ్చిన పవిత్ర జలాలను సిఎంకు అందజేశారు.

వక్ఫ్ బోర్డుకు ప్రత్యేకాధికారి నియామకం చెల్లదు

- హైకోర్టు తీర్పు

ప్రజాశక్తి-అమరావతి

వక్ఫ్ చట్టం ప్రకారం రాష్ట్ర వక్ఫ్‌బోర్డుకు ప్రత్యేకాధికారిని నియమించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గత మార్చిలో ఇచ్చిన ఉత్తర్వులను జస్టిస్ వి సుజాత రద్దు చేస్తూ తీర్పు చెప్పారు. నెల్లూరు జిల్లాలోని ఓ దర్గా ముతవల్లీ హాఫీజ్‌పాషాను సస్పెండ్ చేస్తూ ప్రత్యేకాధికారి ఇచ్చిన ఉత్తర్వులను కూడా రద్దు చేశారు. వక్ఫ్‌బోర్డు ఏర్పాటు చేసే వరకు ఆ బోర్డు రోజువారీ కార్యకలాపాల నిర్వహణ బాధ్యతలను మైనారిటీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శికి అప్పగిస్తూ ఆయనను అడ్మినిస్ట్రేటర్‌గా నియమించారు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోరాదన్నారు. నెల్లూరు జిల్లా, ఎఎస్‌పేటలోని దర్గాకు చెందిన ముతవల్లీ హాఫీజ్‌పాషా దాఖలు చేసిన పిటిషన్‌ను అనుమతించారు. ముతవల్లీగా తన నియామకాన్ని రద్దు చేస్తూ ప్రత్యేకాధికారి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేసిన మరో పిటిషన్‌ను కూడా ఆమోదించారు. వక్ఫ్‌బోర్డు కాల పరిమితి పూర్తయినప్పుడు కొత్త బోర్డును ఏర్పాటు చేయాలే గానీ ప్రత్యేకాధికారిని కాదని తీర్పులో పేర్కొన్నారు.

తగ్గేదేలే!

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుంది. ఈ అవార్డును పురుషోత్తమాచార్యులకు ప్రకటించారు. జాతీయ ఉత్తమ చిత్రంగా రాకెట్రీ : ది నంబీ ఎఫెక్ట్ (హిందీ) ఎంపికకగా, ఉత్తమ తెలుగు చిత్రం అవార్డు ఉప్పెనకు దక్కింది. 2021 ఏడాదికి గాను 69వ జాతీయ ఉత్తమ చిత్రాల అవార్డులను గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ ఎంపికకాగా, ఉత్తమ నటి అవార్డును అలియా భట్ (గంగూభాయి కాఠియావాడి), కృతిసనన్ (మిమి)లకు సంయుక్తంగా ప్రకటించారు. . 31 విభాగాల్లో ఫీచర్ ఫిల్మ్స్‌కు, 24 విభాగాల్లో నాన్ ఫీచర్ ఫిల్మ్స్‌కు, 3 విభాగాల్లో రచనా విభాగానికి అవార్డులు ప్రకటించారు. 2021 సంవత్సరానికి 281 ఫీచర్ ఫిల్మ్‌లు వివిధ విభాగాల్లో పోటీ పడినట్లు జ్యూరీ కమిటీ ప్రకటించింది.

ఆర్‌ఆర్‌ఆర్ చిత్రానికి జాతీయ ఉత్తమ సంగీత (నేపథ్యం) దర్శకుడు : కీరవాణి, ఆయన కుమారుడు కాలభైరవ ఉత్తమ నేపథ్య గాయకుడు అవార్డు పొందడం విశేషం. కొమురం భీముడో పాటకు ఈ అవార్డును పొందారు. ఉత్తమ కొరియోగ్రఫీ: ప్రేమ్ రక్షిత్, ఉత్తమ యాక్షన్ డైరక్షన్ : కింగ్ సాలమన్, ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రం : రాజమౌళి, బెస్ట్ విజువల్ ఎఫెక్ట్ : వి శ్రీనివాస్ పొందారు.

ఉత్తమ దర్శకుడుగా నిఖిల్ మహాజన్ (గోదావరి -మరాఠీ) ఎంపికయ్యారు. ఇంకా ఉత్తమ సహాయ నటి : పల్లవి జోషి (ది కశ్మీర్ ఫైల్స్-హిందీ), ఉత్తమ సహాయ నటుడు : పంకజ్ త్రిపాఠి (మిమి-హిందీ), ఉత్తమ గీత రచన : చంద్రబోస్ (కొండపొలం), ఉత్తమ స్క్రీన్‌ప్లే : నాయట్టు (మలయాళం), ఉత్తమ సంభాషణలు : గంగూబాయి కాఠియావాడి (హిందీ), ఉత్తమ సినిమాటోగ్రఫీ : సర్దార్ ఉద్దమ్ (అవిక్ ముఖోపాధ్యాయ), ఉత్తమ నేపథ్య గాయని : శ్రేయఘోషల్ (ఇరివిన్ నిజాల్ - మాయావా ఛాయావా), ఉత్తమ బాల నటుడు : భావిన్ రబారి (ఛల్లో షో-గుజరాతీ). ఉత్తమ గుజరాతీ చిత్రం 'ఛల్లో' (భారత్ నుంచి అధికారికంగా ఆస్కార్‌కు వెళ్లింది), ఉత్తమ కన్నడ చిత్రంగా '777 చార్లీ', ఉత్తమ మలయాళీ చిత్రంగా 'హోమ్' ఎంపికయ్యాయి.

అల్లు అర్జున్‌కి అభినందనలు

(మొదటి పేజీ తరువాయి)

'ఆర్‌ఆర్‌ఆర్' చిత్ర బృందానికి అవార్డులు తెచ్చిన నటీ నటులకు, సాంకేతిక నిపుణులకు కూడా సిపిఎం అభినందనలు తెలియజేస్తున్నది. అదే సమయంలో అత్యంత సామాజిక స్పృహతో తీసిన గొప్ప చిత్రం 'జై భీమ్'కు ఒక్క అవార్డు కూడా ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. ఇది జాతీయ అవార్డుల పట్ల గౌరవాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ సినిమాకు ప్రత్యేక అవార్డు ప్రకటించాలని ఆయన జ్యూరీకి విజ్ఞప్తి చేశారు. మరో వైపు అవాస్తవాలు ప్రచారం చేసి, మత విద్వేషాలు పెంచే 'కాశ్మీర్ ఫైల్స్' కు అవార్డు ఇవ్వడం దేశ సమైక్యతను దెబ్బ తీసే చర్య. ఈ అవార్డులను తెరవెనక నుండి ఆరెస్సెస్ ప్రభావితం చేసినట్లు కనిపిస్తోందని శ్రీనివాసరావు పేర్కొన్నారు..

విద్యుత్ కార్మికుల వినతిపై నిర్ణయం తెలపండి

- విజయవాడ కమిషనరుకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

తమ డిమాండ్ల సాధన కోసం విద్యుత్ కార్మిక సంఘాలు చేయబోయే ధర్నాకు అనుమతి కోరుతూ దాఖలు చేసిన వినతిపత్రంపై తగిన నిర్ణయం తీసుకోవాలని విజయవాడ పోలీస్ కమిషనరుకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. డిమాండ్ల సాధన కోసం ధర్నాచౌక్ లేదా జింఖానా గ్రౌండ్స్‌లో ధర్నా నిర్వహించుకునేందుకు అనుమతివ్వాలని కోరుతూ విద్యుత్ కార్మిక సంఘాలు వినతిపత్రాన్ని పోలీసులకు అందజేశాయి. పోలీసులు అనుమతివ్వకుండా కాలయాపన చేస్తున్నారని విద్యుత్ కార్మిక సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. దీనిని న్యాయమూర్తి జస్టిస్ కొనకంటి శ్రీనివాస్‌రెడ్డి గురువారం విచారణ చేపట్టి పైవిధంగా పోలీసులకు ఉత్తర్వులు జారీ చేశారు. కార్మిక సంఘాలు పని రోజుల్లో కాకుండా సెలవు రోజుల్లో ధర్నా చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రతివాదులైన హోంశాఖ ముఖ్య కార్యదర్శి, డిజిపి, విజయవాడ కమిషనరుకు నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను ఈ నెల 29న చేపడతామని ప్రకటించారు. ఈలోగా ప్రతివాదులు తమ వాదనలతో కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయాలని ఆదేశించారు.

పోలీసు కమిషనరుకు వినతిపత్రం సమర్పించామని, ఇప్పటి వరకు ఆ వినతిపత్రంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని విద్యుత్ కార్మిక సంఘాల తరపున న్యాయవాది నల్లూరి మాధవరావు వాదించారు. ధర్నా చేసే హక్కు సంఘాలకు ఉందని, చట్ట ప్రకారం ధర్నాకు అనుమతి కోరుతూ దరఖాస్తు చేసుకుంటే పోలీసులు ఏ నిర్ణయమూ తీసుకోకుండా కాలయాపన చేయడం హక్కుల ఉల్లంఘనకు దారితీస్తుందని వాదించారు. కార్మిక సంఘాల వినతిపత్రంపై నిర్ణయం వెలువరించకపోవడం తమ హక్కులకు విఘాతం కలిగించడమేనని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడమేనని అన్నారు. శాంతియుతంగా వివిధ రూపాల్లో నిరసన తెలియజేసే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. దీనిపై ప్రభుత్వ ప్లీడర్ మహేశ్వరరెడ్డి స్పందిస్తూ.. విద్యుత్ కార్మికులు సెలవు పెట్టి ధర్నా చేయడానికి వీల్లేదన్నారు. నిత్యావసర సేవల నిర్వహణ చట్టం (ఎస్మా) పరిధిలోకి విద్యుత్ కార్మికులు ఉన్నారని చెప్పారు. ధర్నాలు, నిరసనలు చేయకుండా కచ్చితమైన నిషేధిత ఉత్తర్వులు కూడా ఉన్నాయన్నారు. ఇరుపక్షాల వాదనల తర్వాత హైకోర్టు కార్మిక సంఘాలు సమర్పించిన వినతిపత్రంపై చట్ట ప్రకారం తగిన నిర్ణయం తీసుకోవాలని విజయవాడ పోలీస్ కమిషనరును ఆదేశించింది. సెలవు దినంలో ధర్నా చేసే అంశాన్ని పిటిషనర్ సంఘాలు కూడా ఆలోచన చేయాలని పేర్కొంది.

విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి

- పాఠశాల విద్య కమిషనరు సురేష్‌కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలని ఉపాధ్యాయులకు పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్ కుమార్ అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగధనుల గురించి, వారి కష్టాల గురించి నేటి తరానికి తెలియజేయాలని తెలిపారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యాశాఖ-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన 'నా భూమి-నా దేశం' కార్యక్రమంలో గురువారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దేశం పట్ల యువతకు బాధ్యత ఉండాలని వివరించారు. సమగ్ర శిక్ష డైరెక్టరు బి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మహనీయుల జీవిత చరిత్ర, గాథలను చదివి విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు. అనంతరం కమిషనర్, డైరెక్టర్ స్వాతంత్ర్యం కోసం రాష్ట్రం నుంచి పోరాడిన నేతలను స్మరించుకునేలా పైలాన్‌ను ఆవిష్కరించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య డైరెక్టర్ పి పార్వతి, సీమ్యాట్ డైరెక్టర్ విఎన్ మస్తానయ్య, సమగ్ర శిక్ష ఎఎస్‌పిడి కెవి శ్రీనివాసులు రెడ్డి, సిఇ కె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని పాఠశాలల్లో స్కౌట్స్, గైడ్స్ బృందాలు

అన్ని పాఠశాలల్లో భారత్ స్కౌట్స్, అండ్ గైడ్స్ బృందాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ సురేష్‌కుమార్ అన్నారు. సమగ్ర శిక్ష కార్యాలయంలో జరిగిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. 26 జిల్లాల కార్యవర్గాలను వెంటనే ఏర్పాటుచేసి సంస్థను బలోపేతం చేయాలని సూచించారు. ఉన్నత విద్యలోనూ, ప్రొఫెషనల్ కోర్సుల్లోనూ, మెడికల్ కళాశాలల్లోనూ రిజర్వేషన్ సదుపాయం కల్పిస్తూ భారత్ స్కౌట్స్, అండ్ గైడ్స్ ద్వారా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. శిక్షణ కార్యక్రమాలకు నిధులను అవసరమైన మేరకు మంజూరు చేస్తామని తెలిపారు. విద్యాశాఖ డైరెక్టర్ పార్వతి మాట్లాడుతూ.. కళాశాలల్లోనూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ బి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో అవకతవకలన్నీ టిడిపివే

- సేవామిత్ర యాప్‌తో అక్రమాలు
- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఓటర్ల జాబితా అక్రమాలపై టిడిపి వైఖరి దొంగే దొంగ... దొంగ... అన్నట్లుగా వుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో సేవామిత్ర యాప్ ద్వారా పెద్దయెత్తున ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడ్డారని గుర్తుచేశారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ కేంద్రంగా బ్లూఫ్రాగ్స్, ఐటి గ్రిడ్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా చేసిన అక్రమాలపై ఆనాడు తాము ప్రతిపక్షంగా ఆధారాలతో ఫిర్యాదు చేశామని అన్నారు. సేవామిత్ర యాప్ ద్వారా సర్వే చేసి వైసిపి ఓట్లను తొలగించారన్నారు. ఆ అక్రమాలపై ఇప్పటికీ విచారణ జరుగుతోందని, త్వరలో నిగ్గుతేలుస్తామని అన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేసి ఓటర్ల జాబితాలో అక్రమాలు చేశారని విమర్శించారు. ఏ వ్యవస్థను అయినా మేనేజ్ చేయగల చంద్రబాబు ఇప్పుడు ఢిల్లీ స్థాయిలో తన టక్కుటమార విద్యను ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. గతంలో అన్యాయంగా తొలగించిన ఓట్లను చేర్పించామని అన్నారు. ఉరవకొండలో అక్రమాలంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికీ టిడిపి చేర్పించిన దొంగ ఓట్లు లక్షకు పైగా వున్నాయని తెలిపారు. ఒక్క కుప్పం నియోజకవర్గంలోనే 30 వేల దొంగ ఓట్లు వున్నాయని అన్నారు. తమ పార్టీ పార్లమెంటు సభ్యులు ఓటర్ల జాబితా అక్రమాలపై ఇసి దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు. ఉరవకొండలో ఓట్ల తొలగింపులో సరైన నిబంధనలు పాటించలేదని అధికారులను సస్పెండ్ చేశారు తప్ప ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయని కాదన్నారు.

మల్లవల్లి పారిశ్రామికవాడకు పూర్వ వైభవం

- యువగళం పాదయాత్రలో లోకేష్

కృష్ణాజిల్లాలో సాగుతున్న లోకేష్ పాదయాత్ర

ప్రజాశక్తి-గన్నవరం (కృష్ణా జిల్లా)

మల్లవల్లి పారిశ్రామికవాడకు పూర్వ వైభవం తీసుకొస్తామని, 75 శాతం ఉద్యోగాలను స్థానికులతో భర్తీ చేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పేరుతో ఆయన చేపట్టిన పాయాత్ర గురువారం కృష్ణా జిల్లా బాపులపాడు మండలంలో సాగింది. అంపాపురం నుంచి ప్రారంభమైన పాదయాత్ర రేమల్లె, రంగన్నగూడెం, సింగన్నగూడెం, మల్లవల్లి వీదుగా ఏలూరు జిల్లా నూజివీడులోకి ప్రవేశించింది.

మల్లవల్లిలో జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. రైతాంగ భవిష్యత్తు కోసం ఒక యజ్ఞంలా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లకుండా నిర్వీర్యం చేశారని విమర్శించారు. రాష్ట్ర విభజన తర్వాత టిడిపి హయాంలో మల్లవల్లిలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి వందలాది పరిశ్రమలను తీసుకొచ్చామని తెలిపారు. అశోక్ లేలాండ్ వంటి అనేక కంపెనీలను తీసుకువస్తే ఆ కంపెనీలను జగన్‌మోహన్‌రెడ్డి తరిమేశారని విమర్శించారు. 2024లో జగన్‌ను ఇంటికి సాగనంపకపోతే రాష్ట్రానికి భవిష్యత్తు ఉండదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే రైతులకు గతంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.

వైసిపి నేతల ఫ్లెక్సీలో లోకేష్ ఫొటో
వీరవల్లి పోలీస్‌స్టేషన్లో వైసిపి, టిడిపి శ్రేణుల తోపులాట

బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో లోకేష్ పాదయాత్ర చేస్తున్న సమయంలో గ్రామానికి చెందిన వైసిపి నేత లోకేష్‌కు స్వాగతం పలుకుతూ ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ, కొడాలి నాని ఫొటోలతోపాటు తమ గ్రామానికి జగన్ అందించిన సంక్షేమ పథకాలు తెలియజేస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. టిడిపి మద్దతుదారులు ఫ్లెక్సీని చింపివేయడంతో ఇరు గ్రూపుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరువురికి నచ్చజెప్పారు. వైసిపి కవ్వింపు చర్యలకు పాల్పడడంతోపాటు తమ కార్యకర్తలపై హత్యాయత్నానికి పాల్పడ్డారంటూ టిడిపి నేతలు కొనకళ్ల నారాయణరావు, దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, యార్లగడ్డ వెంకట్రావు, రావి వెంకటేశ్వరరావు తదితరులు వీరవల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం వైసిపి నాయకులు పోలీసు స్టేషన్‌కు చేరుకుని టిడిపి నాయకులపై ఫిర్యాదు చేశారు. స్టేషన్ బయట ఇరువర్గాలు బల ప్రదర్శనకు దిగడంతో స్టేషన్ వద్ద గందరగోళ వాతావరణం నెలకొంది.

గన్నవరం ఎమ్మెల్యే వంశీ వీరవల్లి పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని వైసిపి నేతలతో మాట్లాడారు. దాదాపు రెండు గంటలపాటు స్టేషన్ వద్ద హైడ్రామా కొనసాగింది. చివరకు వంశీకి జిల్లా అడిషనల్ ఎస్‌పి శ్రీహరి బాబు నచ్చజెప్పి ఆయనను అక్కడి నుంచి పంపించడంతో వివాదం సర్దుమనిగింది.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే తాడోపేడో తేల్చుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

మహాధర్నాలో అభివాదం చేస్తున్న నేతలు

శాశ్వతంగా 60 ఏళ్లపాటు విధుల్లో ఉంటారనే విషయాన్ని వారు గుర్తుపెట్టుకోవాలన్నారు. 1998 నుండి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు కాంట్రాక్టు, డైలీవేజ్, ఔట్‌సోర్సింగ్, ఎన్‌ఎంఆర్ వంటి పేర్లతో కార్మికులతో గొడ్డు చాకిరీ చేయించుకుని మోసం చేస్తున్నాయని అన్నారు. కాంట్రాక్టర్లకు డబ్బులు దోచిపెడుతున్నారన్నారు. అసలు కాంట్రాక్టు వ్యవస్థనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకూ పోరాడుతూనే ఉంటామని హెచ్చరించారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కె.ధనలక్ష్మి మాట్లాడుతూ 279 జిఒ ద్వారా యంత్రాలను తీసుకొచ్చిన టిడిపిని కార్మికులు మూలన కూర్చోబెట్టారని, అదేగతి వైసిపి ప్రభుత్వానికి పడుతుందని అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా మున్సిపల్ కార్మికుల కోసం ధర్నాలు చేసి కార్మికులను నమ్మించి వారి ఓట్లతో అధికారంలోకి వచ్చిన తరువాత నిలువునా మోసం చేశారని తెలిపారు. చివరకు మున్సిపల్ కార్మికులు ఉంటున్న ఇళ్లను కూడా పీకేయించాలని చూశారని అన్నారు. ఇటువంటి పాలకులు కార్మికులకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. మాయమాటలు చెప్పి కార్మికుల కన్నీళ్లు తుడవడం తప్ప వారికి న్యాయం చేయడం లేదని అన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన కార్మికులకు లక్ష రూపాయలు ఇచ్చినా తక్కువేనన్న ముఖ్యమంత్రి ఇప్పటి వరకు ఎందుకు పర్మినెంటు చేయలేదో సమాధానం చెప్పాలని అన్నారు. కనీస వేతనం రూ.27 వేలు ఇవ్వాలన్నా ఇంతవరకు ఇవ్వడం లేదని తెలిపారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల క్రితం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండు చేశారు. మాట తిప్పను మడమ తిప్పను అని చెప్పిన మాటను నిరూపించుకోవాలని అన్నారు. ఆప్కాస్ పేరుతో కార్మికుల జీవితాలను బుగ్గిపాలు చేసిన సిఎంకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. క్లాప్ ఆటోల కాంట్రాక్టు సిఎం సతీమణి భారతీ బంధువులదేనని, జీతాలు పెంచి ఇవ్వాలని అధికారులు ఆదేశాలు ఇస్తే అతన్ని విధుల నుండి తప్పించారని, ఇంతకంటే అన్యాయం మరొకటి లేదని అన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు తీరని అన్యాయం జరుగుతోందని అన్నారు. మీ కోసమే ఉన్నామని ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన తరువాత పట్టించుకోకుండా వదిలేశారన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలపై కలిసి వచ్చే అన్ని సంఘాలను కలుపుకుని అవసరమైతే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. సభకు అధ్యక్షత వహించిన ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టు చేశారని, కొన్ని మున్సిపాలిటీల్లో కార్మికులు విధులను బహిష్కరించారని తెలిపారు. ఒకవైపు అనుమతులు ఇచ్చి మరోవైపు అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం దిగివచ్చే వరకూ ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు, మున్సిపల్ ఫెడరేషన్ నాయకులు సోమయ్య, నూకరాజు, ముత్యాలరావు, యు.రాజు, నర్సయ్య, జ్యోతిబసు, వరలక్ష్మి, తిరుపతమ్మ, వెంగమ్మ, గార్లపాటి లక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ముఖ్యమంత్రి హామీ మేరకు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు గురువారం ప్రకటన విడుదల చేశారు. మున్సిపల్ కార్మికులు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపారు. మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్, హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు 18,500 జీతం ఇవ్వాలని కోరారు. శాంతియుతంగా పోరాటాలు చేస్తున్న మున్సిపల్ కార్మికులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని తెలిపారు. బంధువులు చనిపోయి స్మశానంలో ఉన్న వారిని కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం దారుణమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాలు పర్మినెంట్ చేస్తానన్న మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే మున్సిపల్ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించారు.

భారత రెజ్లింగ్ సమాఖ్య సభ్యత్వం రద్దు

ప్రపంచ రెజ్లింగ్ సమాఖ్య

బెర్న్(స్విట్జర్లాండ్): భారత రెజ్లింగ్ సమాఖ్య(డబ్ల్యుఎఫ్ఐ) సభ్యత్వాన్ని యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ సమాఖ్య(యుడబ్ల్యుడబ్ల్యు) రద్దు చేసింది. సకాలంలో ఎన్నికలు నిర్వహించడంలో డబ్ల్యుఎఫ్ఐ విఫలం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు యుడబ్ల్యుడబ్ల్యు గురువారం ఓ ప్రకటనలో వెల్లడించింది. యూడబ్ల్యూడబ్ల్యూ తీసుకున్న ఈ నిర్ణయంతో త్వరలో (సెప్టెంబర్ 16 నుంచి) ప్రారంభంకానున్న ఒలింపిక్ క్వాలిఫైయింగ్, వరల్డ్ ఛాంపియన్ షిప్స్ పోటీల్లో భారత అథ్లెట్లుగా తటస్థ అథ్లెట్లుగా (భారత్ ట్యాగ్‌లైన్ లేకుండా) బరిలోకి దిగాల్సి ఉంటుంది. కాగా, డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై స్టార్ మహిళా రెజ్లర్లు చేసిన లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో డబ్ల్యూఎఫ్ఐ వివాదాల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి తప్పించాలని రెజ్లర్లు తారాస్థాయిలో ఆందోళనలకు దిగడంతో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ డబ్ల్యూఎఫ్ఐ ప్యానెల్‌ను రద్దు చేసింది. ఆ తర్వాత డబ్ల్యూఎఫ్ఐ నిర్వహణ బాధ్యతను అడ్‌హక్ కమిటీకి అప్పగించింది. అయితే అడ్‌హక్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణకు వరుసగా అవాంతరాలు ఎదురవుతూ వచ్చాయి. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది (2023) మే 7న ఎలక్షన్స్? జరగాల్సి ఉండింది. అయితే అప్పుడు క్రీడా మంత్రిత్వ శాఖ ఎన్నికలను నిలిపి వేసింది. ఆతర్వాత చాలా తేదీలు మారుతూ వచ్చాయి. ఈ మధ్యలో ఓటు హక్కు కోసం పలు సంఘాలు కోర్టుకెక్కాయి. చివరగా ఆగస్టు 12న ఎన్నికలు నిర్వహిస్తామని అడ్‌హక్ కమిటీ ప్రకటించగా.. పంజాబ్-హర్యానా హైకోర్టు ఈ ఎన్నికలపై స్టే విధించింది. దీంతో ఎన్నికలు మరోసారి వాయిదా పడ్డాయి. ఈ క్రమంలోనే యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ సమాఖ్య.. భారత రెజ్లింగ్ సమాఖ్యపై వేటు వేసింది.

కెసి కెనాల్‌కు నీళ్లు బంద్

- ప్రాజెక్టులలో తగ్గుముఖం పడుతున్న నీరు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రెండు, మూడు రోజులలో కెసికెనాల్‌కు నీళ్ల బంద్ చేయనున్నట్లు నంద్యాల జిల్లా నీటి పారుదల శాఖ అధికారులు వెల్లడించారు. పోతిరెడ్డిపాడులో నీరు తగ్గడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. తుంగభద్ర, శ్రీశైలం, వెలుగోడు రిజర్వాయర్లలో రోజు రోజుకూ నీటి మట్టం తగ్గుతుండటంతో ఈ పరిస్థితి వచ్చిందని, ఉన్న నీటిని ఆయకట్టుకు ఇస్తే భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తే పరిస్థితి వస్తుందని అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఎగువ ప్రాంతంలో వర్షాలు లేకపోవడంతో ఆల్మట్టి డ్యామ్‌లో పూర్తి స్థాయిలో నీరు లేకపోవడం, దిగువ తుంగభద్ర డ్యామ్‌లో కేవలం 83.4 టిఎంసిలు మాత్రమే నీరు ఉండటంతో శ్రీశైలంకు ఇన్ ఫ్లో తగ్గిపోయింది. శ్రీశైలంలో ఉన్న 101.6 టిఎంసిల నీటిని నంద్యాల జిల్లా రైతాంగం సాగు చేసుకున్న పంటలకు సాగునీరు అందించేందుకు శ్రీశైలం నుంచి ఎనిమిది క్యూసెక్కుల నీటిని పోతిరెడ్డిపాడుకు వదిలిన విషయం తెలిసిందే. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి జిల్లాలోని కెసి కెనాల్‌కు వారబంధీ కింద అధికారులు నీటిని వదిలారు. అయితే పోతిరెడ్డి పాడులో నీటి నిల్వలు తగ్గడంతో రెండు, మూడు రోజుల్లో కెసి కెనాల్‌కు నీటిని బంద్ చేయనున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు పేర్కొంటున్నారు. కెసి కెనాల్‌కు నీరు నిలుపుదల చేస్తే మినుము, మొక్క జొన్న, పత్తి, కంది మొదలగు పంటలు ఎండిపోయే ప్రమాదం ఉంది. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఈ నెల చివరిలోగా వర్షాలు పడకపోతే కరువు ఛాయలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.

విజయవాడలో భారీ అగ్ని ప్రమాదం

- కాలి బూడిదైన 300 టివిఎస్ వాహనాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

విజయవాడలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కేపీనగర్ ప్రాంతంలో ఉన్న కాసా టివిఎస్ వాహనాల షోరూమ్‌లో గురువారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దీంతో షోరూమ్ అంతా అగ్నికి ఆహుతైంది. షోరూమ్ నుంచి గోదాముకు మంటలు వ్యాపించడంతో అందులో ఉన్న సుమారు 300 వాహనాలు కాలి బూడిదయ్యాయి. విజయవాడలోని చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారిపై స్టెల్లా కాలేజీ సమీపంలో ఈ బైక్ షోరూమ్ ఉంది. నగరంతోపాటు ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన టివిఎస్ వాహనాలకు ఇదే ప్రధాన కార్యాలయం కావడంతో వందల సంఖ్యలో వాహనాలను గోదాములో ఉంచారు. షోరూమ్‌లోని మొదటి అంతస్తులో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి అంతటా వ్యాపించాయి. ప్రీఫ్యాబ్రిక్ పద్ధతిలో నిర్మించిన షోరూం కావడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. గోదాములో సాధారణ టూవీలర్‌తో పాటు ఎలక్ట్రిక్ వాహనాలు కూడా పెద్ద సంఖ్యలో ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. భద్రతా సిబ్బంది ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. మూడు ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపుచేసేందుకు తీవ్రంగా శ్రమించాయి. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. పెట్రోల్ వాహనాలను ఉంచే గోదాము సమీపంలోనే పెద్ద సంఖ్యలో ఎలక్ట్రిక్ వాహనాలను కూడా పార్క్ చేసి ఉంచడం.. వాటిని ఛార్జింగ్ పెట్టడం వల్ల ప్రమాదం జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో 300 కొత్త వాహనాలతో పాటు సర్వీసింగ్‌కు వచ్చిన వాహనాలు కూడా కాలి బూడిదయ్యాయి. కోటి రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని షోరూం యాజమాన్యం పేర్కొంది.

'జిపిఎస్' బాయ్‌కట్

(మొదటి పేజీ తరువాయి)

పాత పెన్షన్ విధానం (ఒపిఎస్) పునరుద్ధరణకు తాము చేపట్టిన ఉద్యమాన్ని నిరంకుశంగా అణచివేసిందని యుటిఎఫ్ కార్యాలయంలో విలేకరులతో చెప్పారు. తాము హాజరు కాకుండా చేసి సిపిఎస్ స్థానంలో జిపిఎస్ ప్రవేశపెడుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన జిపిఎస్.. సిపిఎస్‌కు మరో ప్రతిరూపమే తప్ప ప్రత్యామ్నాయం కాదన్నారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్‌ను యథావిధిగా వసూలు చేస్తూ పెన్షన్‌లో కొద్ది భాగాన్ని పెంపుదల చేస్తూ జిపిఎస్ ప్రకటించారని తెలిపారు. దీనిని తమతో సహా అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించాయని చెప్పారు. ఇటీవల కాలంలో 6 రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం పునరుద్ధరిస్తూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీ చేశాయని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం మాత్రం జిపిఎస్ విధానమే అందరికీ ఆదర్శమని చెబుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత పెన్షన్ విధానం తప్ప మరే పెన్షన్ విధానం ఆమోదించబోమని స్పష్టం చేశారు. పాత పెన్షన్ పునరుద్ధరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని, భవిష్యత్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయులందరితో ఐక్య పోరాటాలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కూడా తన నిర్ణయాన్ని పునరాలోచించాలని డిమాండ్ చేశారు.

పోరాటం కొనసాగిస్తాం : ఎపిటిఎఫ్

పాత పెన్షన్ అమలయ్యే వరకు కలిసొచ్చే సంఘాలతో పోరాటం కొనసాగిస్తామని ఎపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఎస్ చిరంజీవి, కార్యదర్శి నాగరాజు విలేకరులతో చెప్పారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని ఉద్యోగులు మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. పాత పెన్షన్ అమలు చేస్తామని గతంలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, జిపిఎస్ తెస్తామని కాదన్నారు.

జిపిఎస్‌పై ప్రత్యామ్నాయం కాదు: ఎస్టియు

ఉద్యోగుల ఆకాంక్షలకు తగినట్లు జిపిఎస్ లేదని, పాత పెన్షన్ విధానానికి ప్రత్యామ్నాయం కాదని ఎస్‌టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్ సాయి శ్రీనివాస్, హెచ్ తిమ్మన్న ఒక ప్రకటనలో తెలిపారు. సిపిఎస్, జిపిఎస్ రెండూ ఒక్కటేనని పేర్కొన్నారు. సిఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

సిసి కెమెరాల్లో కనిపించిన చిరుత సంచారం

పాలకొండలో చిరుత పులి సంచారం

- ఆందోళనలో గొర్రెలకాపరులు, వాహనదారులు
- అటవీ శాఖ సిసి కెమెరాల్లో చిత్రాలు

ప్రజాశక్తి-రామాపురం (అన్నమయ్య జిల్లా)

అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని గువ్వలచెరువు పరిధిలోని తూర్పు పాలకొండ, ఫారెస్ట్ గెస్ట్ హౌస్ సమీపంలోని లోయల్లో కూనలతో కలిసి చిరుత పులి సంచరిస్తున్నట్లు గొర్రెలకాపర్లు తెలిపారు. దీంతో కడప-రాయచోటి గువ్వలచెరువు ఘాట్ రోడ్డుపై ద్విచక్ర వాహనదారులు, ప్రజలు, బాటసారులు నడవాలంటే బెంబేలెత్తిపోతున్నారు. పాలకొండలోని పప్పిరెడ్డికుంట, విప్లమడ పరిసర ప్రాంతాల్లో ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన సిసి కెమెరాలలో చిరుతలు సంచరిస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు పేర్కొన్నారు. ఈ విషయంపై బీట్ ఆఫీసర్ గాయత్రి స్పందిస్తూ తమ ఫారెస్ట్ పరిధిలోని పప్పిరెడ్డి కుంట, విప్లమడ ప్రాంతాల పరిధిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. చిరుతలు సంచరిస్తున్నట్లు ఫొటోలో గుర్తించామని చెప్పారు. గొర్రెలకాపరులు, ప్రజలు పాలకొండల ప్రాంత పరిధిలోకి వెళ్లవద్దని సూచించారు. చిరుతలను పట్టుకోవాలని స్థానికులు, గొర్రెల కాపరులు అధికారులను కోరుతున్నారు.

బాలికపై అత్యాచారం

ప్రజాశక్తి-వరికుంటపాడు (నెల్లూరు)

ఆరేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఘటన నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలంలో గురువారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబసభ్యుల కథనం మేరకు.. వరికుంటపాడు మండలంలోని ఎస్‌టి కాలనీకి చెందిన ఆరేళ్ల పాపపై అదే కాలనీకి చెందిన మాల్యాద్రి అనే వ్యక్తి అత్యాచారం చేశాడు. బాలికకు మాయమాటలు చెప్పి..నిర్మానుష ప్రాంతానికి తీసుకెళ్లి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. పాప ఏడుస్తూ ఇంటికి రావడంతో తల్లిదండ్రులకు అనుమానం వచ్చింది. జరిగిన విషయం తెలియడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం బాలికను పోలీసులు ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితుడు పరారీలో ఉన్నాడని, త్వరలోనే పట్టుకుంటామని కావలి డిఎస్‌పి తెలిపారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘీభావ ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ)

మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని, విశాఖ జివిఎంసి అధికారులతో జరిగిన ఒప్పందం ప్రకారం పబ్లిక్ హెల్త్‌లో డ్రైవర్లు, వెటర్నరీ, మలేరియా, యుజిడి కార్మికులకు హెల్త్ అలవెన్సు, ఇంజినీరింగ్ కార్మికులకు సెమీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని తదితర డిమాండ్లతో చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి సంఘీభావంగా మున్సిపల్ కార్మికులు ధర్నా చేశారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద గురువారం జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన ఈ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల ముందు కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు.

రాష్ట్ర ప్రభుత్వం, జివిఎంసి ముఖ్యంగా ఇంజినీరింగ్ కార్మికులైన టర్న్ కాక్, ఎలక్ట్రికల్, ఫిట్టర్ హెల్పర్స్‌కు సెమీ స్కిల్డ్ వేత్తనాల చెల్లింపు, జనాభా ప్రాతిపదికన సిబ్బంది పెంపు, ఇంజినీరింగ్, ఇతర విభాగాల్లో అవుట్ సోర్సింగ్ కార్మికుల కారుణ్య నియామకాలు, ఉద్యోగ విరమణ పొందిన వారి పిల్లలకు అవుట్ సోర్సింగ్‌లో ఉపాధి కల్పించడానికి ఇంతవరకు చర్యలు తీసుకోలేదని తెలిపారు. జివిఎంసి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ నెల 31వ తేదీ నాటికి ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ధర్నాలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, మున్సిపల్ యూనియన్ నాయకులు వి.కృష్ణారావు, అప్పలరాజు, రాజు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రదర్శనలను తిలకిస్తున్న తూర్పు నౌకాదళం చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా

క్షిపణి సాంకేతికతలో స్వావలంబనపై సదస్సు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ

తూర్పు నావికాదళం, ఐఎన్ఎస్ కళింగ ఆధ్వర్యాన 'ఆత్మనిర్భర్ భారత్ ఇన్ మిస్సైల్ రిపేర్స్ అండ్ స్వదేశీకరణ టెక్నాలజీస్ (అమృత్-2023)' అంశంపై విశాఖపట్నంలోని నేవల్ బేస్ సముద్రిక ఆడిటోరియంలో గురువారం ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును తూర్పు నౌకాదళం చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా ప్రారంభించారు. డిజిఎన్ఎస్ అండ్ ఎండిఎస్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, డిఆర్‌డిఎల్ డైరెక్టర్ జి.ఎ.శ్రీనివాసమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులు సాంకేతికపై చర్చలు జరిపారు. పూణెలోని మిలిటరీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నేషనల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఆర్‌డిసి)లకు చెందిన విద్యావేత్తలు కూడా చర్చల్లో పాల్గొన్నారు. ఈ సదస్సుకు దేశంలోని డిఆర్‌డిఒ, పిఎస్‌యులు, డిపిఎస్‌యులు, ఇండియన్ ప్రయివేట్ డిఫెన్స్ పరిశ్రమలు, ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లు, రాష్ట్ర ప్రభుత్వం, సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరర్స్ (ఎస్ఐడిఎం) ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌లో డిఆర్‌డిఒ ల్యాబ్‌లు, డిపిఎస్‌యులు, ప్రయివేట్ రక్షణ సంస్థల క్షిపణి మరమ్మతులను ప్రదర్శించారు. ఈ సదస్సులో ఐఎన్ఎస్ కళింగ కమాండింగ్ ఆఫీసర్ సిఎస్ నాయర్, నౌకాదళ సిబ్బంది, సబ్జెక్టు నిపుణులు, సాంకేతిక సంస్థలు, ఇంజినీరింగ్ కళాశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్ వివేకా హత్యకేసులో నిందితుల బెయిల్ పిటిషన్లపై ముగిసిన వాదనలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుల బెయిల్ పిటిషన్లపై సిబిఐ కోర్టు, హైకోర్టుల్లో వాదనలు ముగిశాయి. నిందితుడు శివశంకర్‌రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై గురువారం సిబిఐ న్యాయస్థానంలో వాదనలు ముగిశాయి. తీర్పును ఈ నెల 29కి వాయిదా వేసింది. మరో నిందితుడు సునీల్ యాదవ్ దాఖలుచేసిన బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. తదుపరి విచారణను సెప్టెంబరు ఒకటో తేదీకి వాయిదా వేసింది. మరో ఇద్దరు నిందితులు భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది.

ఎపిపిఎస్‌సిలోనూ బాదుడే

మార్కుల లిస్ట్, రీ కౌంటింగ్‌ల వసూళ్లు పెంపు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

పరీక్షల అనంతరం జారీ చేసే మార్కుల లిస్ట్ మెమోలు, రీ కౌంటింగ్‌లపై వసూలు చేసే ఛార్జీలను భారీగా పెంచాలని ఎపిపిఎస్‌సి నిర్ణయించింది. ఈ ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆమోదించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం ఆరు నుండి ఎనిమిది రెట్లు ఈ ఫీజులు పెరిగాయి. ఇప్పటివరకు మార్కుల లిస్ట్ కోసం 25 రూపాయలు, మార్కుల రీకౌంటింగ్ కోసం 50 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారు. తాజాగా మార్కుల మెమో కోసం వసూలు చేస్తున్న 25 రూపాయలను 200 రూపాయలుగా, రీ కౌంటింగ్ మొత్తాన్ని 50 నుంచి 300 రూపాయలుగా పెంచారు. ఈ మొత్తాన్ని పెంచేందుకు తపాలా ఛార్జీలు పెరగడం, స్టేషనరీ ఛార్జీలు పెరగడం వంటి వాటిని ఎపిపిఎస్‌సి కారణాలుగా పేర్కొంది.

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

సాగునీటిని అందించడంలో నిర్లక్ష్యం : సిపిఎం

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

సాగునీటిని అందించడంలో పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ, రైతులను అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ విమర్శించారు. అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి పిల్ల కాలువలు ఏర్పాటు చేసి సాగునీటిని అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలో భాగంగా గురువారం గుంతకల్లు ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పుడు పంటలు చేతికందక అన్నదాతలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, ఈ భారాన్ని భరించలేక కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు తగ్గి బోరుబావులు కూడా ఎండిపోతున్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో హంద్రీనీవా జలాలతో కేవలం చెరువులను నింపడానికే కాకుండా పొలాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువ మరమ్మతు పనులు చేసి చెరువులకు నీరు ఇవ్వడంతో పాటు పొలాలకు సాగునీరూ అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌డిఒ రవీంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.శ్రీనివాసులు, డి.శ్రీనివాసులు, దాసరి శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు ఘటనలో ముందస్తు బెయిల్ ఇవ్వొద్దు

- మదనపల్లి కోర్టులో హైకోర్టు అడ్వకేట్ జనరల్ వాదన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ (అన్నమయ్య జిల్లా)

అన్నమయ్య జిల్లా వై జంక్షన్, చిత్తూరు జిల్లా పుంగనూరులో చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న ఘర్షణలో టిడిపి నాయకులపై పెట్టిన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని మదనపల్లి రెండవ జిల్లా అదనపు జడ్జి కోర్టులో ప్రభుత్వం తరపున వాదనలు వినిపించామని హైకోర్టు అడ్వకేట్ జనరల్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లిలోని డిఎస్‌పి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముందస్తు బెయిల్ మంజూరు చేసినట్లయితే ఈ కేసును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు జరిగేవని తెలిపారు. సాక్షులను బెదిరించే ప్రమాదం కూడా ఉందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్ర డిజిపి నుండి తీసుకున్న రూట్ మ్యాప్ ప్రకారం ములకలచెరువు నుండి హంద్రీ నీవా కెనాలను చూస్తూ అంగళ్లు మీదుగా మదనపల్లి, పుంగనూరు, చిత్తూరు వెళ్లాల్సి ఉందని తెలిపారు. పథకం ప్రకారం ఐదు వేల మందితో పుంగనూరు పట్టణంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. దీని అదుపు చేసే క్రమంలో పోలీసులు అడ్డుకోగా వారిపై టిడిపి నాయకులు, కార్యకర్తలు దాడులకు పూనుకున్నారని తెలిపారు. ఈ దాడులలో 47 మంది పోలీసులు గాయపడ్డారన్నారు. సమావేశంలో హైకోర్టు పిపి దస్వంత్‌రెడ్డి, అడ్వకేట్లు జనార్దన్‌రెడ్డి, రామకృష్ణ, చంద్ర కుమార్‌రెడ్డి, దినేష్ కుమార్ రెడ్డి, డిఎస్‌పి కేశప్ప పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

ఎస్ఎఫ్ఐ సైకిల్ సంగ్రామ యాత్ర ముగింపు సభలో ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

విద్యారంగంలో సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ అన్నారు. చరిత్రలో ఏ సమస్య పరిష్కారమైనా అది పోరాట ఫలితమేనని గుర్తు చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఎస్ఎఫ్ఐ చేపట్టిన సైకిల్ సంగ్రామ యాత్ర గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా కళాశాలలో ముగింపు సభ నిర్వహించారు. ఈ సభలో సాబ్జీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యా రంగంలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సైకిల్ యాత్ర చేపట్టిన ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలను అభినందించారు. హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని మెస్ ఛార్జీలను చెల్లిస్తూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అధ్యాపకులకు సైతం జీతాలివ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. దేశ సంపదను అదాని, అంబానీలకు కేంద్ర ప్రభుత్వం దోచిపెడుతోందని తెలిపారు. బడ్జెట్‌లో విద్యా రంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాని, దీని కోసం ఉద్యమించాలని కోరారు. విద్యార్థి ఉద్యమాలకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా సంపూర్ణ మద్దతు ఇస్తామని, అవసరమైనే నిరవధిక నిరాహార దీక్షకు సైతం దిగుతామని స్పష్టం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ ఈ నెల 21న ప్రారంభించిన యాత్ర నాలుగురోజుల పాటు సాగిందన్నారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్ పరిధిలో 40 విద్యాసంస్థల్లో ఎస్ఎఫ్ఐ బృందం పర్యటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి.రాంబాబు, నాయకులు మహేష్, యూసఫ్, జ్యోతిర్మయి, దుర్గ, వైష్ణవి, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శులు బి. పవన్, రాజులోవ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సాబ్జీ

ఉల్లి రైతుల ఆందోళన

- నాసిక్‌లో వేలం నిలిపివేత
- మద్దతు ధర కోసం డిమాండ్

నాసిక్ : ఉల్లి రైతులు కేంద్ర ప్రభుత్వంపై కన్నెర్ర చేస్తున్నారు. తమ పంటకు మద్దతు ధరను ఇవ్వాలని ఆందోళన ప్రారంభించారు. ఇందుకోసం మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలోని హోల్‌సేల్ మార్కెట్‌లలో ఉల్లి వేలాన్ని గురువారం నిలిపివేశారు. రైతులు తమ ఉత్పత్తులకు జాతీయ సహకార వ్యవసాయ మార్కెటింగ్ సమాఖ్య (నాఫెడ్) ప్రకటించిన క్వింటాల్‌కు కనీసం రూ. 2,410 ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉల్లిపై కేంద్ర ప్రభుత్వం విధించిన 40 శాతం ఎగుమతి సుంకాన్ని వ్యతిరేకిస్తూ ఇంతక్రితం మూడు రోజుల పాటు వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు సమ్మె చేసిన విషయం తెలిసిందే. మూడు రోజుల సమ్మె తర్వాత తొలి రోజు జరిగిన వేలం రైతుల ఆందోళనతో నిలిచిపోయింది. నిఫాడ్ తాలూకాలోని లాసల్‌గావ్‌లోని హోల్‌సేల్ మార్కెట్ ఛైర్మన్ బాలాసాహెబ్ క్షీరసాగర్ మాట్లాడుతూ.. "వ్యాపారులు చెప్పిన ధర రైతులకు నచ్చకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తూ.. వేలాన్ని నిలిపివేశారు. లాసల్‌గావ్‌లో నాఫెడ్ కొనుగోలు కేంద్రం కావాలని రైతులు కోరుకున్నారు. కొనుగోలు కేంద్రం మంజూరైనప్పటికీ.. అది ఇంకా పని చేయడం లేదు." అన్నారు. "మార్కెట్‌లో నాఫెడ్ వ్యాపారానికి సహకరించాలని జిల్లా కలెక్టర్‌తో జరిగిన సమావేశంలో రైతులు డిమాండ్ చేశారు. నాఫెడ్ వల్ల రైతులకు మంచి ధరలు లభిస్తాయని హామీ ఇవ్వబడుతుంది. నాఫెడ్ ప్రత్యేక సేకరణ కేంద్రాల వల్ల ప్రయోజనం చేకూరుతుంది." అని ఉల్లి సాగుదారుల సంఘం అధ్యక్షుడు భరత్ డిఘోలే పేర్కొన్నారు. తమ డిమాండ్‌కు అంగీకరించే వరకు నాసిక్‌లో ఉల్లి వేలాన్ని రైతులు అనుమతించబోమని డిఘోలే తెలిపారు.

విదేశాలకు రాఖీ సర్వీసుల్లో 50% రాయితీ : డిహెచ్ఎల్

ముంబయి : అంతర్జాతీయ ఎక్స్‌ప్రెస్ కొరియర్ ప్రొవైడర్ అయినా డిహెచ్ఎల్ ఎక్స్‌ప్రెస్ వచ్చే రాఖీ పండగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. విదేశాలకు రాఖీలను పంపే వారికి 50 శాతం వరకు తగ్గింపును ఇస్తున్నట్లు పేర్కొంది. 0.5 కేజీ నుండి 2.5 కేజీల బరువు నుంచి 20 కేజీల బరువున్న గిఫ్ట్ షిప్‌మెంట్‌ల మీద 31 ఆగస్టు 2023 వరకు 700 పైగా రిటైల్ స్టోర్‌లలో డిస్కౌంట్ అందుబాటులో ఉంటుందని పేర్కొంది. ఈ ప్రత్యేక ఆఫర్ రాఖీ, బహుమతులను పంపించడం ద్వారా దూరంగా ఉన్న కుటుంబాలను దగ్గర చేయడానికి ఉద్దేశించబడిందని తెలిపింది.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ నుంచి మరో కో-బ్రాండ్ క్రెడిట్ కార్డ్

ముంబయి : మారియట్ బోన్‌వాయ్‌తో కలిసి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ దేశంలోనే తొలి కో-బ్రాండ్ హోటల్ క్రెడిట్ కార్డ్‌ను విడుదల చేసింది. 'మారియట్ బోన్‌వాయ్ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ క్రెడిట్ కార్డ్'తో డిస్కవర్ గ్లోబల్ నెట్‌వర్క్‌లో భాగమైన డైనర్స్ క్లబ్ ద్వారా పని చేస్తుందని ఆ బ్యాంక్ పేర్కొంది. దేశంలో అత్యంత రివార్డింగ్ ట్రావెల్ కార్డ్‌లలో ఒకటిగా ఉండాలనే లక్ష్యంతో దీన్ని ఆవిష్కరించినట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పేమెంట్ బిజినెస్, డిజిటల్ బ్యాంకింగ్ కంట్రీ హెడ్ పరాగ్ రావు పేర్కొన్నారు.

ఘనంగా విఐటి 38వ వార్షిక స్నాతకోత్సవం

చెన్నయ్ / విజయవాడ : వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నలాజీ (విఐటి) ఇటీవల తన 38వ వార్షిక స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపింది. దీనికి కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి వికె సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగం చేశారని పేర్కొంది. విఐటి వ్యవస్థాపక ఛాన్సలర్ డాక్టర్ జి. విశ్వనాథన్ కాన్వకేషన్‌కు అధ్యక్షత వహించారని తెలిపింది. ఈ సందర్భంగా వికె సింగ్ మాట్లాడుతూ.. "విజయానికి షార్ట్‌కట్ లేదు. మీరు ఎంతో నిబద్ధతతో, పరిజ్ఞానంతో కష్టపడి పని చేయడం ద్వారానే మీ విజయం ఆధారపడి ఉంటుంది." అన్నారు. అన్ని సమస్యలకు ఒకే పరిష్కారానికి కట్టుబడి ఉండకుండా ఆచరణాత్మక మార్గంలో పరిష్కారాలను వెతకాలని పట్టభద్రులకు ఆయన సూచించారు. అభివద్ధి, మౌలిక సదుపాయాలపై కేంద్రం దృష్టి సారించడంతో విదేశీ సంస్థలు ఇక్కడ పెట్టుబడులకు ముందుకు వస్తున్నాయన్నారు.

విఐటి-ఎపిపైనే కంపెనీల చూపు : విశ్వనాథన్

దేశంలోని అన్ని కంపెనీలు కూడా అద్భుతమైన ప్రతిభావంతులైన విద్యార్థులను కలిగి ఉన్న విఐటి ఎపి విశ్వవిద్యాలయం వైపే చూస్తున్నాయని విఐటి వ్యవస్థాపకులు, ఛాన్సలర్ జి విశ్వనాథన్ అన్నారు. గురువారం ఇక్కడ జరిగిన ప్లేస్‌మెంట్స్, ఉన్నత విద్యలో విద్యార్థులు సాధించిన విజయాలపై ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథన్ మాట్లాడుతూ.. తమ కెరియర్ డెవలప్‌మెంట్ సెంటర్ (సిడిసి) దేశ, విదేశాల్లోని అగ్రశ్రేణి కంపెనీలలో ఉద్యోగం సంపాదించడానికి విద్యార్థులకు సాయం చేస్తుందన్నారు. 2022-23లో విఐటి ప్రాంగణ నియామకాల్లో 900 కంపెనీలు దాదాపు 14,500 మందికి జాబ్ ఆఫర్లను అందించాయని ఆ సంస్థ పేర్కొంది.

స్థానికంగా లేరని ఓటు తొలగించడం కుదరదు

- ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

పయ్యావుల కేశవ్

స్థానికంగా లేరని ఓటు తొలగించడం కుదరదని అనంతపురం జిల్లా ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి వేరు వేరు ప్రాంతాల్లో ఉంటున్నప్పటికీ స్థానికంగా లేరని ఓటు తొలగించడం సాధ్యమవుతుందా? అని ప్రశ్నించారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు ఓటు హక్కు కోల్పోరాదని ఎన్నికల సంఘం స్పష్టంగా చెబుతోందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఓట్ల తొలగింపుపై తాను సాగించిన పోరాటానికి ఫలితం దక్కిందని తెలిపారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్కడైనా ఓట్లు తొలగిస్తే వాటిపై ఎన్నికల సిబ్బంది, అధికారులు విధిగా క్షేత్ర స్థాయి పరిశీలన జరిపిన తరువాతనే తొలగించాలని ఎన్నికల సంఘం పేర్కొందని గుర్తు చేశారు. అధికారులపై తనకు ఎటువంటి కోపమూ, కక్ష లేదని చెప్పారు. తప్పు చేస్తే శిక్ష ఉంటుందని చెప్పే ప్రయత్నం మాత్రమే చేశానని, అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి ఇటువంటి చర్యలకు పాల్పడితే ఏమి జరిగిందో గత కొన్ని రోజులుగా చూస్తున్నామన్నారు. ఇప్పటికే ఇద్దరు జిల్లా స్థాయి అధికారులు, ఎనిమిది మంది దిగువ స్థాయి సిబ్బందిపై ఎన్నికల సంఘం వేటు వేసిందన్నారు. ఎన్నికల సంఘం విచారణ ఇంకా కొనసాగుతోందని చెప్పారు. అందులోనూ తప్పులు కనిపిస్తే మరింత మందిపై చర్యలుండే అవకాశాలూ ఉన్నాయన్నారు. ఒత్తిళ్లకు తలొగ్గి పనిచేస్తే సమస్యలు ఎదుర్కొనేది మాత్రం ఉద్యోగులేనని అన్నారు. ఇప్పటికైనా అధికారులు నిబంధనల మేరకు నడుచుకోవాలని సూచించారు.

కొడతాం.. అంతు చూస్తాం అంటే ఓట్లు పడవు

- లోకేష్‌పై విజయసాయి రెడ్డి విమర్శ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



టిడిపి అధికారంలోకి వస్తే కదా తమ పార్టీ నాయకుల అంతు చూసేది...ఆ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి చెప్పారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో రెండు రోజుల పాటు నిర్వహించిన పల్నాడు జిల్లా వైసిపి నేతలు, ప్రజా ప్రతినిధుల సమీక్ష సమావేశాలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కొడతాం తిడతాం, అంతు చూస్తాం అంటే ప్రజలు ఓట్లు వేయరని... టిడిపి హయాంలో చేసిన మంచి పనుల గురించి చెబితే ఓట్లు పడతాయని, బెదిరిస్తే ఓట్లుపడవని తెలిపారు. రాజకీయ నాయకులకు ఇటువంటి సంస్కృతి పనికిరాదు అని హితవు పలికారు. ప్రపంచంలో ఏది జరిగినా అది తనగొప్ప అని ప్రచారం చేసుకోవడం చంద్రబాబుకు అలవాటేనని అందులో భాగంగానే చంద్రయాన్-3 విజయవంతం గురించి ఎల్లో మీడియాలో చంద్రబాబును గొప్పగా ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

టిడిపి అధికారంలోకి రాగానే రుషికొండలో కడుతున్న భవనాలను పడగొడతామని చెప్పడం ప్రజల ఆస్తులను ధ్వంసం చేయడం కాదా? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో వైసిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి , ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నంబూరు శంకర్రావు, బొల్లా బ్రహ్మనాయుడు, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నమోదిత కార్యాలయం: 601 & 602, పెనిన్సుల బిజినెస్ పార్క్, 6వ అంతస్తు, టవర్ ఎ, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పారెల్, ముంబాయి-400 013

DCB BANK

బహిరంగ ప్రకటన

అభరణాల వేలం కమ్ ఆహ్వాన నోటీసు

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు డిసిబి బ్యాంక్ లిమిటెడ్ నుండి అభరణాలు వారిచే పొందిన రుణసౌకర్యాలు మొత్తం బకాయిలు చెల్లించుటకు నోటీసులు జారీ చేయబడినాయి. డిసిబి బ్యాంక్ లిమిటెడ్ (డిసిబి బ్యాంక్) కి తాకట్టు పెట్టిన ఆభరణాలకు వ్యతిరేకంగా మొత్తం బకాయిలు చెల్లించుటలో వారు విఫలమైన కారణంగా తాకట్టుపెట్టిన అభరణాల వేలం నిర్బంధంగా మేము నిర్వహిస్తున్నాము. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా(లు) తొలగించుట/వేలం తేది(లు) మార్చే అధికారం డిసిబి బ్యాంక్ లిమిటెడ్ కి కలదు. 06.09.2023 మరియు 07.09.2023, మ.12:00 గం.ల నుండి మ.03:00 గం.ల వరకు వేలం **https://gold.samil.in** ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడును.

క్ర. సం	ఖాతాదారుని ఐడి	ఖాతాదారుని పేరు	ప్రాంతం/ప్రదేశం
1	104878207	కనకాల శ్రీను	చిట్టివలస
2	103811834	కొయ్య పావని	చిట్టివలస
3	102153302	తాతిశెట్టి వెంకటరావు	చిట్టివలస
4	104863599	కొప్పు వెల	గుంటూరు
5	102132262	భాస్కరరెడ్డయ్య ఘంటస	కైకలూరు
6	101224303	షేక్ సందాని	నల్లపాడు
7	103447733	ఆకుల వెంకట దుర్గా నాగెన్	రాజమండ్రి
8	103593487	చిలకమర్తి సాయిబాబు	రాజమండ్రి
9	101761085	మోత రాజ్యలక్ష్మి	రాజమండ్రి
10	103542196	పొసుపొ వెంకట అనిల్ కుమార్	రాజమండ్రి
11	102905550	షేక్ రాఫా	విజయవాడ
12	105088410	దలై సుమిత్ర	విశాఖపట్నం

షెడ్యూల్ వేలం తేది ముందు వరకు ఉన్న వడ్డీ మరియు చార్జీలుతో పూర్తి బకాయిలు చెల్లించే సౌలభ్యం సంబంధిత రుణగ్రహీతలు/తాకట్టుపెట్టిన వారికి చివరిగా ఒక అవకాశం ఇవ్వడమైనది విఫలమైతే ఈ అభరణాలు వేలం వేయడం జరుగుతుంది. ఒకవేళ వేలం సూచించిన వేలం తేదిలలో పూర్తికాలేకపోయినట్లయితే తదుపరి నోటీసు లేకుండా వేలం ఏదైనా ఇతర రోజులు కొనసాగించబడును. బిడ్ల వేలం మరియు అంగీకారంలో పాల్గొనడం డిసిబి బ్యాంక్ యొక్క స్వంత అభీష్టానుసారం ఉంటుంది.ల దయచేసి గమనించవలసింది ఏమనగా వేలం "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి ఆధారం", "ఏది ఏమైనా ఆ పద్ధతిగా" మరియు "ఎలాంటి మద్దతు లేకుండా" జరుగును, అభరణాలకు సంబంధించి ఎలాంటి దావాలకు బాధ్యత వహించదు. వేలంలో పాల్గొనుటకు బిడ్డర్‌లు వివరణాత్మక నిబంధనలు & షరతుల కొరకు **https://egold.auctiontiger.net** చూడండి.

తేది: 25.08.2023

సం/-
అధీకృత అధికారి
డిసిబి బ్యాంక్ లిమిటెడ్

సంపాదకీయం

చారిత్రాత్మకం

చంద్రయాన్-3 విజయం చారిత్రాత్మకం. చంద్రుని దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా కాలుమోపడం ద్వారా అంతరిక్ష రంగంలో భారత కీర్తి పతాకను సమున్నతంగా ఎగరవేసింది. అకుంఠిత దీక్షతో ఈ విజయాన్ని చేకూర్చిన ఇస్రో శాస్త్రవేత్తలకు జేజేలు! విక్రమ్ ల్యాండర్ సేఫ్‌గా ల్యాండ్ కావడంతో పాటు ప్రజ్ఞాన్ రోవర్ దాని నుండి బయటకు వచ్చి చంద్రుని ఉపరితలంపై అన్వేషణ ప్రారంభించడం, ఫోటోలను కూడా పంపుతుండటంతో ఈ ప్రయోగం నూటికి నూరుపాళ్లు విజయవంతమైనట్టే! ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన ఈ విజయం ఎట్టకేలకు లభించడంతో దేశమంతటా ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. శాస్త్ర, సాంకేతిక రంగాలను, పరిశోధనలను నిరుత్సాహపరుస్తూ, సమాజాన్ని తప్పుదోవ పట్టించే యత్నాలు జరుగుతున్న సమయంలో ఈ విజయం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. నాలుగేళ్ల కిందట చంద్రయాన్-2 చివరిక్షణాల్లో విఫలమైంది. ఆ వైఫల్యం నుంచి పాఠాలు తీసుకుని ఇస్రో ఈ అద్భుతం సాధించింది. తద్వారా ప్రపంచ దృష్టిని విశేషంగా ఆకర్షించింది. 40 ఏళ్ల విరామం తరువాత రష్యా ఇటీవల చంద్రుడి దక్షిణ ధ్రువంపైకి పంపిన స్పేస్‌క్రాఫ్ట్ ల్యాండింగ్ సమయంలో కుప్పకూలింది. దీంతో చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్‌పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మొత్తం మీద విక్రమ్ ల్యాండర్ నిర్దేశించిన సమయానికి, నిర్దిష్ట ప్రదేశంలో సురక్షితంగా దిగేలా చేయడంలో ఇస్రో తిరుగులేని విజయం సాధించింది. 1960వ దశకంలో సైకిల్‌పైనా, ఎడ్లబండిపైనా రాకెట్లను తరలించే దశ నుండి చంద్రుడిపై సగర్వంగా కాలుపెట్టిన ప్రస్తుత ఘనత వెనక ఈ సంస్థ వ్యవస్థాపకుడైన విక్రమ్ సారాభాయి దూరదృష్టి, 60 ఏళ్ల శాస్త్రవేత్తల నిర్విరామ కృషి దాగి ఉంది. చంద్రయాన్ సూపర్ సక్సెస్ అవడంతో ఇస్రో ఇప్పుడు ఆదిత్య ఎల్1, మంగళ్‌యాన్-2, గగన్‌యాన్, శుక్రయాన్ వంటివాటిపై దృష్టి సారించింది.

అంతరిక్ష ప్రయోగాల సాఫల్యత అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. వాటిలో అంతర్జాతీయ సంబంధాలు, పరిణామాలు కూడా అత్యంత కీలకపాత్ర పోషిస్తాయి. మన దేశం అంతరిక్షంవైపు తొలి అడుగులు వేసిన సమయంలో అప్పటి సోవియట్ యూనియన్ అందించిన సహకారం వెలకట్టలేనిది. ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం నెలకొన్న ఆ రోజుల్లో అమెరికా, సోవియట్‌ల మధ్య పోటాపోటీ నెలకొని ఉండేది. సాంకేతిక పరిజ్ఞానం మనకు అందకుండా అమెరికా మనపై ఆంక్షలు విధిస్తే, సోవియట్ యూనియన్ మనకు టెక్నాలజీ అందించడమే కాక, వాటిని తిరిగి తయారుచేసుకునేందుకు అనుమతించింది. ఆ విధంగా మొదట ఎస్‌ఎల్‌వి, ఆ తరువాత ఎఎస్-ఎల్‌వి, పిఎస్‌ఎల్‌వి, జిఎస్‌ఎల్‌విని దేశీయంగా రూపొందించుకునే సామర్థ్యాన్ని ఇస్రో సంపాదించుకుని నేడు ఈ స్థితికి వచ్చింది. సోవియట్ యూనియన్ పతనం తరువాత మన దేశం అమెరికా వైపు క్రమైణా మొగ్గు చూపుతున్నది. మరోవైపు చైనా స్వతంత్రంగా అంతరిక్ష రంగంలో ప్రబల శక్తిగా ఎదుగుతూ అమెరికాకు దీటుగా నిలిచింది. అంతరిక్ష పరిశోధనపై పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ అమెరికా ఐఎస్‌ఎస్‌తో సమంగా టియంగాంగ్ పేరిట సొంత అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. 2021లో రష్యా, చైనా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం అంతరిక్షంలో చేసే ప్రయోగాలతో పాటు, చంద్రుని ఉపరితలంపై స్థావరాన్ని ఏర్పాటు చేసే అంశంలోనూ ఈ రెండు దేశాలు భాగస్వాములుగా వ్యవహరిస్తాయి. లూనా-25 ల్యాండర్ విఫలమైనప్పటికీ రష్యా ఇప్పటికీ రోదసీ సాంకేతిక పరిజ్ఞాన రంగంలో బలమైన శక్తిగా ఉంది.

ఈ పరిస్థితుల్లో భారత్ అంతరిక్ష పరిశోధనలకు ఇతోధికంగా నిధులు వెచ్చించడానికి బదులు, ఈ రంగంలో స్వావలంబనకు విఘాతం కలిగించేలా ప్రైవేటీకరణను ప్రోత్సహించడం దారుణం. చైనాతో భారత్‌కు అంతంతమాత్రంగా ఉన్న సంబంధాల ప్రభావం రష్యాపై కూడా పడుతోంది. రక్షణ, అంతరిక్ష రంగాల్లో రష్యాతో మన సంబంధాలు బలహీన పడుతున్నాయన్న సంకేతాలు వస్తున్నాయి. ఇది మన దేశ దీర్ఘకాల ప్రయోజనాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. అంతరిక్ష రంగంలో పూర్తి స్వావలంబన సాధించాలంటే దేశీయంగా అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడమే మార్గం. చంద్రయాన్-3 చరిత్రాత్మక విజయం ఇస్తున్న సందేశమూ ఇదే!

మంచి మాట



కమ్యూనిజం సిద్ధాంతాన్ని ఒక్క వాక్యంలో చెప్పాలంటే... ప్రయివేటు ఆస్తిని రద్దు చేయడమే.

- కారల్ మార్క్స్

Karl Marx

అవినీతి నిరోధక కవచానికి బీటలు !

వ్యాఖ్య

గత కాంగ్రెస్, యుపిఎ ప్రభుత్వాల అవినీతి పాలనకు వ్యతిరేకంగా రోజు విడిచి రోజు ప్రధాని నరేంద్ర మోడీ ధ్వజమెత్తుతునే వుంటారు. బిజెపికి వ్యతిరేకంగా పని చేసే, పాలక ప్రాంతీయ పార్టీలకు చెందినవారి అవినీతిని లక్ష్యంగా చేసుకుంటారు.

బిజెపి ప్రభుత్వం, తాను అవినీతి రహితులమని చెప్పుకోవడానికి, అలాగే ఏ రకమైన అవినీతిని సహించబోమని (నేను తినను, నిన్ను తిననివ్వను అని) చెప్పడానికి మోడీ ప్రారంభం నుండీ ప్రయత్నిస్తూనే వున్నారు. వివిధ ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంలో వున్నప్పటి రికార్డుకు ఇది పూర్తి విరుద్ధంగా వుంది.

గత తొమ్మిదేళ్ళుగా ఉన్నత స్థాయిలో జరిగిన అవినీతి కేసుల్లో ఏ అధికార దర్యాప్తు సంస్థ కూడా వాస్తవమైన దర్యాప్తు నిర్వహించకుండా చూడడం వల్లనే ఈ అవినీతి రహిత అనే అభివర్ణన కొనసాగుతోంది. ప్రతిపక్ష రాజకీయ నేతలపై, బిజెపి యేతర రాష్ట్ర ప్రభుత్వాల్లోని మంత్రులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి), సిబిఐ వంటి సంస్థలు అనేక దర్యాప్తులను ప్రారంభించాయి. ముఖ్యంగా సంజయ్ మిశ్రా నేతృత్వంలోని ఇ.డి, బిజెపి యేతర రాజకీయ వర్గాల్లోని వారి అవినీతిని మాత్రమే గుర్తిస్తున్నట్లు కనిపిస్తోంది.

ప్రభుత్వ అవినీతి కార్యకలాపాలను పరిశీలించేందుకు ఏర్పడిన వ్యవస్థ లోక్‌పాల్ ఎలాంటి అధికారాలు లేని, నిష్క్రియాపరమైన సంస్థగా మారిపోవడంతో అవినీతికి సంబంధించినంత వరకు, మోడీ ప్రభుత్వ రికార్డు కూడా పరిశుద్ధంగానే వుంచబడింది. పవిత్రమై పోయింది. అన్నా హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభించడంతో 2013లో యుపిఎ ప్రభుత్వం లోక్‌పాల్, లోకాయుక్త చట్టాన్ని ఆమోదించింది. కానీ లోక్‌పాల్ సభ్యులు-ఐదుగురు జ్యుడీషియల్, నలుగురు జ్యుడీషియల్ యేతర సభ్యులను నియమించడానికి మోడీ ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టింది. 2019లో వారిని నియమించారు. అప్పటి నుండి మూడేళ్ళుగా లోక్‌పాల్ విచారిస్తున్న ఎలాంటి గణనీయమైన కేసు లేదా ఫిర్యాదుకు సంబంధించిన నివేదికే లేదు. వాస్తవానికి, లోక్‌పాల్ ఏం చేస్తోందన్నది పెద్ద మిస్టరీగానే వుంది.



ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (పి.ఎం-జెఎవై) వంటి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కుంభకోణాలు ఎలా శాశ్వతమయ్యాయో కాగ్ మరింతగా బట్టబయలు చేసింది. వైద్య రికార్డుల ప్రకారం మరణించినట్లుగా కనుగొనబడిన 3,446 మంది రోగుల చికిత్స కోసం రూ.6.97 కోట్లు పంపిణీ చేసినట్లు కాగ్ కనుగొంది. పి.ఎం-జెఎవై కింద నమోదైన దాదాపు 7.5 లక్షల మంది లబ్ధిదారులు ఒకే మొబైల్ నెంబరుతో అనుసంధానమై వున్నారు. పైగా, పి.ఎం-జెఎవై అనేది కాగిత రహిత, నగదు రహిత సర్వీస్. అయినప్పటికీ ఈ పథకం కింద అనేక రాష్ట్రాల్లో, పలువురు రోగులు నగదును చెల్లిస్తున్నారు.

ఇకపోతే, ప్రభుత్వ వ్యయంపై నిశిత పరిశీలన జరిపే రాజ్యాంగ సంస్థ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్-కాగ్‌కు సంబంధించి నంత వరకు చూసినట్లైతే, ప్రభుత్వ నిధుల్లో పెద్దఎత్తున ఏ దుర్వినియోగాన్ని వెలికి తీయకుండా కేంద్ర ప్రభుత్వంతో చక్కని సహకార స్ఫూర్తితో వ్యవహరిస్తోంది. రాఫెల్ ఒప్పందం కేసులో, కాగ్ ఒక నివేదికను ఇచ్చింది. ఫ్రెంచి కంపెనీ నుండి ఈ యుద్ధ విమానాల కొనుగోలులో నిధుల దుర్వినియోగం జరగలేదంటూ క్లీన్ చిట్‌ని ఇస్తూ నివేదిక రూపొందించింది.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

అయితే, కాగ్ ఇటీవల ఇచ్చిన నివేదికలో హైవే ప్రాజెక్ట్ అయిన ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే మీద పెట్టిన ప్రభుత్వ వ్యయంలో తీవ్రమైన అవకతవకలు జరిగాయని వెల్లడించింది. ఆర్థిక వ్యవహారాలపై కేబినెట్ కమిటీ ఆమోదించిన వ్యయం కన్నా ఏకంగా 14 రెట్లు ఈ ప్రాజెక్టు నిర్మాణం పెరిగిందని కాగ్ వెల్లడించింది. మొదట, ఆమోదించిన వ్యయం కిలోమీటరుకు రూ.18.20 కోట్లు, కానీ అది పెరిగి, పెరిగీ దిగ్భ్రాంతి కలిగించే రీతిలో కిలోమీటరుకు ఏకంగా రూ.250.77 కోట్లకు పెరిగింది. సవివరమైన ప్రాజెక్టు నివేదిక లేదని నివేదిక ఎత్తి చూపింది. అలాగే ఇతర ప్రశ్నార్థకమైన నిర్ణయాలను కూడా ఆ నివేదికలో వివరించింది. జాతీయ రాజధాని ప్రాంతంలో చేపట్టిన ఇటువంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టే సంబంధిత కొన్ని పక్షాలకు విపరీతంగా లాభాలు చేకూర్చినట్లైతే, ఇతర హైవే ప్రాజెక్టుల్లో, మౌలిక వసతుల ప్రాజెక్టుల్లో అవినీతి ఏ స్థాయిలో నెలకొని వుంటుందో ఊహిస్తే అందరూ ఆశ్చర్యపోవాల్సిందే.

ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన (పి.ఎం-జెఎవై) వంటి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కుంభకోణాలు ఎలా శాశ్వతమయ్యాయో కాగ్ మరింతగా బట్టబయలు చేసింది. వైద్య రికార్డుల ప్రకారం మరణించినట్లుగా కనుగొనబడిన 3,446 మంది రోగుల చికిత్స కోసం రూ.6.97 కోట్లు పంపిణీ చేసినట్లు కాగ్ కనుగొంది. పి.ఎం-జెఎవై కింద నమోదైన దాదాపు 7.5 లక్షల మంది లబ్ధిదారులు ఒకే మొబైల్ నెంబరుతో అనుసంధానమై వున్నారు. పైగా, పి.ఎం-జెఎవై అనేది కాగిత రహిత, నగదు రహిత సర్వీస్. అయినప్పటికీ ఈ పథకం కింద అనేక రాష్ట్రాల్లో, పలువురు రోగులు నగదును చెల్లిస్తున్నారు. ఆ మొత్తాలు వివిధ రకాలుగా వుంటున్నాయి. డేటా బేస్‌లో, ధృవీకరణలో వివిధ లోపాలు, లొసుగులను కూడా గుర్తించారు.

సంక్షేమ పథకాలకు చెల్లింపులను డిజిటలైజ్ చేయడం ద్వారా మధ్య దళారీలను, అవినీతిని నిర్మూలించామన్నది మోడీ ప్రభుత్వం చెబుతున్న, చేస్తున్న బడా ఆర్భాట ప్రచారాల్లో ఒకటి. అయితే, ఇటువంటి అన్ని డిజిటలైజ్ చేయబడిన పథకాలు పెద్ద ఎత్తున అవకతవకలకు వీలున్నవని పి.ఎం-జెఎవై లోని కుంభకోణాలు రుజువు చేస్తున్నాయి.

మైనారిటీ స్కాలర్‌షిప్‌ల చెల్లింపుల్లో పెద్ద కుంభకోణం జరిగిందని బయటకు వచ్చిన మరో అంశం ఈ భయాందోళనలను ధృవీకరించింది. మైనారిటీ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ కింద చురుకుగా వున్నాయంటున్న దాదాపు 53 శాతం సంస్థలు బూటకమైనవని సిబిఐ దర్యాప్తులో వెల్లడైంది. 832 సంస్థల్లో అవినీతి నెలకొని, ఐదేళ్ళలో రూ.144 కోట్ల మొత్తం దుర్వినియోగం కావడానికి దారి తీసిందని పేర్కొంది. రాష్ట్రాల్లో వున్న మోసగాళ్ళే ఇటువంటి కుంభకోణాలకు, నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మోడీ ప్రభుత్వం చెప్పుకోవచ్చు, అంతేకానీ కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఎక్కడా ఎలాంటి అవినీతి లేదని చెప్పవచ్చు. అయితే, అవినీతిని అణచివేసే బాధ్యతలను చేపట్టాల్సిన కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈ కర్తవ్యాన్ని చేపట్టడానికి సుముఖంగా లేవన్న వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకుంటే తీవ్రంగా దర్యాప్తు జరగాల్సిన అవసరం వుంది.

ఏదేమైనా, కేంద్ర స్థాయిలో అవినీతి చొరబడకుండా చుట్టూ కట్టిన రక్షణ గోడ, కాగ్ తాజా నివేదిక వల్ల స్వల్పంగా బీటలు వారింది.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

సెటైర్



ఓటుయాన్

బావా బావా, ఇండియా ఎంత గొప్ప దేశమో కదా.
అవును బామ్మర్దీ.
పట్టు బావా, మన జండా. పోయి మనమూ రోడ్డు మీద ఊపుదాం జండా.
ఎందుకు బ్రో ఇన్ లా..!!
ఏం బావా అట్లా మాట్లాడతావ్, చంద్రయాన్ చంద్రుడిపై దిగిందిగా, అదీ మనుషుల్లేకుండా.
అవును, నిజంగా గ్రేట్ కదా.
అందుకే బావా, పద, త్వరగా.
వస్తాను గాని దానికి ముందు ఓ మాట చెబుతా వింటావా.
చెప్పు బావా, చంద్రయాన్ గురించే కదా.
అవుననుకో, కానీ వాస్తవాలు ఒప్పుకోవాలి బ్రో ఇన్ లా.
చెప్పు బావా.
ఈ విజయమేమీ మొదటిది కాదు, చివరిదీ కాదు.
అంతేగా.
ఐన్‌స్టీన్, న్యూటన్ అంతటోళ్ళే తమకు ఎక్కువ దూరం కనిపిస్తుందంటే తాము ఇంకొకరి భుజాల మీద ఉన్నామన్నారు మరచిపోయావా.
ఎలా మరచిపోతాను బావా, మరిచిపోయినా నీవు గుర్తు చేస్తావుగా..
అందుకే బ్రోయి, తొందరగా ఎమోషన్లోకి పోవద్దు.
పోను గాని ఒక పక్క మన ప్రధాని ఆఫ్రికా నుండి మన జండా ఊపుతుంటే, ఇంకో పక్క చంద్రయాన్ చంద్రుడిపై దిగుతుంటే టీవీలో చూడాలి బావా.... నా ఎమోషన్ తగ్గడం లేదు బావా.
ఇందాక ఏం చెప్పాను.
మనం ఇంకొకరి భుజాల మీద ఉంటే....
అదే, ఆ మాట మరవద్దు ఎప్పుడూ. అంతా నీవే చేసేసినావని అనుకోవద్దెప్పుడూ.
మరి దీనివల్ల మనకేమీ మంచి జరగలేదంటావా.
ఎందుకు జరగలేదూ, జరిగింది. ఈ విజయం మనందరి విజయం. ప్రపంచ జనాభాలో మొదటిదేశంగా ఉన్న ప్రతి ఒక్క భారతీయునిది.
కరెక్ట్ బావా, భలే చెప్పావ్.
ఇంతసేపూ చెప్పాను కదా, నీకేమర్థమయింది?
ఏ ప్రధాని ఐనా మొదటి ప్రధాని నెహ్రూ గారి భుజాల మీద ఉన్నట్టే, అంతే కదా.
ఒక విధంగా అంతే. ఇంకా చెప్పాలంటే అందరూ ప్రజల భుజాలపై, శాస్త్రవేత్తల భుజాలపై ఉన్నామని మరువరాదు.
భలే, భలే, బాగా చెప్పావ్
మనకు ప్రత్యేకంగా మంచి ఏమీ జరగలేదంటావా అనడిగావ్ కదా, రెండు జరిగాయి.
ఏమిటా రెండు.
ఒకటి అందరి చేతుల్లో మన జాతీయ జండా రెపరెపలాడుతోంది. ఆ జండాను దూరంగా పెట్టినోళ్ళు కూడా దాని వెనుక దాక్కొని ఉన్నారు.
రెండోది...?
ఆ జండా రెపరెపల్లో ఓట్లు రాలుతున్నాయి, జాగ్రత్తగా కొందరు ఏరుకుంటున్నారు చూడు.
అవును కదా బావా... ఇది చంద్రయాన్ అనుకున్నాను, ఓటుయాన్ అని ఇప్పుడే తెలుస్తోంది.

- జంధ్యాల రఘుబాబు, సెల్:849753298

జనవాక్యం

స్పందన లేని 'స్పందన'

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జిల్లా కార్యాలయాల్లో ప్రతీ సోమవారం అన్ని శాఖల సిబ్బంది సమక్షంలో 'స్పందన' నిర్వహిస్తున్నారు. ఎంతో ఆశతో సుదూర ప్రాంతాల నుండి కార్యాలయాలకు వచ్చి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారు. కక్షిదారులకు రసీదులు ఇస్తున్నారే తప్ప చిన్నచిన్న ఆర్థికభారం లేని సమస్యలూ పరిష్కారం కావడంలేదు. ఫలితంగా ఇటీవల స్పందన కార్యాలయాలు వెలవెలబోతున్నాయి. అయినా తొంబై శాతం పరిష్కరించామని అధికారులు ప్రకటించడం చూస్తే ఇది మాటల ప్రభుత్వమే గాని చేతల ప్రభుత్వం కాదని రుజువౌతుంది. స్పందన సమస్యలకు నిధులు మంజూరు చేసి ప్రతీ సమస్య పరిష్కారం అయినప్పుడే 'స్పందన'కు సార్థకత చేకూరుతుంది.

- యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం.

ప్రభుత్వాలు తాత్కాలికం! చరిత్ర శాశ్వతం!!

కామన్ సెన్స్

గుర్జర్లు లేదా గుజ్జర్లు నివసించే ప్రాంతమే గుజరాత్ అయ్యింది. పశుపాలన, వ్యవసాయం ఒకప్పుడు వీరి వృత్తి. గుర్జర్లు అనేది ఒక కులానికో ఒక మతానికో సంబంధించింది కాదు. వివిధ మతాల వివిధ భాషల సమూహం. వీరిలో హిందువులు, ముస్లింలు, సిక్కులూ ఉన్నారు. వీరు గోజ్రి, గుజరాతి, హిందీ, కాశ్మీరీ, పంజాబి, ఉర్దూ, పాష్తో, హరియాణీ, సింధి, భోజ్‌పూరి, మరాఠీ, బెలూచి వంటి అనేక భాషలు మాట్లాడుతారు. ఇండియా, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల్లోకి వ్యాపించారు. వీరిలో రాజపుత్రులు, జాట్‌లు, ఆహిర్లు, ఇండో ఆర్యన్లు కలగా పులగంగా ఉన్నారు. ఇప్పుడు రాజస్థాన్ ఉన్న ప్రాంతంలో ఒకప్పుడు (సా.శ.570) గుర్జర్ల రాజ్యం ఉండేది. ఈ గుర్జర్ అనే పదం మొట్టమొదట బాణుడి హర్ష చరిత్ర (సా.శ.630)లో కనిపిస్తుంది హర్ష చక్రవర్తి కాలంలో భారత్‌లో పర్యటించిన చీనీ యాత్రికుల రచనల ప్రకారం ఆ రోజుల్లో ఆ ప్రాంతాన్ని 'బుద్ధదేశ్' అని పిలిచేవారు. కాలక్రమంలో అక్కడ అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. సాధారణ శకం (సా.శ) ప్రారంభం నుంచే అక్కడ 'భిన్నత్వంలో ఏకత్వం' ఇంత స్పష్టంగా కనిపిస్తూ ఉంటే, ఇప్పుడేమిటీ ఈ గుజరాతీ దేశ నాయకులు భిన్నత్వాన్ని నాశనం చేయడానికి పూనుకున్నారూ?

డా॥ దేవరాజు మహారాజు

భారతదేశాన్ని పరిపాలించిన మొఘల్ చక్రవర్తుల జాబితా చూస్తే, మొదట మనకు తైమూర్ కనిపిస్తాడు. అతని కొడుకు బాబర్, బాబర్ కొడుకు హుమయూన్, హుమయూన్ కొడుకు-అక్బర్ ద గ్రేట్. అక్బర్ తర్వాత జహంగీర్, షాజహాన్, ఔరంగజేబ్, బహద్దూర్ షా జాఫర్లు ఈ దేశాన్ని పరిపాలించారని చిన్నప్పుడు మనం చరిత్ర పాఠాల్లో చదువుకున్నాం. రాబోయే తరాలు ఈ విషయాలు తెలుసుకోగలరో లేదో తెలియదు. ఎందుకంటే ప్రస్తుత ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లోని విషయాలు మార్చేస్తోంది. అసలు మొఘలుల చరిత్రే ఎవరూ చదువుకోకూడదన్నది వారి ఉద్దేశం. గుజరాత్ వారు గతంలో కొన్ని శతాబ్దాల పాటు ముస్లిం పాలకుల ఏలుబడిలో ఉన్నారు. ముస్లిం పాలకులు వీరిని పీడించిన విషయం చరిత్రలో ఎక్కడా నమోదు కాలేదు.

సరే, ఈ విషయాలు అలా ఉండనిచ్చి మొఘలుల వివరాల్లోకి వెళితే, ఒక్కొక్కరికి ఒక్కో ప్రత్యేకత ఉంది. అందరిలోకి అక్బర్-అక్బర్ ద గ్రేట్ అనిపించుకున్నాడు. ఎందుకంటే ఆయన పాటించిన పరమత సహనం, హిందూ రాజపుత్ర స్త్రీని వివాహమాడటం, హిందువుల ఆధ్యాత్మిక రచనలు ఉర్దూ లోకి అనువదింపజేసుకుని విషయాలు తెలుసుకోవడం - అలాగే భారతీయ సంస్కృతిలో భాగమైన 'భిన్నత్వంలో ఏకత్వాన్ని' కాపాడడానికి ఇతోధికంగా కృషి చేయడం - వంటివి ప్రధాన కారణాలుగా చెప్పుకోవచ్చు.



మొఘలులంటే, ముస్లింలంటే మండి పడే ఆరెస్సెస్-బిజెపిలు, తక్షణం గుజరాత్ పేరు మార్చుకోవాలి కదా? ఎందుకంటే, ఆ ప్రాంతాన్ని గుర్తించి, దానికి ఆ పేరు పెట్టినవాడు అక్బర్ చక్రవర్తి. ఆ ప్రాంతంలో ఉన్న గుర్జర్ల-గుజ్జర్ల జనాభాకు ప్రాధాన్యమిచ్చి ఆ పేరుకు రూపకల్పన చేయడమే కాకుండా, దాన్ని ఒక ప్రత్యేక పరగణాగా కూడా ప్రకటించాడు. హిందూ రాజులు ఆ నాటి మొఘల్ చక్రవర్తులతో సత్సంబంధాలు నెలకొల్పుకుని, తమ ఆడబిడ్డల్ని వారికిచ్చి పెళ్లి చేయడానికి ఉత్సాహపడ్డవారే. గతాన్ని శాశ్వతంగా పాతి పెట్టడం ఏ ప్రభుత్వాల తరమూ కాదు. ప్రభుత్వాలు తాత్కాలికం! చరిత్ర శాశ్వతం!!

ఇక గుజరాత్ ప్రాంతానికి సంబంధించిన చరిత్ర చూద్దాం... గుజరాత్ జునాగఢ్ శిలాఫలకాల వల్ల - సా.శ. 4-5 శతాబ్దాలలో ఇది బౌద్ధుల రాజ్యం అని తేలింది. తర్వాత సా.శ. 8-9 శతాబ్దాల నాటికి అది గుర్జర ప్రతీహారుల పాలన కిందికి వచ్చింది. తర్వాత సోలంకి, వాఘేలా వంశపు రాజులు పాలిస్తూ వచ్చారు. 1299 సా.శ.లో ఢిల్లీ సుల్తాన్ అల్లాఉద్దీన్ ఖిల్జీ, అప్పటి వాఘేలా రాజును ఓడించి, గుజరాత్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు. అప్పటి నుండి అంటే 13వ శతాబ్దం నుండి అది ముస్లింల పాలన కిందే ఉండిపోయింది. తర్వాత 1411లో అహ్మద్ షా అనే రాజు తన పేర అహ్మదాబాద్ నగరం ఏర్పాటు చేసుకుని, అక్కడి నుండి పాలించాడు. 16వ శతాబ్దం చివరి నాటికి ఆ ప్రాంతమంతా మొఘలుల ఆధీనంలోకి వచ్చింది. 18వ శతాబ్దపు మధ్యలో మరాఠీలు ఏదో కొద్దికాలం స్వాధీనం చేసుకున్నారు. కానీ, 1818 నాటికి గుజరాత్ ప్రాంతం బ్రిటిష్ వారి ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలోకి వచ్చింది. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గుజరాత్ ప్రావిన్స్‌ను బొంబాయి స్టేట్‌లో కలిపారు. 1956లో కచ్, సౌరాష్ట్రలు కూడా అందులో కలిశాయి. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా 1960 మే 1న బొంబాయి స్టేట్ విడిపోయి గుజరాత్, మహారాష్ట్రలుగా ఏర్పడ్డాయి.

మొఘల్ చక్రవర్తి అక్బర్ పాలిస్తున్న సమయంలో ఈ 'గుజరాత్' అనే పదం రూపుదిద్దుకుందని 'జహంగీర్ నామా'లో ఉంది. దీని హిందీ అనువాదం మున్షీదేవీ ప్రసాద్ కృత్ చేశారు. అందులోని 51వ పేజీలో పూర్తి వివరాలు ఉన్నాయి. జహంగీర్ చక్రవర్తి మాత్రమే కాదు, రచయిత కూడా! ఆయన తన ఆత్మకథను "తుజుక్ ఎ-జహంగీరి" పేరుతో రాసుకున్నాడు. అదే 'జహంగీర్ నామా'గా ప్రసిద్ధి పొందింది. దీని ఇంగ్లీష్ అనువాదం వీలర్ యం. తాక్‌స్టన్ చేశారు. జహంగీర్ నామాలో అక్బర్ ప్రసక్తి, ఆయన కట్టించిన కోట ప్రసక్తీ ఉన్నాయి. అక్బర్ ఒకసారి కాశ్మీర్‌కు ప్రయాణమైపోతూ మార్గమధ్యం లోచీనాబ్ నది ఒడ్డుకు వచ్చాడు. అక్కడి ఆహ్లాదకరమైన వాతావరణానికి పరవశించిపోయి, అక్కడ ఒక ఖిల్లా (కోట) కట్టించుకుంటే బావుంటుందనుకున్నాడు. అనుకున్నదే తడవుగా అక్కడ కోట కట్టించాడు. ఆ ప్రాంతంలో గుర్జర్ల / గుజ్జర్ల జనాభా అధికం కాబట్టి దాన్ని ఆయన గుజరాత్ అన్నాడు. కొన్ని శతాబ్దాలు గడిచిన తర్వాత, ఆ ప్రాంతంలో దారి దోపిళ్ళకు పాల్పడే వారిని 'గుజ్జర్లు' అనేవారు. అక్బర్ కట్టించిన ఆ కోట, పరిసర ప్రాంతాలు గుజ్జర్లు తల దాచుకోవడానికి పనికొచ్చింది. అయితే ఇండియా-పాకిస్తాన్‌ల విభజన సమయంలో ఆ కోటా ఆ పరిసర ప్రాంతాలూ పాకిస్తాన్‌లోకి వెళ్ళిపోయాయి. మిగిలిన గుజరాత్, భారత్‌లో మహారాష్ట్రలో కలిసి ఉండేది. భాషా ప్రాతిపదికన రాష్ట్రాలు విడిపోయినప్పుడు గుజరాత్-మహారాష్ట్ర విడిపోయాయి.

మొఘలులంటే, ముస్లింలంటే మండి పడే ఆరెస్సెస్-బిజెపిలు, తక్షణం గుజరాత్ పేరు మార్చుకోవాలి కదా? ఎందుకంటే, ఆ ప్రాంతాన్ని గుర్తించి, దానికి ఆ పేరు పెట్టినవాడు అక్బర్ చక్రవర్తి. ఆ ప్రాంతంలో ఉన్న గుర్జర్ల-గుజ్జర్ల జనాభాకు ప్రాధాన్యమిచ్చి ఆ పేరుకు రూపకల్పన చేయడమే కాకుండా, దాన్ని ఒక ప్రత్యేక పరగణాగా కూడా ప్రకటించాడు. హిందూ రాజులు ఆనాటి మొఘల్ చక్రవర్తులతో సత్సంబంధాలు నెలకొల్పుకుని, తమ ఆడబిడ్డల్ని వారికిచ్చి పెళ్లి చేయడానికి ఉత్సాహపడ్డవారే. గతాన్ని శాశ్వతంగా పాతి పెట్టడం ఏ ప్రభుత్వాల తరమూ కాదు. ప్రభుత్వాలు తాత్కాలికం! చరిత్ర శాశ్వతం!!

మణిపూర్‌లో భారతమాత హత్యకు గురైంది - కుతంత్రాలకు, దోపిడీకి మరో పేరు గుజరాత్ అనేది రుజువైంది. ఇక్కడ లాలూప్రసాద్ యాదవ్ ప్రకటన పరిగణనలోకి తీసుకోవాలి. ఆయన అంటాడూ... "అరవైయేళ్లుగా ఒక్క గాంధీ ఈ దేశం నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకుని పారిపోలేదు. కానీ, ఎని మిది సంవత్సరాలలో ముగ్గురు గుజరాతీ మోడీలు ఈ దేశం నుంచి లక్షల కోట్ల రూపాయలు దోచుకుని పారిపోయారు" అని!!

గుర్జర్లు లేదా గుజ్జర్లు అంటే - విద్రోహ చర్యలకు పాల్పడే వారు-అని బ్రిటిష్ రచయితలు చరిత్రలో నమోదు చేశారు. బహుశా 1857 నాటి తిరుగుబాటులో వీరు చురుకుగా పాల్గొన్నందుకు ఆ పేరు అలా పడిపోయిందేమోనని అనుకుందాం. కానీ, వందేళ్ల తర్వాత కూడా గుజ్జర్‌లను 'క్రిమినల్ ట్రైబ్స్' అని ముద్ర వేశారు. కుట్రలు, కుతంత్రాలు, మోసపూరితమైన చర్యలకు పాల్పడే నేర ప్రవృత్తి గలవారు అని రాస్తూనే ఉన్నారు. గుజరాత్ నేపథ్యం గురించి, ఆ ప్రాంత వాసుల గురించి చరిత్రనంతా నేను తవ్వితీసింది ఇందుకే. గుజరాత్ పౌరులంతా మోసకారులని చెప్పడం నా ఉద్దేశం కాదు. ఆ మాటకొస్తే మహాత్మా గాంధీ గుజరాత్ వాడే. మోసాలు చేసేవారిని మాత్రమే క్షమించరాదన్నది నా ఉద్దేశం. ఈ 'క్రిమినల్ ట్రైబ్స్'కు సంబంధించిన సమాచారం నెట్‌లో ఉంది. ఉత్సుకత గలవారు వెతికి చదువుకోవచ్చు. ఒకప్పటి బుద్ధదేశ్ తర్వాత కాలంలో గుర్జర్ దేశ్ అయ్యింది. ఇది ఇలాగే మోసకారుల నిలయంగా ఉండిపోవాలని ఈ దేశ ప్రజలు కోరుకోవడం లేదు. పరిస్థితులు మారి, మళ్ళీ మానవీయ విలువలతో కూడిన 'బుద్ధదేశ్' ఎందుకు కాకూడదూ? అని అనుకుంటున్నారు.

/ వ్యాసకర్త కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్ /

ఇస్రో చీఫ్‌కు సిద్ధరామయ్య సన్మానం

బెంగళూరు: చంద్రుడి దక్షిణ ధ్రువంలోకి చంద్రయాన్‌-3 సేఫ్ ల్యాండింగ్ విజయవంతంగా పూర్తవడంతో దేశవ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి. మూన్ మిషన్ సక్సెస్ కావడంతో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం ఇస్రో చీఫ్ ఎస్ సోమనాథ్‌ను సన్మానించారు. ఇస్రో సెంటర్‌ను సందర్శించిన సిద్ధరామయ్య అక్కడి శాస్త్రవేత్తలు, అధికారులు, సిబ్బందిని అభినందించారు. మూన్ మిషన్ విజయవంతమవడంతో దేశ చారిత్రక విజయం సాధించిందని, చంద్రుడి దక్షిణ ధ్రువంలో కాలుమోపిన తొలి దేశంగా భారత్ అరుదైన ఘనతను సాధించిందని సిద్ధరామయ్య విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. జాబిల్లిపై కాలుమోపడం చిన్న విషయం కాదని, ఇది అసాధారణ విజయమని ఆయన అన్నారు. ఇస్రో ఎన్నో ఏళ్లుగా ఈ మిషన్‌పై కసరత్తు సాగిస్తోందని, 500 మంది శాస్త్రవేత్తలు దీని వెనుక పనిచేశారని చెప్పారు. బెంగళూరులోని విధాన సౌధలో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ సహా శాస్త్రవేత్తలందరినీ సన్మానిస్తామని సిఎం వెల్లడించారు. చంద్రయాన్ మిషన్ విజయానికి కారకులైన వారిని గౌరవించడం గర్వంగా ఫీలవుతున్నామని కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ ఇస్రో శాస్త్రవేత్తల కృషిని కొనియాడారు. భారత శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఇది అద్భుత క్షణమని, ఇది భారత శాస్త్ర సాంకేతిక రంగంలో చారిత్రాత్మక ఘట్టమని అన్నారు.

మోడీ తీరుపై ప్రతిపక్షాల విమర్శలు

న్యూఢిల్లీ : చంద్రయాన్‌-3 విజయవంతమై భారత అంతరిక్ష సూపర్‌పవర్‌లో ఒకటిగా చేరడంతో ఆ విజయాన్ని తన ఘనతగా ప్రధాని నరేంద్ర మోడీ చాటుకుంటున్నారని ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. ప్రతిష్టాత్మక ఇస్రోకు దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పునాది వేశారని, యావత్ ప్రపంచ అంతరిక్ష పరిశోధన రంగంలో ఇప్పుడు భారత సంకేత రికార్డులు సృష్టించేందుకు నాటి ప్రధాని నెహ్రూ ముందుచూపుతో నాంది పలికారని కాంగ్రెస్ ట్వీట్ చేసింది. భారత స్పేస్ మిషన్‌కు నెహ్రూ హయాంలో లభించిన ఊతం, భరోసా గురించి గ్రాఫిక్ కార్డ్‌ను కూడా కాంగ్రెస్ ఈ ట్వీట్‌లో పొందుపరిచింది. మరోవైపు విపక్ష ఇండియా కూటమికి చెందిన మరో పార్టీ ఆర్‌జెడి సైతం మూన్ మిషన్‌పై బిజెపి అత్యుత్సాహాన్ని ఎండగట్టింది. మూన్ మిషన్ విజయవంతమైనందుకు కృషి చేసిన శాస్త్రవేతల ఘనతను, సామర్థ్యాన్ని ప్రధాని నరేంద్ర మోడీ తనదిగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేసింది. ప్రధాని మోడీ హుందాగా వ్యవహరించి ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించాలని ఆర్‌జెడి నేత ఇజా యాదవ్ హితవు పలికారు. విపక్షాల ఆరోపణలను కేంద్ర మంత్రి కౌశల్ కిషోర్ తోసిపుచ్చారు. ప్రధాని మోడీ మూన్ మిషన్ విజయవంతమైన ఘనతను తనదిగా చెప్పుకోవడం లేదని అన్నారు. ఆయన కేవలం ఇస్రో బృందాన్ని అభినందించారని చెప్పారు.

జిల్లాలకు వైసిపి పూర్తిస్థాయి కార్యవర్గాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అధికార వైసిపి రాష్ట్రంలోని అన్ని జిల్లాలకూ కొత్త కార్యవర్గాలను నియమించింది. ప్రతి జిల్లాకు అధ్యక్ష, కార్యదర్శులతోపాటు వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రెటరీ సహా మొత్తం సగటున 45 నుంచి 50 మందితో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని గురువారం ప్రకటించింది. జిల్లాల అధ్యక్షులుగా అల్లూరి సీతారామరాజు జిల్లాకు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, అనకాపల్లి-బొడ్డేడ ప్రసాద్, అనంతపురం-పైల నర్సింహయ్య, అన్నమయ్య-ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, బాపట్ల-ఎంపి మోపిదేవి వెంకటరమణ, చిత్తూరు-ఎమ్మెల్సీ కెఆర్‌జె భరత్, కోనసీమ-ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్, తూర్పుగోదావరి-ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఏలూరు-ఎమ్మెల్యే ఆళ్ల నాని, గుంటూరు-డొక్కా మాణిక్య వరప్రసాద్, కాకినాడ-ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, కృష్ణా జిల్లా-ఎమ్మెల్యే పేర్ని నాని, కర్నూలు-కర్నూలు మేయర్ బివై రామయ్య, నంద్యాల-ఎమ్మెల్యే కాటసాని రామ్ భూపాల్ రెడ్డి, ఎన్‌టిఆర్-ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్, పల్నాడు-ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పార్వతీపురం మన్యం-శత్రుచర్ల పరీక్షిత్ రాజు, ప్రకాశం- జంకె వెంకటరెడ్డి, నెల్లూరు-ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సత్యసాయి-ఎమ్మెల్యే ఎం శంకరనారాయణ, శ్రీకాకుళం-ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, తిరుపతి-నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, విజయనగరం-జడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పశ్చిమగోదావరి-ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు, వైఎస్సార్ కడప - కడప మేయర్ కె సురేష్ బాబును నియమించారు

28న ఎన్‌టిఆర్ పేర రూ.100 నాణెం విడుదల

- రాష్ట్రపతి చేతుల మీదుగా ఆవిష్కరణ
- హాజరు కానున్న చంద్రబాబు



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు పేర ఈ నెల 28న కేంద్ర ప్రభుత్వం రూ. 100 నాణాన్ని విడుదల చేయనుంది. ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతులమీదుగా జరగనుంది. దీనికోసం ఎన్‌టిఆర్ కుటుంబ సభ్యులంతా ఢిల్లీకి వెళుతున్నారు. అలాగే టిడిపి అధినేత ఎన్ చంద్రబాబునాయుడు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ మేరకు ఎన్‌టిఆర్ కుటుంబ సభ్యులకు కేంద్ర ఆహ్వానాలు పంపింది. కుటుంబ సభ్యుల్లో జూనియర్ ఎన్‌టిఆర్, కల్యాణ్‌రామ్ కూడా ఉంటారని భావిస్తున్నారు. ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సావాలను పురస్కరించుకుని కేంద్రం ఎన్‌టిఆర్ నాణాన్ని రూపొందించారు. 44 మిల్లీమీటర్ల చుట్టుకొలతతో ఉండే ఈ వంద రూపాయల నాణేన్ని 50 శాతం వెండి, 40 శాతం రాగి, ఐదు శాతం నికెల్, మరో ఐదు శాతం జింక్‌తోపాటు తయారుచేశారు. ఇకపోతే నాణేనికి ఒకవైపు మూడు సింహాలతోపాటు అశోక చక్రం ఉండగా, మరోవైపు ఎన్‌టిఆర్ చిత్రం, ఆ చిత్రం కింద నందమూరి తారకరామారావు శతజయంతి అని హిందీభాషలో ముద్రించారు. ఆయన శతజయంతి ఈ ఏడాది ముగిసిన విషయం విదితమే. కావున 1923-2023లో అని ముద్రితమై ఉంటుంది. ఇదిలావుండగా తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు ఎన్ చంద్రబాబునాయుడు ఈ నెల 28న ఢిల్లీకి వెళ తున్నారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులతో భేటి కానున్నారు. ఎపిలో ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలపై ఆయన ఫిర్యాదు చేయనున్నారు.

AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED
Plot No.15, Road No.4, Sector 4, Lotus Land Mark, Kedareswarapet, Vijayawada - 520003

E-procurement ShortTender Notice no.02/CE/ADC/Engg/2023-24
C#1920995 **Dt.23.08.2023**

Name of Work: Appointment of Internal Auditor for the Financial Year 2022-23 & 2023-24in Amaravati Development Corporation Limited (ADCL), Vijayawada (2nd call)–**ECV of Rs.5.00 lakhs.** The bids can be downloaded on **"ap-e procurement"** portal from **25.08.2023** and closing date for submission is **01.09.2023 up to 3.00 PM**. Please refer to **www.apeprocurement.gov.in** for details. Any further clarifications, contact Chief Financial Officer/Chief Accounts officer, ADCL Vijayawada. **Contact no. 0866 - 2534575.**

Chairman & Managing Director, ADCL,Vijayawada

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
చంద్రమౌళీనగర్ బ్రాంచ్ (2492) రింగ్ రోడ్డు, చంద్రమౌళీనగర్-522007. గుంటూరు జిల్లా. ✆ 0863-2234636

ఇందుమూలముగా మా **చంద్రమౌళీనగర్ బ్రాంచ్‌కి** చెందిన లాకర్ యజమానులకు తెలిపునది ఏమనగా దిగువ లాకర్ ఖాతాలకు చెందిన యజమానులు నిర్ణయించిన లాకరు అద్దె చెల్లించక విఫలమైనారు. చాలాకాలం నుండి పలుమార్లు వారికి నోటీసుల ద్వారా కోరిననూ/ డిమాండ్ చేసిననూ బకాయిలు చెల్లించలేదు. లాకర్ యజమానులు అంగీకరించిన నియమ & నిబంధనల ప్రకారం సదరు లాకర్లను బ్యాంకు వారికి అద్దె బకాయిలు చెల్లించకపోయినచో పగులగొట్టుటకు పూర్తి స్వేచ్ఛగలదు. తదనుగుణంగా సదరు లాకర్లను **తేది.31.08.2023**న చట్టప్రకారం పగులగొట్టబడును, కావున సదరు బకాయిలను తేది. 30.08.2023 లోగా చెల్లించి, చర్యలకు ఉపక్రమించకుండా చూసుకొనవలెను. లాకర్లు పగుగొట్టుటకు అయిన ఖర్చులు అద్దె దారులనుండి రాబట్టుకొనబడును. సదరు సొమ్మును దానితో అద్దె బకాయిలు/ ఇతర ఛార్జీలు మొ॥వి రాబట్టుకొనుటకు, చట్టబద్ధంగా చర్యలు తీసికొనుటకు బ్యాంకు వారికి హక్కు కలదు.

లాకర్ నెం.	లాకర్ వ్యక్తి పేరు మరియు చిరునామా	బకాయి మొత్తం
123003626180 (S.No. 311)	పి మాధవి, భర్త: కృష్ణ కుమార్, 4-2-17/9, 1వ లేను, చంద్రమౌళీనగర్, గుంటూరు-522007	రూ.32,213

తేది: 24-08-2023, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పెత్తందారీ ప్రభుత్వాలను గద్దె దించాల్సిందే

- ఎపిలో దొంగ బిల్లులతో ఇసుక దోపిడీ
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సామాన్య ప్రజల బాగోగులు పట్టకుండా పెత్తందారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్ అన్ని వ్యవస్థలనూ నాశనం చేస్తున్నారని విమర్శించారు. 'దేశాన్ని కాపాడుకుందాం – రాష్ట్రాన్ని రక్షించుకుందాం' అనే పేరుతో సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యాన పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ చేపట్టిన ప్రచార జాతా బస్సు యాత్ర గురువారం ఎన్‌టిఆర్ జిల్లాలో పర్యటించింది. ఈ సందర్భంగా విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో తొమ్మిదేళ్ల మోడీ ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. అప్రజాస్వామిక విధానాలు, పోలీసుల అరాచకాలు, దోచుకుందాం, దాచుకుందాం అంటూ గజదొంగల పాలన చేస్తున్నారని విమర్శించారు. బస్సు యాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందన్నారు. సెప్టెంబరు 8న తిరుపతిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, ఆ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజాతోపాటు ఇతర జాతీయ నాయకులు పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జల్లి విల్సన్, అక్కినేని వనజ, సిహెచ్ కోటేశ్వరరావు, దోనేపూడి శంకర్, రావులపల్లి రవీంద్రనాథ్, జి ఓబులేసు, పెన్మెత్స దుర్గాభవాని, సిపిఐ విజయవాడ నగర కార్యదర్శి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ బస్సుయాత్ర విజయవాడకు చేరుకున్న సందర్భంగా స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

మణిపూర్ లైంగిక బాధితుల వాంగ్మూలాలను నమోదు చేస్తున్న సిబిఐ

న్యూఢిల్లీ : మణిపూర్‌లోని లైంగిక దాడుల బాధితులు మేజిస్ట్రేట్‌ల ముందు ఇస్తున్న వాంగ్మూలాలను సిబిఐ నమోదు చేయడం ఆరంభించింది. మణిపూర్ హింసకు సంబంధించిన కేసుల దర్యాప్తును సిబిఐ చేపడుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆ నేపథ్యంలో ఇప్పటివరకు సిబిఐ 27 కేసులను నమోదు చేసింది. వీటిలో మహిళా బాధితులపై జరిగిన లైంగిక దాడులు కూడా వున్నాయి. ఇప్పటివరకు 80మందికి పైగా అధికారులు, సిబ్బంది ఈ దర్యాప్తు క్రమంలో పాల్గొన్నారు. సాక్షుల ప్రకటనలను రికార్డు చేయడం, సాక్ష్యాధారాలను సేకరించడం వీరి పని.

గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మా నిధులు దొంగిలించిన ప్రభుత్వం

- గవర్నర్‌కు సర్పంచుల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్ ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం 14, 15వ ఆర్థిక సంఘాల ద్వారా గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన రూ.8,629 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దొంగలించిందని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర గవర్నరుకు ఫిర్యాదు చేసింది. ఇరు సంఘాల నాయకులు రాజ్‌భవన్‌లో గవర్నరు అబ్దుల్ నజీర్‌ను గురువారం కలిసి ఫిర్యాదు చేశారు. తమ సమస్యలను పరిష్కరించేలా ముఖ్యమంత్రిని ఆదేశించాలని 16 డిమాండ్లపై గవర్నరుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడారు. పంచాయతీ నిధులకు సిఎం వైఎస్ జగన్ సైంధవుడిలా అడ్డుపడ్డారని విమర్శించారు. 3.50 కోట్ల ప్రజలకు మౌలిక వసతులు లేకుండా చేశారని, రూ.8,629 కోట్ల నిధులను హైజాక్ చేశారని పేర్కొన్నారు. సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా, సంతకం తీసుకోకుండా నిధులు దారి మళ్లించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ పద్దుల నుంచి ఇవ్వాల్సిన రూ.4 వేలకోట్లు కూడా ఇవ్వలేదని, సుమారు రూ.17 వేలకోట్లను ప్రభుత్వం తన అవసరాలకు మళ్లించిందని విమర్శించారు. ఈ నిధులను పంచాయతీలకు ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని గవర్నరును కోరామని తెలిపారు. గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థను పంచాయతీల్లో రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఒక్క వీధి లైట్ పోయినా వేయలేని పరిస్థితి ఉందని తెలిపారు. పనులు చేసి బిల్లులు రాక కొందరు సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు. సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు మాట్లాడుతూ.. తమ డిమాండ్లు సర్పంచుల సమస్యలు కావని, గ్రామ ప్రజల సమస్యలు అని అన్నారు. గవర్నర్‌ను కలిసిన వారిలో పంచాయతీరాజ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, పగడాల రమేష్ తదితరులు ఉన్నారు.

పాఠ్యపుస్తకాల నుంచి కొన్ని భాగాల తొలగింపు

- ఎన్‌సిఇఆర్‌టి తీరుపై కేరళ సిఎం ఆగ్రహం

తిరువనంతపురం : కేంద్రంలోని మోడీ పాలనలో విద్య కాషాయీకరణ కసరత్తు కొనసాగుతున్నది. ఇందుకోసం పాఠశాల స్థాయి నుంచి పుస్తకాల్లో మార్పులు, చేర్పులకు మోడీ సర్కారు చర్యలు తీసుకుంటున్నది. ఇప్పటికే అనేక పాఠ్యాంశాలను తొలగించటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇందుకోసం కేంద్రం సంబంధిత అధికార యంత్రాంగాలను ఆయుధంగా వాడుకుంటున్నది. హయ్యర్ సెకండరీ పాఠ్యపుస్తకాల నుంచి కొన్ని భాగాలను తొలగించాలని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) తీసుకున్న నిర్ణయాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ బుధవారం తీవ్రంగా విమర్శించారు. ఇది స్వార్థ ప్రయోజనాలతో కూడుకున్నదని అన్నారు. ఈ చర్యల విద్యార్థులకు హాని కలిగిస్తుందని ఆయన ఆరోపించారు. పాఠ్యపుస్తకాల్లో కొన్ని భాగాల తొలగింపు వల్ల విద్యార్థులు చరిత్రను గ్రహించే విధానం మారిపోతుందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఇది మన లౌకిక ఆలోచనకు, సోదర సమాజానికి ప్రమాదం కలిగిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. పాఠ్యపుస్తకాల భారాన్ని తగ్గించి, వాటిని హేతుబద్ధీకరించేందుకు నిపుణుల కమిటీ సిఫారసు మేరకు మార్పులు చేశామని ఎన్‌సీఈఆర్‌టీ చేసిన ప్రకటనను కూడా ఆయన ప్రశ్నించారు. ఈ నిపుణుల గుర్తింపును కూడా వెల్లడించలేదని ఆయన అన్నారు. గాంధీ హత్యకు సంబంధించిన అధ్యాయాన్ని మినహాయిస్తే, ఇందులో పాల్గొన్న వ్యక్తులు, సంస్థలను కప్పిపుచ్చే యత్నం జరిగిందని తెలిపారు. ఇలాంటి సంస్థలను ఈరోజు కప్పిపుచ్చే వారు రేపు గాంధీ హంతకుడైన గాడ్సేని గొప్ప వ్యక్తిగా చిత్రీకరిస్తారనడంలో సందేహం లేదని విజయన్ ఆందోళన వ్యక్తం చేశారు.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayIndia ద్వారా అనుసరించవచ్చు. ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు

తేది : 21.08.2023, టెండర్ నోటీసు నం.సి/ఎస్‌జి/సి/36/5/387 PUB/0955

భారత రాష్ట్రపతి మరియు డిప్యూటీ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్ (ప్రాడక్ట్స్) సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ తరపున 12.09.2023, 11.30 గం. వరకు క్రింది పనుల కొరకు ఇ టెండర్ల (ఓపెన్) ను ఆహ్వానించడమైనది.

క్ర.సం.: 1, టెండర్ నం.: సి/ఎస్‌జి/సి/36/5/387, పని వివరణ : సౌత్ సెంట్రల్ రైల్వే లో సికింద్రాబాద్ డివిజన్ యొక్క కుర్గుంట వద్ద ఎలెక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ తో కనెక్షన్‌లో ఇండోర్ మరియు ఔట్‌డోర్ సిగ్నలింగ్ గేర్ల భర్తీ. సుమారు విలువ : రూ.6,09,74,014.49/-, పూర్తి కాలం : 15 నెలలు.

గమనిక : నం.3 సవరణను తేది 22.08.2023న దయచేసి వెబ్‌సైట్ నుండి చూడగలరు.

పని పూర్తి వివరణ, టెండర్ షరతులు, అర్హత ప్రమాణాలు మరియు వివరాల కోసం, పై పనుల టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ చేయడంతో సహా అన్ని వివరాల కొరకు దయచేసి భారత ప్రభుత్వ టెండర్ పోర్టల్ వెబ్‌సైట్ www.ireps.gov.in ని సందర్శించండి.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ అండ్ టెలికాం ఇంజనీర్ (ప్రాడక్ట్స్), సికింద్రాబాద్

తేది : 22.08.2023, ఇ-టెండర్ నోటీసు నం.21-2023 PUB/0957

భారత రాష్ట్రపతి మరియు సీనియర్ డివిజనల్ ఇంజనీర్/కుర్డినేషన్/గుంతకల్లు తరపున క్రింది విధమైన పనుల కొరకు తాత్కాలిక బాధ్యతలు నిర్వహించేందుకు ఇ టెండర్లను ఆహ్వానించడమైనది.

క్ర.సం. :1, టెండర్ నం.: ఇఎన్‌జిజి-జిటిఎల్-కూర్డ్-1466, పని వివరణ : గుంతకల్లు, ఎస్‌డబ్ల్యు-1 : వివేకానంద నగర్‌లో స్టాఫ్ క్వార్టర్స్ కొరకు రూఫ్ లీకేజీలు, సీలింగ్, టాయిలెట్స్‌లో ఫ్లోరింగ్ మరియు బాత్రూము, శానిటరీ ఫిట్టింగ్స్ యొక్క భర్తీ, దోమల మెస్‌లు, పాత కిటికీలు, వెంటిలేటర్స్, కిచన్ ప్లాట్‌ఫాములు, అల్మారాలు మరియు గాల్వాల్యూమ్ షీట్ రూఫింగ్ మొదలైన వాటి మరమత్తులు. ఎస్‌డబ్ల్యు-2 : నార్త్ కాలనీలో స్టాఫ్ క్వార్టర్స్ కొరకు రూఫ్ లీకేజీలు, సీలింగ్, టాయిలెట్స్‌లో ఫ్లోరింగ్ మరియు బాత్రూము, శానిటరీ ఫిట్టింగ్స్ భర్తీ, దోమల మెస్‌లు, పాత కిటికీలు, వెంటిలేటర్స్, కిచన్ ప్లాట్‌ఫాములు, అల్మారాలు మరియు గాల్వాల్యూమ్ షీట్ రూఫింగ్ మొదలైన వాటి మరమత్తులు. మరియు ఎస్‌డబ్ల్యు-3 : నార్త్ కాలనీలో సర్వీస్ భవనాలు మరియు స్టాఫ్ క్వార్టర్స్ కొరకు తెలుపు/కలర్ వాషింగ్, పెయింటింగ్ మొదలైన కేటాయింపులు. ప్రకటన విలువ రూ.లో : రూ.2,49,70,025.00/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం రూ.లో : 2,74,900.00/-.

క్ర.సం. : 2 టెండర్ నం.: ఇఎన్‌జిజి-జిటిఎల్-కూర్డ్-1467, పని వివరణ : గుంతకల్లు : డివిజినల్ రైల్వే హాస్పిటల్‌లో ఇప్పటికే ఉన్న టాయిలెట్స్, సూపర్‌వైజర్ కొరకు స్పెషల్ వార్డులు, ఆక్సిజన్ ప్లాంట్లకు దారితీసే అప్రోచ్ రోడ్డు, పాడైపోయిన తలుపులకు ప్రత్యామ్నాయం, కిటికీలు, సేఫ్టీ గ్రిల్స్, దోమల మెస్, వరండా, నీటి సరఫరా మరియు శానిటరీ ఏర్పాట్లు మొదలైన వాటి మెరుగుదలలు. ప్రకటన విలువ రూ.లో : రూ.90,74,396.00/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం రూ.లో : రూ.1,81,500.00/-.

సవరణ ఏదైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది.

A1337 డివిజనల్ రైల్వే మేనేజర్, వర్క్స్, గుంతకల్లు.

తదుపరి టెండర్ నియమాలు/వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కోసం దయచేసి వెబ్‌సైట్ https:www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.inని సందర్శించండి.

ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
APCOB
(గవర్నమెంట్ పార్ట్‌నర్డ్ షెడ్యూల్డ్ బ్యాంక్)
హెడ్ ఆఫీస్: 27-29-28, ఎన్.టి.ఆర్. సహకార భవన్, గవర్నర్ పేట, విజయవాడ-520002,
ఫోన్: 91333 30132, 85004 84152

బహిరంగ వేలము

(డిప్యూటీ రిజిస్ట్రార్, సహకార సంఘములు / ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ వారి ఉత్తర్వుల మేరకు)

డిక్రీదారు బ్యాంకు : ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ లిమిటెడ్, మొగల్‌రాజపురం బ్రాంచ్
1) ARC No. 134/SOD/Vijayawada/2021, Dated 23.09.2021 E.P.NO.1355/915/11/Vijayawada/2021
తీర్పు ఋణగ్రస్తులు : శ్రీమతి కె.వి.ఎల్.ఎన్. రంగేశ్వరి & కె.ఎల్.ఆర్. పృథ్వీ
పైన తెలుపబడిన తీర్పు ఋణగ్రస్తుల నుండి బకాయి మొత్తం తేది.17.07.2023 నాటికి రూ.7,59,977/- (ఏడు లక్షల యాభై తొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్భై ఏడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు
పైన తెలుపబడిన తీర్పు ఋణగ్రస్తులు చెల్లించకపోయినందున ఈ దిగువ తెలుపబడిన స్థిరాస్తి సదరు స్థిరాస్తి వద్ద ఉ॥ గం॥ 11.30 ని.లకు బహిరంగ వేలము ద్వారా విక్రయించబడును.

స్థిరాస్తుల వివరములు

బకాయిదారు పేరు/ చిరునామా	ప్రాంతము/ మండలం	సర్వే నెం. విస్తీర్ణము	వేలము తేది సమయం	ధరావత్తు
శ్రీమతి కె.వి.ఎల్.ఎన్. రంగేశ్వరి & కె.ఎల్.ఆర్. పృథ్వీ డోర్ నెం. 10-9-1/ఎ, కాంచనపల్లి వారి లేన్, బ్రాహ్మణ వీధి, ఒన్‌టౌన్, విజయవాడ - 520001	డోర్ నెం. 10-9-1/ఎ, కాంచనపల్లి వారి లేన్, బ్రాహ్మణ వీధి, ఒన్‌టౌన్, విజయవాడ - 520001	ఎన్‌టిఎస్ నెం. 785, కొత్త అస్సెస్‌మెంట్ నెం. 21802 నందు 26.75 చ॥గ॥ల విస్తీర్ణము. అమ్మకం దస్తావేజు నెం. 807/2017 మరియు తేది: 22.02.2017	31-08-2023 ఉ॥ గం. 11.30 ని॥లకు	రూ. 10,000/- మాత్రమే

సరిహద్దులు:
ఐటమ్ నెం.1 (స్థలం) యొక్క సరిహద్దులు: తూర్పు: సి-షెడ్యూల్ ఉమ్మడి దారి, **దక్షిణం:** కాంచనపల్లి వరలక్ష్మి ఆస్తి, **పడమర:** గజ్జవరపు వెంకట స్వామి ఆస్తి, **ఉత్తరం:** కాంచనపల్లి అచ్యుతమూర్తి విక్రయించిన ఆస్తి.
ఐటమ్ నెం.2 - ఎ-షెడ్యూల్‌లోని మొదటి అంతస్తు ఎసిసి షీట్ షెడ్ యొక్క సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై కొంత వరకు మరియు మెట్లు మరికొంత మేరకు, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై
సి- షెడ్యూల్ : రిజిస్టర్డ్ పార్టిషన్ దస్తావేజు ప్రకారం ఉమ్మడి దారికి హద్దులు :తూర్పు: కాంచనపల్లి జనార్ధనరావు ఆస్తి, **దక్షిణం:** కాంచనపల్లి వరలక్ష్మి ఆస్తి, **పడమర:** ఎ మరియు బి షెడ్యూళ్ల నందు గల ఐటెమ్ నెం. 1 ఆస్తి కొంత మేరకు మరియు మూడవ పార్టీ వారికి విక్రయించిన కాంచనపల్లి అచ్యుతరామమూర్తి ఆస్తి. **ఉత్తరం:** కాంచనపల్లి వారి వీధి.

పైన తెలుపబడిన స్థిరాస్తుల బహిరంగ వేలములో పాల్గొనదలచినవారు ధరావత్తు రూపేణా చూపబడిన మొత్తము **రూ.10,000/-** లు నగదు రూపములో **సేల్ ఆఫీసర్, O/o డిప్యూటీ రిజిస్ట్రారు / ఓ.యస్.డి, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్, గవర్నర్‌పేట, విజయవాడ** వేలము ముందురోజు కాని లేదా వేలము రోజు **ఉ॥ గం॥ 11.00 లకు** జమ చేయవలయును.
గమనిక :
1. వేలములో నిర్ణయించిన పాట మొత్తములో 15% వెనువెంటనే సేల్ ఆఫీసర్ ఖాతాలో జమ చేయవలెను. లేని యెడల పాటదారుడు తాను చెల్లించిన ధరావత్తు తిరిగి ఇవ్వబడదు.
2. మిగిలిన సొమ్ము పాట తేది నుండి 15 రోజులలోగా జమ చేయవలెను. లేని యెడల పాటదారుడు తాను చెల్లించిన మొత్తము సొమ్ము తిరిగి ఇవ్వబడదు.
3. పాటదారుడు పాట సొమ్ము మొత్తముతో పాటు రాష్ట్ర ప్రభుత్వము వారు నిర్ణయించిన స్టాంపు డ్యూటీని కూడా జమచేయవలెను.
4. పై విధముగా చెల్లించని యెడల మళ్ళీ తిరిగి బహిరంగ వేలము ద్వారా అమ్మబడును. దీనికి అగు ఖర్చులకు మరియు ఏర్పడే ఇబ్బందులకు మొదటి పాటదారుడే బాధ్యత వహించవలెను.
5. వేలములో పాల్గొన్నవారు ఇతరుల తరపున అయితే వారి నుంచి వ్రాత పూర్వకముగా ఒక ఆమోదిత ఉత్తరమును దాఖలు చేయవలెను. లేని యెడల వేలము తిరస్కరించబడును.
6. వేలము తేది నుంచి 30 రోజుల తర్వాత, సేల్ కన్ఫర్మేషన్ సర్టిఫికేట్ రిజిస్ట్రారు గారిచే జారీ చేయబడును.
7. అత్యధిక పాటదారుడు మినహా ధరావత్తు సొమ్మును మిగతా పాటదారులందరికీ పాట అనంతరము అనగా సా॥ గం.5.00 లకు తిరిగి ఇవ్వబడును.
8. వేలము ఏ నిమిషములోనైనను ఎట్టి కారణము తెలుపకుండా నిలిపివేయుటకు, వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు సేల్ ఆఫీసర్ గారికి సర్వహక్కులు గలవు.
9. బకాయి దారుడు పాట ముందురోజు సూర్యాస్తమయము లోపల తన ఋణమును పూర్తి పరిష్కారము కావించినచో పాట నిలిపి వేయబడును. ఆసక్తి కలిగిన పాటదారులు ఇతర వివరములకు **సేల్ ఆఫీసర్, O/o డిప్యూటీ రిజిస్ట్రారు / ఓ.యస్.డి, ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లి., గవర్నర్‌పేట, విజయవాడ, ఫోన్ : 85004 84152** మరియు **బ్రాంచ్ మేనేజర్, మొగల్‌రాజపురం ఫోన్ :91333 30132** వారి కార్యాలయ సమయములో సంప్రదించవచ్చును.

స్థలము : విజయవాడ
తేది : 25.08.2023
సం/- సేల్ ఆఫీసర్, O/o డిప్యూటీ రిజిస్ట్రార్ / ఓ.యస్.డి.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లి., గవర్నర్‌పేట, విజయవాడ

బహిరంగ ప్రకటన
ICICI Home Finance
రిజిస్టర్డు ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బంద్ర కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి-400051.
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్ల రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400059.
బ్రాంచి చిరునామా: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మహాత్మా గాంధీ రోడ్, చంద్రమౌళిపురం, విజయవాడ-520010.
దిగువ రుణగ్రహీతలు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి") నుండి పొందిన రుణ సదుపాయంలో అసలు మరియు వడ్డీని తిరిగిచెల్లించుటలో డిఫాల్టిచెందుట ద్వారా వారి ఖాతాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. వారి గతంలో తెలిసిన చిరునామా పై సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి వారి గతంలో తెలిసిన చిరునామాలకు నోటీసు జారీచేయబడినది. అయితే, వారికి బట్వాడా కానందున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ (రుణ ఖాతా నంబరు) & చిరునామా	స్వాధీనంచేసుకున్న సెక్యూర్డ్ అసెట్ ఆస్తి చిరునామా	పంపిన నోటీసు తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	గంజికుంట కోదండ రామాంజనేయులు (రుణగ్రహీత), గంజికుంట శ్రీనివాసరావు (సహ-రుణగ్రహీత), డోర్ నం.3-141, బిసి కాలనీ, చౌడేశ్వరమ్మ టెంపుల్, నర్సారావుపేట్, గుంటూరు, ఆం.ప్ర.-522601. ఎల్‌హెచ్‌విజెడబ్ల్యు00001482328.	53-1-50, ఆర్‌ఎస్ నం.413/ఎ, గునధాల, విజయనగర్ కాలనీ. పాత డోర్ నం.5కె150, కొత్త డోర్ నం.53-1-50/1, ఆర్‌ఎస్ నం.43, పాత అసెస్మెంట్ నం.6055599, కొత్త అసెస్మెంట్ నం.1073195211, గునదాల, విజయవాడ, గునధాల 413/ఎ, విజయవాడ, ఆం.ప్ర.-520010. సరిహద్దులు: ఉత్తరం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, దక్షిణం: ఆర్. యేసుపాదం ఆస్తి, తూర్పు: ఎం. కస్తూరి బాయి ఆస్తి, పడమర: బి. రాజేశ్వర రాజు ఆస్తి.	18-08-2023 Rs. 38,99,337/-	08/08/2023

నోటీసుకు ప్రత్యాంగా చర్యలు తీసుకోబడుచున్నవి. పై రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (వర్తించునట్లుగా) ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా బకాయిని తెరిగి చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.
తేది: ఆగస్టు 25, 2023
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి,
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: 1వ అంతస్తు, 'డేర్ హౌజ్', నెం.2, ఎన్.ఎస్.సి బోస్ రోడ్, చెన్నై -600 001

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్స్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (రూల్స్) యొక్క నిబంధనల క్రింద దిగువసంతకందారుడు చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) చట్టంలోని సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాలను అమలు చేసూ, నిబంధన 3తో చదివిన సెక్షన్ కింద డిమాండ్ నోటీసు(లు) జారీ చేయబడింది. చట్టంలోని 13(2) పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసు (ల) లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు) ని పిలవడం జరిగింది. రుణగ్రహీత (లు) డిమాండ్ నోటీసు (ల) సేవలను తప్పించుకుంటున్నారని/ నివారిస్తున్నారని దిగువ సంతకం చేసిన వారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. కాబట్టి నిబంధనల ప్రకారం అనుబంధం చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సేవ ప్రభావితమవుతుంది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు ఇక్కడ దిగువన సంగ్రహించబడ్డాయి.

క్ర. సం	రుణ ఖాతా నెం.& రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా	రుణం మొత్తం	డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం	సెక్యూర్డ్ అసెట్/ ఆస్తి వివరాలు
1.	రుణ ఖాతా నెం. HL05RAS000002229 1) వెంకటేశ్వర్లు కమ్మ, 2. మస్తానమ్మ కమ్మ నివాసం: డో.నం.7-149, రామాలయం గుడి వద్ద, సంతమాగులూరు, పాత ప్రకాశం జిల్లా, ఎ.పి.-523 302.	₹ 21,00,000/-	22.08.2023 రూ.20,00,985/- (ఇరవై లక్షల తొమ్మిది వేల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) 21.08.2023 నాటికి	నరసరావుపేట జిల్లా రిజిస్ట్రీ, నరసరావుపేట ఉపజిల్లా, సంతమాగులూరు గ్రామ పంచాయతీ, సంతమాగులూరు గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్సిల్ డో.నం.877 ఉపవిభజన తర్వాత 877/ఎ, బయట ఎసి. 22-20 సెంట్లు., సైట్ పరిధిలో 109-55 చ.గ.లు. ఆ ఆర్.సి.సి. ఇల్లు 955 చ.అ.లు. తో గ్రౌండ్ మరియు ఒకటవ అంతస్తులు విద్యుత్ ఎస్.సి.నం. 358, ఉన్న హద్దులు : తూర్పు: గడ్డం వెంకటేశ్వరరెడ్డి మరియు ఇతరుల సైట్, అ.లు.34-00 ఇంచులు., దక్షిణం: పంచాయతీ బజార్ అ.లు.29-00ఇం.లు., పడమర: కమ్మ కోటేశ్వరరావు ఇల్లు అ.లు. 34-00 ఇం.లు., ఉత్తరం: గడ్డం వెంకటేశ్వరరెడ్డి మరియు ఇతరుల సైట్ అ.లు. 29.00 ఇం.లు., తో అన్నీ సౌలభ్య హక్కులు.

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు (లు)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చులు మరియు ఖర్చులతోపాటు అందులో పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లింపు యొక్క సాక్షాత్కార తేదీ వరకు చెల్లించాలని దీని ద్వారా సూచించారు. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సురక్షిత రుణదా అని మరియు రుణగ్రహీత (లు) పొందే రుణ సదుపాయం స్థిరాస్తి/ ఆస్తులు తనఖగా ఉంచిన సురక్షి ఆస్తి (లు)కి వ్యతిరేకంగా సురక్షి రుణం అని రుణగ్రహీత (లు) గమనించవచ్చు. రుణగ్రహీతలు నిర్ణీ గడువులోగా తమ బాధ్యతలను పూర్తి చేయడంలో విఫలమైతే, సురక్షితమైన ఆస్తులు (లు) స్వాధీనం చేసుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13 (4) ప్రకారం అన్ని హక్కులను వినియోగించుకోడానికి సురక్షి రుణదాకు అర్హత ఉంటుంది. విక్రయం ద్వారా చట్టం మరియు దాని క్రింద ఉన్న నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా మరియు ద్వారా వాటిని బదిలీ చేయడానికి మాత్రమే పరిమితం కాకుండా. సురక్షిత రుణదాతకు అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షి ఆస్తులు(లు) అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం ఉంది. సురక్షిత ఆస్తుల (ల) విక్రయం ర్వా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందటానికి, ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉంది. ఈ పరిహారం అదనంగా మరియు ఏదైనా ఇతర చట్టం ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు స్వతంత్రంగా ఉంటుంది.
అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) కి, సురక్షిత ఆస్తులను మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానిస్తున్నారు. దీని ద్వారా రుణగ్రహీత (లు) సురక్షిత ఆస్తి (ల)ను పాడు చేయడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా. (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఏదైనా సురక్షి ఆస్తి(ల) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా బదిలీ చేయడం నుండి నిరోధించబడింది/ నిషేధించబడింది సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత (లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి సేకరించుకోవచ్చును.

ప్రదేశం: నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్
తేది: 22.08.2023
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. తరఫున
అధీకృత అధికారి

అనుబంధం-IV-A
(నిబంధన 8(6)కి ప్రతిబంధం చూడండి)
స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)కి ప్రతిబంధంతో కలిపి చదవవలసిన ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా ప్రజానీకానికి సాధారణంగామరియు రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖాపెట్టిన/చార్జ్‌చేసిన, **ఎసెట్స్ కేర్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్ [CIN: U65993DL2002PLC115769]** (''సెక్యూర్డ్ క్రెడిటార్''), సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి **భౌతిక స్వాధీనం** చేసుకున్న ఈ కిందవివరించినస్థిరాస్తిని, **సూపర్‌విజ్ ప్రొఫెషనల్స్ ప్రైవేట్ లిమిటెడ్, మామిడి ఎవిఎస్‌విఐ గుప్తా అలియాస్ మామిడి ఆది వెంకట నాగ వీరాంజనేయ గుప్తా మరియు మామిడి లక్ష్మీ వెంకట నాగ దమయంతి** నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కి బకాయివున్న ఉన్న లీగల్ ఖర్చులు మరియు ఇతర చార్జీలతో పాటు **19.08.2023** నుంచి రుణ ఒప్పంద నిబంధనలతో ప్రకారం వర్తించే భవిష్యత్తు వడ్డీతో కలిపి అసలు, బకాయిలను (ప్రాప్తించిన ఆలస్య చార్జీలతో సహా) మరియు **18.08.2023** వరకు అయిన వడ్డీని రుణ ఖాతా నం. **S007OXXI-02** (గతంలో రుణ ఖాతా నం. **HLLAHYM00408593** (''పాత రుణ ఖాతా'') కింద బాకీవున్న **రూ. 11,59,62,253/- (పదకొండు కోట్ల యాభై తొమ్మిది లక్షల అరవై రెండు వేల రెండు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే)** మొత్తాన్ని రికవరి చేసేందుకు **''ఎక్కడ ఉన్నది అక్కడ'', ''ఏది ఉంటే అది''** మరియు **''అక్కడ ఉన్నదేదైనా''** ప్రాతిపదికన **14.09.2023**న మధ్యాహ్నం **2** నుంచి సాయంత్రం **4** గంటల మధ్య విక్రయించబడును.
పాత లోన్ అకౌంట్‌ని తన అంతర్లీనంగా ఉన్న సెక్యూరిటి(లు)తో పాటు, స్థిరాస్తితో సహా, ఇండియాబుల్స్ కమర్షియల్ క్రెడిట్ లిమిటెడ్ **(''ఐసిసిఎల్'') 31.12.2021** తేదీ గల ఎసైన్‌మెంట్ ఒప్పందం ద్వారా ఇండియాబుల్స్ ఎసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కి **(''ఐఎఆర్‌సిఎల్'')** కేటాయించింది. **29.06.2022** తేదీ నాటి ఎసైన్‌మెంట్ ఒప్పందం ద్వారా **ఎసిఆర్‌ఇ-102-ట్రస్టు యొక్క ట్రస్టీగా** వ్యవహరిస్తూ, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి ఐఎఆర్‌సిఎల్ సదరు లోన్ అకౌంట్ మరింతగా కేటాయించబడింది.
సదరు స్థిరాస్తి వేలానికిరిజర్వు ధర **రూ. 8,00,00,000/- (ఎనిమిది కోట్ల రూపాయలు మాత్రమే)** మరియు ధరావతు సొమ్ము (''ఇఎండి'') రూ. **80,00,000/- (ఎనభై లక్షల రూపాయలు మాత్రమే)** అంటే రిజర్వు ధరలో 10%కి సమానం.

స్థిరాస్తి/స్థిరాస్తుల వివరాలు

ఐటమ్ నం. 1 రిజిస్టర్డు సేల్ డీడ్ నంబరు 2869/2005 కింద కవర్ చేయబడింది
ఆర్‌ఎస్ నంబరు 198/3 పటమట, ఎల్‌పి నంబరు 50/81లోని ప్లాట్ నంబరు 14, పటమట, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్ చిరునామాలో ఉన్న ఈజ్‌మెంట్ హక్కులన్నిటితో 517 చదరపు గజాలు లేదా 432.27 చదరపుమీటర్ల విస్తీర్ణం గల నివాస సైట్ మరియు దీనికి హద్దులు ఇలా ఉన్నాయి:-
తూర్పు : 40 అడుగుల వెడల్పు గల మున్సిపల్ వార్డు | పశ్చిమం : కోనేరు రామారావు మరియు ఇతరుల ఇళ్ళ సరిహద్దు
దక్షిణం : మామిడి ఆది వెంకట నాగ వీరాంజనేయ గుప్తా గారి స్థిరాస్తి | ఉత్తరం : సజ్జా శ్రీలక్ష్మి మరియు లంకే లక్ష్మమ్మ భవనాల సరిహద్దు
ఐటమ్ నం. 2 రిజిస్టర్డు సేల్ డీడ్ నంబరు 2754/2005 కింద కవర్ చేయబడింది
ఆర్‌ఎస్ నంబరు 198/3 పటమట, ప్లాట్ నంబరు 15, పటమట, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, పటమట సబ్ రిజిస్ట్రీ, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్ చిరునామాలో ఉన్న ఈజ్‌మెంట్ హక్కులన్నిటితో 517 చదరపు గజాలు లేదా 432.26 చదరపుమీటర్ల విస్తీర్ణం గల నివాస సైట్ మరియు దీనికి హద్దులు ఇలా ఉన్నాయి:-
తూర్పు : 40 అడుగుల వెడల్పు గల మున్సిపల్ వార్డు | పశ్చిమం : ఎ.పి.ఎస్.ఆర్.టి.సి కాలనీ
దక్షిణం : చిట్టిబాబు మరియు ఉద్దగిరి నక్షత్రమ్మ యొక్క స్థిరాస్తులు | ఉత్తరం : ఎ. వెంకట్‌రావు స్థిరాస్తి
(ఐటమ్ నం. 1 మరియు ఐటమ్ నం. 2 ఆనుకొనివున్న బిట్స్. దీనిలో ప్రస్తుత టైటిల్ హోల్డర్ ఆర్‌సిసి రూఫ్‌డ్ గ్రౌండ్ మరియు 1వ మరియు 2వ మరియు 3వ నివాస భవనం నిర్మించారు.)

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ www.acreindia.inలో ఇవ్వబడిన లింకును చూడండి. బిడ్డింగ్ కొరకు www.auctionfocus.inకి లాగ్ ఆన్ అవ్వండి.

సంతకం చేసినవారు
అధీకృత అధికారి
ఎసెట్స్ కేర్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఎంటర్‌ప్రైజ్ లిమిటెడ్
ఎసిఆర్‌ఇ-102-ట్రస్టు యొక్క ట్రస్టీ
తేదీ: 23.08.2023
స్థలం: విజయవాడ

నడక మార్గంలో ఇనుప కంచె వేయండి

• హైకోర్టులో పిల్

ప్రజాశక్తి-అమరావతి

తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే నడక మార్గం వెంట ఇనుప కంచె వేయాలని కోరుతూ హైకోర్టులో పిల్ దాఖలైంది. నడక మార్గంలో వన్యప్రాణుల సంచారం వల్ల భక్తులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని, భయాందోళనకు గురవుతున్నారంటూ తిరుపతికి చెందిన భానుప్రకాశ్‌రెడ్డి పిల్ వేశారు. ఈ నెల 11న చిరుత దాడిలో మరణించిన చిన్నారి కుటుంబానికి రూ.కోటి పరిహారం చెల్లించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తుల రక్షణకు చర్యలు చేపట్టకపోవడాన్ని చట్ట విరుద్ధంగా ప్రకటించాలని కూడా కోరారు. ఇందులో దేవాదాయ, ధర్మాదాయశాఖ ముఖ్య కార్యదర్శి, టిటిడి ఇఒ, ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్, చిత్తూరు జిల్లా అటవీ అధికారిని ప్రతివాదులుగా చేర్చారు.

ఎఒబిలో బ్యానర్ల కలకలం

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

పార్వతీపురం మన్యం జిల్లా ఎఒబి ప్రాంతంలో గురువారం ఉదయం మావోయిస్టులకు సంబంధించిన బ్యానర్లు కనిపించడంతో కలకలం రేగింది. పార్వతీపురం సరిహద్దులో ఉన్న నారాయణపట్నం సమీపంలో మావోయిస్టు బ్యానర్ కనిపించడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఈ బ్యానర్లో చిస్గూడ డ్యామ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ శ్రీకాకుళం డివిజన్ పేరిట బ్యానర్ కన్పించింది. దీంతో ఎఒబిలో మళ్లీ ఉద్రిక్తతలు రేగుతాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు నిజంగా ఈ బ్యానర్ మావోయిస్టులు ఏర్పాటు చేశారా? ఇంకెవరైనా పెట్టారా? అనే విషయమై ఒడిశా పోలీసులు ఆరా తీస్తున్నారు.

తొమ్మిదేళ్ల తర్వాత తొలి అంకం

రెండోసారి శంకుస్థాపన • నిర్వాసితులకు అందని పరిహారం
గిరిజన వర్సిటీకి నేడు సిఎం శంకుస్థాపన • ఇప్పటికైనా పాలకులకు స్థిరత్వం సిద్ధించేనా?

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

గిరిజన విశ్వవిద్యాలయం... ఈ పేరు మన రాష్ట్రంలో తొమ్మిదేళ్లుగా వినిపిస్తున్నమాట. ఆ మాటలు కోటలు దాటినా ఆచరణ గడప దాటలేదు. కేంద్ర ప్రభుత్వ కొర్రీలు, రాష్ట్ర ప్రభుత్వాల చిత్తశుద్ధి లోపంతో తొమ్మిదేళ్ల తరువాత నేడు రెండోసారి శంకుస్థాపన కార్యక్రమం జరుగుతోంది. ఇప్పటికైనా ఆచరణలో ముందుకు సాగుతుందా? లేక ఇదంతా ఎన్నికల ఎత్తుగడల్లో భాగమేనా? అన్న సందేహాలు వ్యక్తమౌతున్నాయి. గత అనుభవాలు, ప్రస్తుత ప్రకటనలు ఇందుకు ఉదాహరణగా చాలా మంది చెప్తున్నారు. దీనికితోడు నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించకుండా శంకుస్థాపనకు సిద్ధపడడంపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రాష్ట్ర విభజన సందర్భంగా ఉమ్మడి విజయనగరం జిల్లాలో గిరిజన వర్సిటీ ఏర్పాటుకు అప్పట్లో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం విదితమే. దీని ఏర్పాటుకు తొలుత 'అదుగో ఇదిగో..' అంటూ నెట్టుకొచ్చింది. గతంలో టిడిపి, నేటి వైసిపి ప్రభుత్వాలు కూడా భూసేకరణ పేరుతో కాలం గడిపాయి. టిడిపి ప్రభుత్వంలోనే కొత్తవలస మండలం రెల్లి రెవెన్యూ పరిధిలో 526 ఎకరాల భూమి సేకరించి, నష్టపరిహారం కూడా చెల్లించినప్పటికీ వైసిపి వచ్చాక రద్దు చేసింది. నాలుగైదు చోట్ల భూమి పరిశీలించి చివరికి మెంటాడ మండలం కుంటినవలస మధుర గ్రామం చినమేడపల్లి, దత్తిరాజేరు మండలం మర్రివలసలో భూమిని గుర్తించారు. అనేక ఊగిసలాటల తరువాత కేంద్ర ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటు చేసేందుకు అంగీకరించింది. ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయం నిర్మాణానికి 561.91 ఎకరాల భూసేకరణ ప్రక్రియ పూర్తయింది. ఈ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.37.45 కోట్లు కేటాయించింది. నేడు (ఈనెల 25న) సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ కూడా హాజరు కానున్నారు.

కానీ, నిర్మాణ పనులపైనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. భూమి గుర్తింపు, దాని ఖరారు చేయడం, అప్పగింతలకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తొమ్మిదేళ్ల తాత్సారం చేశాయంటే నిర్మాణానికి ఇంకెన్నాళ్లో అంటూ అనుమానాలు రావడం సహజమే. ఇందుకు కారణం కూడా లేకపోలేదు. 2013లో రాష్ట్ర విభజన జరిగినప్పటికీ 2019-20లో వరకు గిరిజన వర్సిటీ ఏర్పాటుకు కేంద్రం అనుమతులు ఇవ్వలేదు. ఎట్టకేలకు 2019లో ఏర్పాటు చేసినప్పటికీ తొలి నాలుగేళ్లు నిధులు కేటాయించలేదు. ఆ తరువాత తరగతుల నిర్వహణకు తగ్గట్టు లేదా అంతకన్నా తక్కువ రూ.18కోట్ల చొప్పున కేటాయిస్తూ వచ్చింది. మౌలిక సదుపాయాల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.50కోట్లు ఏమూలకూ సరిపోని పరిస్థితి ఉందని విద్యావేత్తలు చెబుతున్నారు. మరోవైపు స్థల గుర్తింపు, సేకరణ పేరుతో నాటి టిడిపి ప్రభుత్వం కూడా తీవ్ర జాప్యం చేసింది. తొలుత పాచిపెంట మండలంలోనూ, ఆ తరువాత సాలూరు మండలం కొట్టక్కి, అనంతరం విజయనగరం మండలం గుంకలాం వద్ద భూములను పరిశీలన చేశారు. ఇలా సుమారు మూడేళ్లు కాలం గడిపిన తరువాత నాలుగో ఏట ఎట్టకేలకు 2019 ఎన్నికలకు ముందు అప్పటి టిడిపి ప్రభుత్వం కొత్తవలస మండలం రెల్లి రెవెన్యూ పరిధిలో 526 ఎకరాల భూమిని సేకరించింది. అక్కడి గిరిజనులకు రూ.కోట్ల పరిహారం కూడా చెల్లించింది. రూ.5కోట్ల వ్యయంతో రక్షణ గోడ నిర్మాణం కూడా చేపట్టారు.

అనంతరం వైసిపి అధికారంలోకి రావడంతో కథ మొదటికి వచ్చింది. మళ్లీ స్థల సేకరణ కోసం వేట ప్రారంభించి ఎట్టకేలకు గతేడాది దత్తిరాజేరు - మెంటాడ మండలాల సరిహద్దు గ్రామాల్లో భూసేకరణ చేపట్టి నేడు శంకుస్థాపనకు సిద్ధమౌతున్నారు. తాము అధికారంలోకి వస్తే వర్సిటీని మార్చుచేస్తామంటూ టిడిపికి చెందిన పార్వతీపురం నియోజకవర్గ నాయకులు ప్రకటన చేయడంతో పూటకో ఊరు... రోజుకో ప్రాంతం అంటూ అన్నట్టుగా ఉందని చాలా మంది వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు తమకు పూర్తిస్థాయిలోను, ముందుగా చెప్పిన ప్రకారం పరిహారం ఇవ్వడం లేదంటూ మర్రివలస, కుంటినవలస గ్రామాలకు చెందిన నిర్వాసితులు డి-పట్టాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనధికారికంగా సాగులోవున్న చిన్నసన్నకారు రైతులకు కనీసం పరిహారం ఇవ్వలేదు. ఇంకా రూ.1.37కోట్ల మేర చెల్లించాల్సివుందని సాక్షాత్తు అధికారులే చెబుతున్నారు.

ఎయు క్యాంపస్‌లో తరగతులు

ప్రస్తుతం గాజులరేగ సమీపంలో పాత ఎయు క్యాంపస్‌లో గిరిజనవర్సిటీ తరగతులు నిర్వహిస్తున్నారు. వర్సిటీలో 200మంది విద్యార్థులు ఉన్నారు. కేవలం 13డిపార్ట్‌మెంట్లలో 14 రకాల కోర్సులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరికొన్ని కోర్సుల ఏర్పాటుకు అనుమతులు లభించినప్పటికీ వసతి సమస్య వల్ల ముందుకు సాగలేని పరిస్థితి. ఉన్న డిపార్ట్‌మెంట్లకే భవనాలు, గదులు సరిపోవడం లేదు. ఇక విద్యార్థుల సమస్యల గురించి వేరేగా చెప్పనక్కర్లేదు. లేబొరేటరీ, లైబ్రరీ, ఆటస్థలాలు, జిమ్, పరిశోధనకు అవసరమైన ఇతర సదుపాయాలు లేకపోవడం వల్ల సీతం, ఎంవిజిఆర్ ఇంజినీరింగ్ కాలేజీలు, మాన్సాస్ పరిధిలోని ఎంఆర్ అటానమస్, ఎంఆర్ డిగ్రీ కాలేజీలపై ఆధార పడుతున్నారు.

తరగతులొక చోట, ప్రయోగాలు మరోచోట, పరిశోధనలు ఇంకోచోట జరుగుతుండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ట్రై సైకిళ్లను అందించిన చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వికలాంగులైన ఇద్దరు టిడిపి కార్యకర్తలకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లను అందజేశారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో గురువారం వీటిని అందజేశారు. ఎన్‌టిఆర్ ట్రస్టు ద్వారా సమకూర్చిన సైకిళ్లను ఒంగోలుకు చెందిన వెన్నబోయిన లక్ష్మీనారాయణ, మన్నెం వెంకట్ నాగేంద్రకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పి అశోక్‌బాబు, రమణ, పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పదేపదే శంకుస్థాపనలు సిఎంకు అలవాటే

• టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సంధ్యారాణి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఒకసారి శంకుస్థాపన చేసిన సంస్థకు పదేపదే శంకుస్థాపన చేయడం సిఎం జగన్‌కు అలవాటుగా మారిందని టిడిపి పొలిట్‌బ్యూరో సభులు గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. విజయనగరం జిల్లా గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు జరగాల్సిన కార్యక్రమం మొత్తం పూర్తయి నిర్మాణ పనులు ప్రారంభమైన సంస్థకు శుక్రవారం సిఎం కొబ్బరికాయ కొట్టడానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు గిరిజన విశ్వవిద్యాలయ నిర్మాణాన్ని ప్రారంభించారని తెలిపారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గిరిజనుల్ని జగన్ పట్టించుకోలేదని ఆగ్రహించారు. ఎన్నికలు దగ్గరపడటంతో వారిపై ఇప్పుడు కపట ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. గతంలో గోబ్యాక్ ఆంధ్రా, గోబ్యాక్ ఎపి అని బహిరంగంగా నినదించిన కేంద్ర మంత్రి ధర్మాన్ ప్రధాన్ చేతులమీదుగా విశ్వవిద్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు.

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జునపై కేంద్ర ఎన్నికల సంఘానికి మాజీ మంత్రి, టిడిపి నేత నక్కా ఆనంద్‌బాబు గురువారం ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఎంపిడిఒ కార్యాలయంలో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. నాలుగు వేల ఫామ్-7 దరఖాస్తులతో ప్రత్యర్థుల ఓట్లు తొలగించాలని వైసిపి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో పేదలకు అందుతున్న సంక్షేమం గోరంతయితే జరుగుతున్న ప్రచారం కొండంత అని టిడిపి మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. తప్పు చేసిన వారిని శిక్షించాల్సిన పోలీసులే తప్పుడు కేసులు నమోదు చేయడం ఇదెక్కడి న్యాయమని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అనుకూలంగా పోలీసులు టిడిపి వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో పోలీసులే టెర్రరిజాన్ని సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. వినుకొండలో దళితులకు చెందిన 175 ఎకరాల అసైన్డ్ భూములను వైసిపి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బలవంతంగా ఆక్రమించుకున్నారని జగన్‌కు వర్ల మరో లేఖ రాశారు.

మడ్డువలస ప్రాజెక్టుకు జలకళ

ప్రజాశక్తి - వంగర

విజయగనం జిల్లా వంగర మండలంలోని గొర్లె శ్రీరాములనాయుడు మడ్డువలస ప్రాజెక్టు జలకలను సంతరించుకుంది. ప్రాజెక్టు ప్రధాన గేట్లు మరమ్మతులకు గురికావడంతో వాటిని బాగు చేసేందుకు ప్రాజెక్ట్ అధికారులు ప్రాజెక్టులో ఉన్న నీటినంతటిని ఇటీవల దిగువకు విడిచి పెట్టడంతో ప్రాజెక్టులో నీరు లేక బోసిపోయిన విషయం తెలిసిందే. దీంతో మడ్డువలస ప్రాజెక్టు దిగువ ఆయకట్టు రైతులు కూడా ఈ ఏడాది పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుందో లేదో అని ఇంతవరకు అనుమానం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు అధికారులు కూడా

ఆయకట్టుకు సాగునీరు అందించగలమా లేదా అని తలల పట్టుకున్న పరిస్థితి ఉండేది. ప్రస్తుతం మండలంలో పెద్దగా వర్షాలు కురవకపోయినప్పటికీ ఎగువున కురుస్తున్న వర్షాలు కారణంగా సువర్ణముకి, వేగావతి నదుల నుంచి నీరు వచ్చి చేరడంతో మడ్డువలస ప్రాజెక్టు జలకలతో నీరు పుష్కలంగా నిండిపోవడంతో మడ్డవలస ప్రాజెక్ట్ దిగువ ఆయకట్టుకు సాగునీటికి ఇబ్బంది ఉండదని తెలుసుకున్న రైతులు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాజెక్టులో ప్రస్తుత నీటి పరిస్థితి..?

మండలంలోని గొర్లె శ్రీరాములు నాయుడు మడ్డువలస ప్రాజెక్టు 65 మీటర్లు లెవెల్ నీటిమట్టానికి గాను, ప్రాజెక్టులో ప్రస్తుతం 63.01 లెవెల్ నీటిమట్టం ఉందని ప్రాజెక్టు ఎఇలు నితిన్, అన్వేష్‌లు గురువారం తెలిపారు. సువర్ణముకి, వేగావతి నదుల నుంచి 1743 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుందన్నారు. కుడి ఎడమ కాలువల ద్వారా 710 విడిచి పెడుతున్నట్లు తెలిపారు. పై అధికారి సూచన మేరకు ఒక ప్రధాన గేటు ద్వారా దిగివను ఉన్న నారాయణపురం ఆనకట్టుకు 200 క్యూ సెక్కుల నీటిని విడిచి పెడుతున్నామన్నారు.

1న 'భగవంత్ కేసరి' మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభం

హీరో నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ అనిల్ రావిపూడి, షైన్ స్క్రీన్స్ డెడ్లీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకున్న 'భగవంత్ కేసరి' చిత్రం మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభం కానున్నాయి. సాహు గారపాటి, హరీష్ పెద్ది ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎస్ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ గణేష్ సాంగ్ సెప్టెంబర్ 1న విడుదల కానుంది. పోస్టర్‌లో మాస్ అవతార్‌లో డ్రమ్స్ కొడుతూ కనిపించారు బాలకృష్ణ. కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, శ్రీలీల కీలక పాత్రలో కనిపించనుంది. అర్జున్ రాంపాల్ ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. సి రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందించారు. తమ్మి రాజు ఎడిటర్, రాజీవ్ ప్రొడక్షన్ డిజైనర్. యాక్షన్ పార్ట్‌కి వి వెంకట్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 19న భగవంత్ కేసరి విడుదల కానుంది. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ కృష్ణ, పీఆర్వో: వంశీ-శేఖర్.

అందరినీ ఆకట్టుకునేలా 'గాండీవధారి అర్జున' : వరుణ్ తేజ్

వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటించిన యాక్షన్ అండ్ ఎమోషనల్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'. ఈ సినిమాలో సాక్షి వైద్య హీరోయిన్‌గా నటించారు. ప్రవీణ్ సత్తారు ఈ మూవీని తెరకెక్కించారు. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ మీద నిర్మించిన ఈ సినిమా శుక్రవారం విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర కథానాయకుడు వరుణ్ తేజ్ మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. వివరాలు ఆయన మాటల్లోనే.. ప్రవీణ్ సత్తారు సినిమాలు స్టార్టింగ్ నుంచి చూస్తుంటాను. తన కాన్సెప్ట్ లో సెన్సిబిలిటీస్ ఉంటాయి. విభిన్నమైన సినిమాలను చేయటానికి ప్రయత్నిస్తుంటాడు. చందమామ కథలు, గరుడ వేగ లాంటి సినిమాలను చూశాను. గని సినిమా షూటింగ్ సమయంలో తను నాకు ఫోన్ చేశారు. ఆ సమయంలో కథ గురించి నేనేమీ అడగలేదు. యాక్షన్ సినిమా చేద్దాం అన్నారు. తను యాక్షన్ సినిమా అయితే బాగా చేస్తాడని సరేనని కలిశాను. కథ విన్న తర్వాత స్టైలిష్ యాక్షన్ మూవీస్ సాధారణంగా యాక్షన్, స్టైలిష్ అంశాల మీద ఫోకస్ ఎక్కువగా ఉంటుంది. కంటెంట్ తక్కువగా ఉంటుంది. కానీ ప్రవీణ్ కథ చెప్పినప్పుడు తను మాట్లాడాలనుకున్న ఇష్యూ ఏదైతే ఉందో అది చాలా పెద్దదని నాకు ఓ యంగస్టర్‌గా తెలుసు. కానీ ఇప్పుడున్న బిజీ లైఫ్ వల్ల ఆ సమస్యను ఎవరం పట్టించుకోం. అది వెంటనే మనపైన ప్రభావం చూపేది కాదు. దాని ఎఫెక్ట్ కొన్నేళ్ల తర్వాత ఉంటుంది. ప్రవీణ్ చెప్పినప్పుడు కథలోని మెయిన్ పాయింట్, ఎమోషన్స్ నచ్చాయి. 'గాండీవధారి అర్జున' కథను యాప్ట్ అయ్యే టైటిల్. కాల్ ఫర్ హెల్ప్ లాంటి టైటిల్. ఈ సినిమాలోనూ ప్రాబ్లమ్ వచ్చినప్పుడు హీరోని పిలుస్తారు. తను పేరు అర్జున్. అందుకనే ఈ టైటిల్ పెట్టాం.

26న స్కంద ప్రీ రిలీజ్

దర్శకుడు బోయపాటి శ్రీను తీస్తున్న తాజా సినిమా 'స్కంద'. హీరో రామ్ పోతినేని, హీరోయిన్‌గా శ్రీలీల నటిస్తున్నారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక శనివారం జరగనుంది. ఎస్ఎస్ థమన్ సంగీతం సమకూరుస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. సంతోష్ డిటాకే కెమెరామెన్‌గా పనిచేస్తున్నారు. ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్ సౌత్, పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచవ్యాప్తంగా 'స్కంద' విడుదల కానుంది. పీఆర్వో: వంశీ-శేఖర్, పులగం చిన్నారాయణ.

బాలీవుడ్ నటి మృతి

బాలీవుడ్ నటి 'సీమా డియో'(83) కొంతకాలం నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ గురువారం (ఆగస్టు 24) ఉదయం మరణించారు. ఈ విషయాన్ని ఆమె కుమారుడు అభినయ్ డియో సోషల్ మీడియాలో వెల్లడించారు. 'మా అమ్మ మూడేళ్ల నుంచి అల్జీమర్స్, డిమెంటియా వ్యాధితో పోరాడుతుంది. ఈ వ్యాధి వల్ల తన కండరాల్లో బలం పూర్తిగా క్షీణించింది. దీంతో ఒక్కో అవయవం దెబ్బతింటూ వచ్చింది.' అంటూ సీమా తనయుడు తెలిపారు. బాలీవుడ్ సినీ ప్రముఖులు, అభిమానులంతా సీమా మరణం పట్ల సంతాపం తెలియజేశారు.

బ్యూటీఫుల్‌గా 'బాయ్స్ హాస్టల్' : నిర్మాత సుప్రియ యార్లగడ్డ

అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి కన్నడలో విజయం సాధించిన 'హాస్టల్ హుడుగారు బేకగిద్దరే' ను తెలుగులో 'బాయ్స్ హాస్టల్' పేరుతో విడుదల చేస్తున్నారు. నితిన్ కృష్ణమూర్తి ఈ చిత్రంతో దర్శకుడిగా అరంగేట్రం చేశారు. ఇందులో ప్రజ్వల్ బిపి, మంజునాథ్ నాయక, రాకేష్ రాజ్‌కుమార్, శ్రీవత్స, తేజస్ జయన్న ఉర్స్ ప్రధాన పాత్రలు పోషించగా, రిషబ్ శెట్టి, పవన్ కుమార్, షైన్ శెట్టి, రష్మీ గౌతమ్, తరుణ్ భాస్కర్ అతిథి పాత్రల్లో నటించారు. బాయ్స్ హాస్టల్ ఈనెల 26న విడుదల కానున్న నేపథ్యంలో నిర్మాత సుప్రియ యార్లగడ్డ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. ట్రైలర్ చూడగానే నవ్వొచ్చింది. ప్రపంచంలో కెల్లా మంచి ప్రేక్షకులు మన దగ్గర ఉన్నారు. మంచి కంటెంట్ ఇస్తే చాలా గొప్పగా ఆదరిస్తున్నారు. డిస్ట్రిబ్యూషన్ పరంగా మంచి సినిమాలు విడుదల చేయడంలో అందరికీ మంచి జరుగుతుంది. ఈ సినిమా అన్నపూర్ణ స్టూడియోస్‌కి వాల్యు యాడెడ్ లా వుంటుంది. ఆ సినిమాలో పల్స్ అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ఒకప్పటి డబ్బింగ్ సినిమాకి ఇప్పటికి చాలా తేడా వుంది. ఇప్పుడు తెలుగులో విడుదల చేస్తే అది తెలుగు సినిమాలా కనిపించాలి. క్వాలిటీ విషయంలో ప్రేక్షకులు ప్రత్యేకంగా వుంటున్నారు. ఈ సినిమా చూడగానే డబ్బింగ్ చాలా కష్టం అనిపించింది. ఎందుకంటే వందకుపైగా వాయిస్‌లు వున్నాయి. హాస్టల్ లో అల్లరి చేయడమే ఎనర్జీ, ఫన్. చాలా కేర్ తీసుకొని ప్రతి వాయిస్‌ని నేటివిటి తగ్గట్టు డబ్ చేశాం. సినిమా చూస్తున్నప్పుడు తెలుగు సినిమాలానే వుంటుంది. అంత నేచురల్‌గా వచ్చింది.

వైసిపిలో అసమ్మతి రాగం

• సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపణలు
• టిడిపి వైపు చూస్తున్న అసమ్మతివాదులు

ప్రజాశక్తి-బొబ్బిలి

బొబ్బిలి నియోజకవర్గంలో వైసిపిలో అసమ్మతి రాగం రోజురోజుకు పెరుగుతోంది. బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో మున్సిపాలిటీతోపాటు గ్రామాల్లో వైసిపిపై అసమ్మతి పెరగడంతో రానున్న ఎన్నికల్లో టిడిపికి అనుకూలంగా ఉంటుందని అధికార పార్టీ నేతలే చర్చించుకుంటున్నారు. ఇప్పటికే కొంతమంది వైసిపి కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బేబినాయనతో టచ్‌లో ఉన్నట్లు చర్చ సాగుతోంది. ఆవిర్భావం నుంచి వైసిపిలో ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని పలువురు సీనియర్ నాయకులు బహిరంగంగానే వాపోతున్నారు.

స్వపక్షంలో విపక్షం

బొబ్బిలి మున్సిపాలిటీలో కొంతమంది వైసిపి కౌన్సిలర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరంతా వైసిపిలో ఉంటూ తమ అసమ్మతి రాగాన్ని వినిపిస్తున్నారు. కౌన్సిల్ సమావేశంలో వైసిపి కౌన్సిలర్లు ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారంటే వారిలో ఎంత అసంతృప్తి ఉందో అర్థం చేసుకోవచ్చు. కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్ష, స్వపక్ష కౌన్సిలర్లు ప్రజా సమస్యలపై నిలదీస్తే చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణకు అండగా వైస్ చైర్మన్ చెలికాని మురళి ఉండేవారు. వారందరికీ సమాధానం చెపుతూ శాంతింపజేసేవారు. ఇప్పుడు ఆయన కూడా అసమ్మతితో ఉన్నట్లు తెలిసింది. బొబ్బిలి రాజులు వైసిపిలో ఉన్నప్పుడు ప్రస్తుత అసమ్మతివాదుల్లో కొంతమంది ఇందులో, బొత్స సత్యనారాయణతోపాటు కలిసి కాంగ్రెస్‌లో మరికొంతమంది ఉండేవారు. మంత్రి బొత్స సత్యనారాయణ కాంగ్రెస్‌ను వీడి వైసిపిలో చేరడంతో ఆయన కేడరంతా అందులో చేరింది. బొత్స వైసిపిలో చేరడంతో రాజులు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. రాజులు టిడిపిలో చేరినా, వైసిపిలో వారి వెంట ఉన్న కొంతమంది అధికార పార్టీలో కొనసాగుతున్నారు. బొత్సతో వైసిపిలో చేరిన వారికి, రాజులతో టిడిపిలోకి వెళ్లకుండా అధికార పార్టీలో కొనసాగుతున్న వారికి బొబ్బిలి నియోజకవర్గంలో తగు ప్రాధాన్యత దొరకడం లేదని పలువురు వాపోతున్నారు. దీంతో వారంతా వైసిపి వీడేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే కొంతమంది కౌన్సిలర్లు, నాయకులు బేబినాయనతో టచ్‌లో ఉన్నట్లు చర్చ సాగుతోంది.

గ్రామాల్లో ఇదే పరిస్థితి

గ్రామాల్లో కూడా వైసిపిలో అసమ్మతి రాగం పెరుగుతున్నట్లు సమాచారం. సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు వైసిపిపై అసంతృప్తిగా ఉన్నట్లు చర్చ సాగుతుంది. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అసమ్మతి పెరగడంతో వైసిపి కేడర్‌ను కలవర పెడుతుంది. అసమ్మతి వాదులంతా ఎన్నికల ముందు వైసిపిని వీడి టిడిపిలో చేరుతారనే ప్రచారం జోరందుకుంది. కొన్ని రోజుల క్రితం కోట తలుపులు తెరిస్తే వైసిపి నేతలకు ఊపిరి ఆడకుండా చేరికలు ఉంటాయని బేబినాయన అనడంతో వారంతా ఆయనతో టచ్‌లో ఉన్నట్లు తెలిసింది. అసమ్మతి కొనసాగితే రానున్న ఎన్నికల్లో వైసిపి తీవ్ర నష్టం తప్పదని పలువురు రాజకీయ నేతలు అంటున్నారు.

టెన్నిస్‌కు ఇస్నర్ గుడ్‌బై

న్యూయార్క్: అమెరికా టెన్నిస్ ఆటగాడు జాన్ ఇస్నర్ ప్రొఫెషనల్ టెన్నిస్ క్రీడకు గుడ్‌బై చెప్పాడు. ఏస్ కింగ్‌గా పేరుగాంచిన 38ఏళ్ల ఇస్నర్ ట్విటర్ వేదికగా తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. ఇస్నర్ పోస్ట్ చేసిన ట్విటర్‌లో 'ఆండీ ముర్రేతో ఆడిన ప్రతి ఒక్క మ్యాచ్‌ను ఆస్వాదించాను. నేను అతనికంటే గొప్ప ఆటగాడిని కాను. నా కెరీర్ విజయాల్లో అతి పెద్ద గెలుపు ముర్రేపై విజయం సాధించడమే. ఇక సెలవు' అని పేర్కొన్నాడు. యుఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ కొద్దిరోజుల్లో ప్రారంభం కానుండగా.. ఇస్నర్ రిటైర్మెంట్ అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. 6.10అడుగుల పొడగరి అయిన ఇస్నర్ 2010 వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో నికోలస్ మహట్‌తో సుమారు 11గంటల 5నిమిషాలసేపు మ్యాచ్ ఆడి చరిత్ర సృష్టించాడు. ఇరువురి మధ్య జరిగిన ఐదో సెట్ 70-68తో ఇస్నర్ గెలిచాడు. ఇటీవల జరిగిన వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ సెమీస్‌కు చేరిన ఇస్నర్ కెరీర్ అత్యుత్తమ ర్యాంక్ 2018లో 8వ ర్యాంక్‌ను సాధించాడు. కెరీర్‌లో మొత్తం 16 ఏటిపి సింగిల్స్ టైటిళ్లను కైవసం చేసుకున్నాడు. అలాగే ఏటిపి కెరీర్‌లో ఏకంగా 14వేలకు పైగా ఏస్‌లు సంధించి రికార్డు నెలకొల్పాడు.

టి20 ట్రోఫీతో భారత ఆటగాళ్లు; ఐర్లాండ్‌తో జరిగిన మూడు టి20ల సిరీస్‌ను భారత్ 2-0తో చేజిక్కించుకుంది. బుధవారం డబ్లిన్ వేదికగా జరగాల్సిన మూడో, చివరి టి20 వర్షం కారణంగా రద్దయ్యింది.

ఆఫ్ఘన్ పోరాడిని నిరాశే.. రెండో వన్డేలోనూ పాక్ చేతిలో చిత్తు

హంబన్‌తోట(శ్రీలంక): ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన రెండో వన్డేలోనూ పాకిస్తాన్ జట్టు సంచలన విజయం సాధించింది. ఆఫ్ఘనిస్తాన్ నిర్దేశించిన 301పరుగుల లక్ష్యాన్ని పాకిస్తాన్ జట్టు 49.5 ఓవర్లలో 9వికెట్లు కోల్పోయి ఛేదించింఇ. చివరి 6బంతుల్లో 11పరుగులు చేయాల్సిన పాకిస్తాన్ జట్టు 3బంతుల్లో 5పరుగులు చేసింది. నాల్గో బంతికి 3పరుగులు తీసిన రవూఫ్.. ఐదో బంతిని బౌండరీకి తరలించడంతో పాకిస్తాన్ గెలుపు ఖాయమైంది. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘనిస్తాన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 300పరుగులు చేసింది. ఓపెనర్లు గుర్బాజ్(151), జద్రాన్(80) కలిసి తొలి వికెట్‌కు (227పరుగులు) డబుల్ సెంచరీ భాగస్వామ్యాన్ని అందించి రికార్డు నెలకొల్పారు. షాహిన్‌షాకు రెండు, నసీమ్ షా, ఉస్మా మీర్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో పాకిస్తాన్ జట్టు 207పరుగులకు 3వికెట్లు కోల్పోయి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించేలా కనిపించింది. ఆ తర్వాత వరుసగా వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. చివర్లో షాదాబ్(48) అనవసర పరుగుకు రనౌట్ కాగా.. నసీమ్ షా(10నాటౌట్; 5బంతుల్లో 2ఫోర్లు) పాక్ గెలుపులో కీలకపాత్ర పోషించాడు. మూడో, చివరి వన్డే శనివారం జరగనుంది.

ఏఎంఆర్ ప్రమాదం పెరిగింది

- కేంద్ర గణాంకాల్లో వెల్లడి

న్యూఢిల్లీ : యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) కేసుల సంఖ్య ఆందోళనకు కలిగిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ గణాంకాలే ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. నివేదికలోని కేసుల సంఖ్య 2017లో 25,833 నుండి గతేడాది డిసెంబర్ వరకు 119,6863 చేరి గతేడాది డిసెంబర్ వరకు 4.5 రెట్లు పెరిగిందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ నివేదిక వెల్లడించింది. ఏఎంఆర్‌ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)మొదటి 10 ప్రపంచ ప్రజారోగ్య ముప్పులలో ఒకటిగా గుర్తించింది. రోగులలో యాంటీబయాటిక్స్ వినియోగం ప్రారంభించడంతో ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడిందని భారతదేశంలో అటువంటి ప్రభావం పెరుగుతుందని డేటా వివరించింది. కోవిడ్-19 మహమ్మారి సమయంలో యాంటీబయాటిక్స్ వినియోగం విపరీతంగా ఉండటంతో ఏఎంఆర్ ప్రమాదాన్ని పెంచింది.

వార్షిక ఏఎంఆర్ నిఘా వ్యాయామంలో భాగంగా నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సిడిసి) ద్వారా డేటా రూపొందించబడింది. రోగులలో దాదాపు మూడింట ఒకవంతు మంది 36 నుంచి 60 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు ఉన్నారు. అయితే కొంతమంది రోగులు ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు కావటం గమనార్హం. ది లాన్సెట్ ప్రకారం, 2019లో ప్రపంచవ్యాప్తంగా 12.7 లక్షల మరణాలకు ఏఎంఆర్ కారణమైంది. దీని వల్ల దేశంలో వచ్చిన మరణాలు అత్యధికంగా ఉన్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి.

నేపాల్‌లో లోయలో పడ్డ బస్సు.. ఆరుగురు మృతి

నేపాల్ : నేపాల్‌లో గురువారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మొత్తం 26 మంది యాత్రికులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో మొత్తం ఏడుగురు మరణించగా.. ఆరుగురు భారతీయులేనని నేపాల్ అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. యాత్రికులను బస్సులో నుంచి బయటకు తీశారు. గాయపడిన వారిని హెటౌడాలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించే ఏర్పాట్లు చేసినట్లు పోలీసులు తెలిపారు. నేపాల్‌లో పర్యటన నిమిత్తం రాజస్థాన్‌కు చెందిన పలువురు గురువారం ఉదయం బస్సులో ఖాట్మాండు నుంచి జనక్‌పూర్ బయలుదేరారు. జీతేపూర్ సిమారాలోని చురియామై ఆలయం సమీపంలో బస్సు అదుపుతప్పింది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న 15 మీటర్ల లోయలో పడిపోయింది. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 26 మంది ప్రయాణికులు ఉన్నారు. కాగా, ప్రమాదం తర్వాత ప్రాణాలతో బయటపడ్డ బస్సు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

ఫలితాలను బట్టి చేసినదాన్ని సమర్థించలేం

- కేంద్రం తీరుపై సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ వ్యాఖ్య
- ఆర్టికల్ 370 రద్దుపై కొనసాగిన విచారణ

న్యూఢిల్లీ : సాధించిన ఫలితాలను అనుసరించి చేసిన పనులను సమర్థించుకోజాలరని భారత ప్రధానన్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ కేంద్ర ప్రభుత్వానికి తలంటారు. 2019 ఆగస్టులో ఆర్టికల్ 370ని రద్దు చేసి, జమ్ముకాశ్మీర్ స్వయం ప్రతిపత్తిని, రాష్ట్ర హోదాను రద్దు చేయడంపై జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం గురువారం కూడా విచారణ చేపట్టింది. 'సాధించిన ఫలితాలను (ఎండ్స్) సాకుగా చూపి ఆర్టికల్ 370 రద్దు కోసం ఉపయోగించిన సాధనాలను (మీన్స్)ను ప్రభుత్వం సమర్థించుకోజాలదు' అని ఆయన పేర్కొన్నారు. 'ఫలితాలు సాధనాలను సమర్థించేటువంటి పరిస్థితిని అంగీకరించలేము. సాధానాలే అంతిమ ఫలితాలను సమర్థించేలా ఉండాలి' అని కేంద్రానికి మొట్టికాయలు వేశారు.

సంధికాల సమయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 562 సంస్థానాలను యూనియన్ ఆఫ్ ఇండియాగా ఒక తాటిపైకి తీసుకొచ్చిన వాస్తవిక రాజకీయ చాతుర్యం, మేధస్సు 'ధోరణలను పక్కనబెట్టి' జమ్ముకాశ్మీర్ విషయంలో ఆర్టికల్ 370 మార్గాన్ని ఎంచుకున్నారని ఈ సందర్భంగా ప్రభుత్వానికి జస్టిస్ చంద్రచూడ్ గుర్తు చేశారు.

ఆర్టికల్ 370 రద్దుపై విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సీనియర్ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఆర్టికల్ 370 రద్దు చేయడం 'రాజ్యాంగ మోసం' కాదని తమ వాదనాల ద్వారా కోర్టుకు విన్నవించారు. 1947 అక్టోబర్‌లో భారత్‌లో చేరేందుకు అంగీకరిస్తూ 'ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ యాక్సెసన్' ఒప్పందంపై సంతకాలు చేసిన క్షణం నుంచీ జమ్ముకాశ్మీర్ తనకున్న సార్వభౌమ అధికారాలన్నింటినీ కోల్పోయినట్టేనని వెంకటరమణి వాదించారు. సార్వభౌమాధికారం కోల్పోయేందుకు 'యాక్సెసన్' (చేరిక) తొలి అడుగు అని ఆయన చెప్పారు. ఈ సమయంలో జస్టిస్ చంద్రచూడ్ జోక్యం చేసుకోని జమ్ముకాశ్మీర్ విషయంలో ఆ వాదన సరికాదని తెలిపారు. 'నిజమే, యాక్సెసన్ పర్యావసనాలుంటాయి. కానీ ఇక్కడ సమాఖ్య వ్యవస్థ ఉంది. సార్వభౌమాధికారం రెండు విధాలుగా (బాహ్య..అంతర) ఉంటుందని, జమ్ముకాశ్మీర్ అంతర్గత సార్వభౌమాధికారాన్ని కలిగియుందన్న పిటిషనర్ల వాదనలను ప్రభుత్వం పట్టించుకోవాలి' అని జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. భారత యూనియన్ సార్వభౌమాధికారాన్ని, కార్యనిర్వాహక, శాసన అధికారాలను పూర్తిస్థాయిలో అంగీకరించిన మిగిలిన రాచరిక సంస్థానాల విషయంలో వ్యవహరించనట్టుగా జమ్ముకాశ్మీర్ విషయంలో వ్యవహరించజాలరన్న పిటిషనర్ల వాదనలను కూడా ప్రభుత్వం పరగణలోకి తీసుకొని స్పందన తెలియజేయాలని సూచించారు. కాగా ఈ అంశంపై సోమవారం కూడా విచారణ కొనసాగేవీలుంది.

పసిఫిక్ జలాల్లోకి ఫుకుషిమా అణు వ్యర్థాలు

- ప్రపంచ దేశాల ఆందోళన

టోక్యో / సియోల్ : ఫుకుషిమా అణు విద్యుత్ ప్లాంట్ నుండి అణు ధార్మిక వ్యర్థ జలాలను పసిఫిక్ మహా సముద్రంలోకి విడుదల చేయడాన్ని జపాన్ గురువారం నుండి ప్రారంభించింది. దేశీయంగా, విదేశాల నుండి ఈ చర్యపై తీవ్రంగా విమర్శలు, అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నా పట్టించుకోకుండా జలాల విడుదలకు ఉపక్రమించింది.

ఈ కార్యక్రమాన్ని ప్లాంట్ ఆపరేటర్ టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో) ప్రత్యక్ష ప్రసారం చేయడం గమనార్హం. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్లాంట్ సిబ్బంది అణు వ్యర్థాల పంపును సముద్రంలోకి మళ్లించారు. దీంతో వివాదాస్పదమైన అణు వ్యర్థ జలాల విడుదల మొదలైంది. దీనిపై స్థానిక జాలర్లు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. జపాన్ పొరుగు దేశాలు, పసిఫిక్ ఐలాండ్ దేశాల నుండి కూడా తీవ్ర విమర్శలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అయితే అణు వ్యర్థ జలాలను దశలవారీగా శుద్ధి చేసిన తర్వాతే సముద్ర జలాల్లోకి పంపుతున్నట్లు నిర్వాహక కంపెనీ టెప్కో తెలిపింది. ఆ తర్వాత ప్లాంట్ నుండి ఒక కిలోమీటరు సొరంగం ద్వారా సముద్రంలోకి వదులుతున్నామని పేర్కొంది.

2011 మార్చి 11న రెక్టార్ స్కేలుపై 9 తీవ్రతతో సంభవించిన భారీ సునామీతో ఫుకుషిమా విద్యుత్ ప్లాంట్ దెబ్బతింది. దాంతో అణు ధార్మికత వెలువడింది. దీన్ని లెవల్-7 అణు ప్రమాదంగా వర్గీకరించారు. అప్పటి నుండి పెద్ద మొత్తంలో వెయ్యి స్టోరేజీ ట్యాంకుల్లో ఈ నీటిని నిల్వ చేస్తూ వచ్చింది. నిల్వ చేయడం పెను భారంగా మారడంతో సముద్రంలోకి విడుదల చేయాలని నిర్ణయించారు.

'తీవ్రవాద చర్య' : దక్షిణ కొరియా ప్రతిపక్ష నేత విమర్శ

కలుషితమైన అణు ధార్మిక వ్యర్థ జలాలను పసిఫిక్ మహా సముద్రంలోకి విడిచిపెట్టడాన్ని 'తీవ్రవాద చర్య'గా దక్షిణ కొరియా ప్రధాన ప్రతిపక్ష పార్టీ చీఫ్ లీ జే మ్యుయాంగ్ వ్యాఖ్యానించారు. 'ఈ సామ్రాజ్యవాద దురహంకార చర్యతో పొరుగు దేశాల్లోని ప్రజల జీవిత హక్కుకు జపాన్ ముప్పు కలిగిస్తోంది. తద్వారా దక్షిణ కొరియాకు, పసిఫిక్ మహా సముద్ర దేశాలకు మరో కోలుకోలేని ముప్పును తీసుకురాబోతున్నారు." అని పార్టీ సమావేశంలో లీ పేర్కొన్నారు. జపాన్ ఇలా అణు వ్యర్థ జలాలను వదలడం రెండో పసిఫిక్ యుద్ధంగా చరిత్రలో నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. జపాన్ తీసుకున్న ఈ చర్యతో దక్షిణ కొరియా మత్స్య పరిశ్రమ మొత్తంగా కుప్పకూలుతుందని లీ హెచ్చరించారు. ఈ చర్యపై తాము పోరాటం జరపనున్నట్లు ప్రకటించారు.

క్యూబాకు మద్దతు కొనసాగుతుంది

- చైనా అధ్యక్షులు జిన్‌పింగ్



జోహాన్నెస్‌బర్గ్ : విదేశీ జోక్యాన్ని, ఆంక్షలను వ్యతిరేకించడంలో, జాతీయ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడంలో క్యూబాకు మద్దతు కొనసాగిస్తామని చైనా అధ్యక్షులు జిన్‌పింగ్ ప్రకటించారు. అలాగే క్యూబా ఆర్థిక, సామాజికాభివృద్ధికి కూడా తమ వంతు మద్దతును అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. 15వ బ్రిక్స్ సదస్సుకు హాజరైన నేపథ్యంలో క్యూబా అధ్యక్షులు మిగ్వెల్ డియాజ్ కేనల్‌తో జిన్‌పింగ్ బుధవారం భేటీ అయ్యారు. గత నవంబరులో క్యూబా నేత చైనాలో పర్యటించారని, కొత్త శకంలో ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింతగా విస్తరించుకోవడంపై స్థూల ఏకాభిప్రాయానికి వచ్చినట్లు జిన్‌పింగ్ గుర్తు చేసుకున్నారు. ఉభయ పక్షాల సంయుక్త కృషితో ఆ ఏకాభిప్రాయాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. పరస్పర రాజకీయ విశ్వాసాన్ని మరింత పెంచుకోవడాన్ని, ఆచరణాత్మక సహకారాన్ని విస్తరించుకోవడాన్ని, వ్యూహాత్మక సమన్వయాన్ని బలోపేతం చేసుకోవడాన్ని కొనసాగిస్తామని అందుకోసం క్యూబాతో కలిసి పనిచేస్తామని చెప్పారు. ఇరు పార్టీలు, ఇరు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల్లో పురోగతి కోసం కృషి చేస్తామని చెప్పారు. చైనాకు కీలక ప్రయోజనాలు కలిగిన అంశాల్లో చైనాకు గట్టి మద్దతును అందిస్తున్నందుకు క్యూబాను జిన్‌పింగ్ అభినందించారు. వర్ధమాన దేశాల మధ్య సహకారానికి జి 77, చైనా ఒక కీలక వేదిక అని జిన్‌పింగ్ నొక్కి చెప్పారు. జి 77 దేశాల గ్రూపునకు ప్రస్తుతం అధ్యక్ష బాధ్యతలు వహిస్తున్న క్యూబా, చైనా వర్ధమాన దేశాల ఐక్యతను పటిష్టపరిచేందుకు కృషి చేస్తాయని పేర్కొన్నారు.

ఢిల్లీలో జరిగిన శ్రమజీవుల సదస్సుకు హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందం

రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని మోసం చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య విమర్శించారు. సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల ఉమ్మడి అఖిల భారత సదస్సులో పాల్గొనేందుకు ఢిల్లీ వచ్చిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నేతలు, గురువారం ఏపి భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కనీస మద్దతు ధరలు లేక పోవడం వల్ల రైతాంగం నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కృష్ణయ్య అన్నారు. రాజధాని లేకపోవడంతో అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ అనాధగా మారిందని, ప్రత్యేక హోదా లేక పోవడం వల్ల రూ. తొమ్మిది లక్షల కోట్లు ఆంధ్రప్రదేశ్ నష్టపోయిందని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కేశవ రావు, ఎం. సూర్య నారాయణ, కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

15 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి

- బిఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్ పెన్షన్ సంఘాల సంయుక్త ధర్నా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగులకు 15 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. 2022 అక్టోబరు 17న జాయింట్ ఫోరం నాయకులకు టెలికాం శాఖాధిపతులు, కేంద్ర ప్రభుత్వం పెన్షన్ సవరణకు సంబంధించి ఇచ్చిన హామీ ఉల్లంఘనకు వ్యతిరేకంగా రెండు రోజుల ఆందోళనకు పెన్షనర్లు దిగారు. అందులో భాగంగానే ఎనిమిది బిఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్ పెన్షనర్ల సంఘాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి ఫోరమ్ నేతృత్వంలో గురువారం జంతర్ మంతర్ వద్ద భారీ సామూహిక ధర్నా జరిగింది. గత నాలుగు నెలలుగా టెలికాం, సమాచార శాఖ మంత్రి ఈ విషయంపై నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా లేరని, పింఛను సంస్కరణల విషయంలో జాప్యం, నిరాకరణకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ఆందోళన కొనసాగుతుందని నేతలు హెచ్చరించారు. ఈ ఆందోళనకు ఆలిండియా బిఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎఐబిడిపిఎ) ఆల్ ఇండియా అడ్వైజర్ విఎఎన్ నంబూద్రి అధ్యక్షత వహించగా, ఎఐఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి, జాయింట్ ఫోరం జాతీయ కన్వీనర్ కెజి జయరాజ్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ, ప్రభుత్వ జెసిఎం శివ గోపాల్ మిశ్రా ధర్నాను ప్రారంభించారు. డిడి మిస్త్రీ, జిఎల్ జోగి, ఆర్ కె ముద్గిల్, జెఎఫ్ చౌదరి, థామస్ జాన్ వంటి వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వెయ్యి మందికి పైగా పెన్షనర్లు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

అభివాదం చేస్తున్న నాయకులు

మోదానీ పాలనకు సమాధి

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వకుండా అటవీ అనుమతులు ఇచ్చే కేంద్ర ప్రభుత్వ నిబంధనలను ఉపసంహరించుకోవాలి.

- జాతీయ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి.
- ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్‌ను క్రమం తప్పకుండా నిర్వహించాలి.
- ప్రైవేటీకరణను ఆపాలి. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ (ఎన్ఎంపి)ను రద్దు చేయాలి. స్థానిక వర్గాలకు ముఖ్యంగా ఆదివాసీలు, రైతుల అభ్యున్నతి కోసం బొగ్గు సహా అన్ని గనుల లాభంలో 50 శాతం వాటా ఇవ్వాలి.
- విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి. ప్రీ-పెయిడ్ స్మార్ట్ మీటర్లు వద్దు.
- పని హక్కును ప్రాథమికంగా చేయాలి. మంజూరైన పోస్టులను భర్తీ చేయాలి. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి. ఉపాధి హామీ (ఏడాదికి 200 రోజులు పని, రూ.600 వేతనం) విస్తరించాలి. పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి.
- రైతులకు విత్తనాలు, ఎరువులు, విద్యుత్‌పై సబ్సిడీని పెంచాలి. అన్ని పంటలకు సి2ం50 శాతం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) చట్టబద్ధ చేయాలి. సేకరణకు హామీ ఇవ్వాలి. రైతుల ఆత్మహత్యలను అరికట్టాలి.
- కార్పొరేట్ అనుకూల పిఎం ఫసల్ బీమా యోజనను ఉపసంహరించుకోవాలి. సమగ్ర ప్రభుత్వ రంగ పంటల బీమాను ఏర్పాటు చేయాలి. వాతావరణ మార్పు, కరువు, వరదలు, పంట సంబంధిత వ్యాధుల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు అన్ని పంటలకు బీమా పథకం అమలు చేయాలి.
- అప్పుల ఊబి నుండి రైతులను విముక్తి చేయడానికి సమగ్ర రుణ మాఫీ పథకాన్ని ప్రకటించాలి.
- చారిత్రాత్మక కిసాన్ పోరాటం సందర్భంగా రైతులకు కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలి. అమరులైన రైతులకు సింఘూ సరిహద్దులో స్మారక చిహ్నం నిర్మించాలి. వారి కుటుంబాలను ఆదుకోవాలి. రైతులపై కేసులన్నింటినీ ఉపసంహరించుకోవాలి. కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాని ప్రాసిక్యూట్ చేయాలి.
- నాలుగు లేబర్ కోడ్‌లు, స్థిర కాల ఉపాధిని ఉపసంహరించుకోవాలి. పనిలో సమానత్వం, భద్రతను అందించాలి. కార్మికుల క్యాజువలైజేషన్ ఆపాలి. అన్ని కేటగిరీల అసంఘటిత కార్మికుల రిజిస్ట్రేషన్ చేయాలి. పెన్షన్‌తో సహా సమగ్ర సామాజిక భద్రత అందించాలి.
- భవన నిర్మాణ కార్మికులకు ఇఎస్ఐ కవరేజీని అందించాలి. సంక్షేమ నిధి నుండి ఇ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న కార్మికులందరికీ ఆరోగ్య పథకాలు, ప్రసూతి ప్రయోజనాలు, జీవిత, వైకల్య బీమా ఇవ్వాలి.
- గృహ కార్మికులు, గృహ ఆధారిత కార్మికులపై ఐఎల్ఓ ఒప్పందాలను అమలు చేయాలి. వలస కార్మికులపై సమగ్ర విధానాన్ని రూపొందించాలి. ఇంటర్-స్టేట్ మైగ్రెంట్ వర్క్‌మెన్ (ఉపాధి నియంత్రణ) చట్టాన్ని బలోపేతం చేసి సామాజిక భద్రత కల్పించాలి.
- ఎన్‌పిఎస్‌ని రద్దు చేయాలి. ఓపిఎస్‌ని పునరుద్ధరించాలి. అందరికీ సామాజిక భద్రతను అందించాలి.
- సూపర్ రిచ్‌పై పన్ను విధించాలి. కార్పొరేట్ పన్నును మెరుగుపరచాలి. సంపద పన్ను, వారసత్వ పన్నును మళ్లీ ప్రవేశపెట్టాలి.
- రాజ్యాంగ విలువలపై దాడిని ఆపాలి. భావప్రకటనా స్వేచ్ఛ, అసమ్మతి హక్కు, మత స్వేచ్ఛ, వైవిధ్యం సంస్కృతులు, భాషలు, చట్టం ముందు సమానత్వం, దేశం సమాఖ్య నిర్మాణంపై దాడిని ఆపాలి.

జాతీయ పిలుపులు

- 2021లో ఉత్తరప్రదేశ్‌లోని లఖింపూర్ ఖేరీలో రైతుల ఆందోళన సందర్భంగా రైతులపై జరిగిన మారణకాండకు సూత్రధారి అయిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను మంత్రి వర్గం నుంచి తొలగించాలని కోరుతూ అక్టోబర్ 3న నిరసన దినం (బ్లాక్ డే) పాటించాలని పిలుపు ఇచ్చింది.
- నవంబర్ 26 నుంచి 28 వరకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రాజ్ భవన్ ఎదుట పగలు, రాత్రి ధర్నా (డే అండ్ నైట్ మహాపడావ్ పోరాటం) నిర్వహించాలని పిలుపు ఇచ్చింది.
- ఈ ఏడాది డిసెంబర్‌లో, వచ్చే ఏడాది జనవరిలో దేశవ్యాప్త ఐక్య పోరాటానికి పిలుపు ఇచ్చారు.

వేలాది మంది శ్రమజీవులు పాల్గొన్న ఈ సదస్సులో సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్, అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షుడు అశోక్ ధావ్లే, ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్జీత్ కౌర్, ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షుడు అశోక్ సింగ్, హర్భజన్ సింగ్ సిద్ధు (హెచ్ఎంఎస్), మనాలి షా (సేవా), జి దేవరాజన్ (టియుసిసి), శత్రుజీత్ (యుటియుసి), రమేష్ పరాశర్ (ఎఐ యుటియుసి) , రైతు నాయకులు జోగీంద్రపాల్ సింగ్ ఉగ్రహ, యుధ్వీర్ సింగ్ మాట్లాడారు. హనన్ మొల్లా, ఎఆర్ సింధు, పి కృష్ణప్రసాద్, షహనాజ్, విఎస్ గిరి మరియు బల్దేవ్ సింగ్ నిహల్‌గఢ్ సమన్వయం చేశారు.

దేశ ఐక్యత, సమగ్రతకు ముప్పు : తపన్ సేన్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల దేశంలో భయంకరమైన పరిస్థితిని నెలకొందని సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ విమర్శించారు. దేశ ఐక్యత, సమగ్రతకు ముప్పు ఏర్పడిందని విమర్శించారు.

సంక్షోభంలో వ్యవసాయం : అశోక్ దావలే

దేశ వ్యవసాయ రంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని ఎఐకెఎస్ అధ్యక్షుడు అశోక్ దావలే విమర్శించారు. అప్పులు, ఆత్మహత్యలు పెరుగుతున్నాయని అన్నారు. పెరుగుతున్న నిరుద్యోగం, తగ్గుతున్న ఉద్యోగ భద్రత, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో కార్మికులు సమస్యలను ఎదుర్కొంటున్నారని ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షులు అశోక్ సింగ్ తెలిపారు.

కార్పొరేట్లకు రుణ మాఫీ : అమర్జీత్ కౌర్

ప్రైవేటీకరణ విధానాలను కేంద్రం తక్షణమే ఆపాలని ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్జీత్ కౌర్ డిమాండ్ చేశారు. విభజించే మత విధానాలు, అసమ్మతిని అణిచివేసే ప్రయత్నాలను ఆమె ఖండించారు.

ఎంఎస్‌పి చట్టపరమైన హామీ ఇవ్వాలి : జోగిందర్ సింగ్

కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ ఇవ్వాలని బికెయు నేత జోగిందర్ సింగ్ ఉగ్రహన్ డిమాండ్ చేశారు.

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.

ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2023-24 NOTICE FOR PRIVATE SALE OF GOLD 24/08/2023

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-09-2023 as shown below:

Br. Anantapur : Ganesham Enclave, Ground Floor, Old no: 18-77,TS No:1924-1&1925, Uma Nagar, Old Town, Ananthapur, Andhra Pradesh - 515 001 Ph. No. 9515301985 :- 23416400000643,23416400001625,23416400001948,23416400002649,23416400002698,23416400003670,23416400003696,23416400003704,23416400003704,23416400004009.

Br. Bhimavaram: First Floor, Viyaan Plaza, D No: 1-1-11, Vamsi Krishna Nagar, Opp. Sita Towers, JP Road, Bhimavaram, West Godavari Disrict, Andhra Pradesh- 534 202, Ph no. 08816 231000 :- 22796400026404,22796400026412,22796400026651,22796400027261,22796400028624,22796400028640,22796400029655,22796400029788,22796400031032,22796400031693,22796400031776,22796400032543,22796400032659,22796400032758,22796400032840,22796400033459,22796400033913,22796400034184,22796400035090,22796400035801,22796400036239,22796400036338,22796400036791,22796400037914,22796400038128,22796400038136,22796400038144,22796400038276,22796400038409,22796400038730,22796400040934,22796400041106,22796400041544,22796400041627,22796400041726,22796400042294,22796400045131,22796400046873,22796600000787.

Br. Gajuwaka: D.NO:10-3-3, Kailash Nagar, 60 Feet Road, Old Gajuwaka, Vishakhapattanam- 530 026, Ph no.0891-2709828 :- 16876100107858,16876800013067,16876400021650,16876400038258,16876400035189,16876400023037,16876400028176,16876400021742,16876400021643.

Br. Kakinada: Ayyappa Towers(Phase II), D.No. 5-1-76, Main Road, Kakinada, East Godavari- 533 001, Ph no. 0884-2363611 :- 16266400100714,16266400095617,16266400100441,16266400099635,16266400097456,16266400099361,16266400094404,16266400093125,16266400091939,16266400099924,16266400100102,16266400091319,16266400093273,16266400099411,16266400092838,16266400098199,16266400091798,16266800002973,16266400072244,16266400093133,16266400094164,16266400093067,16266400099809,16266400093141,16266400092150,16266400093059,16266400090832,16266400095062,16266400095484.

Br. Nellore: Kaizan Heights, Gandhi Nagar (Near Sunday Market), Pogathotta, Nellore, Andrapradesh- 524 001 :- 16686400028310,16686400031595.

Br. Vijayawada: Door No.29-7-50,Ground Floor, Ramakrishna Towers, Prakasam Road, Suryaraopet, Vijayawada- 520 002, Ph no. 0866-2436163:- 11526400081346,11526400076031,11526400076601,11526400086618,11526400057569,11526400078060,11526400086923,11526400088820,11526400089091,11526800015886,11526400072568,11526400084951,11526400058492,11526400077013,11526400084001,11526400084480,11526400058716,11526400076338,11526400083995,11526400086774,11526400069135,11526400085826,11526400080553,11526400084571,11526400057544,11526400086204,11526400086113,11526400084597,11526400075264,11526400079332,11526400085198,11526400084654,11526400082872,11526400083383,11526400088689,11526400084639,11526400086238,11526400083458,11526400088184,11526400084621,11526400075702,11526400088580,11526400089695,11526400089224,11526400086246,11526400088598,11526400084134,11526400088143,11526400088143,11526400083623,11526400084274,11526400086253,11526400089224,11526400089810,11526400077443,11526400086246,11526400086253,11526400089331,11526400087491,11526400086238,11526400087491,11526400087491,11526400087509,11526400075702,11526400087509,11526400087509,11526400083649,11526400084373,11526400083649,11526400083649,11526400084290,11526400084290,11526400084290,11526400090388,11526400090198,11526400091055,11526400091063,11526400090099,11526400073426,11526400068483.

Br. Vijayawada/Patamata: Door.No: 59-14-1/2, Below Sankar Netralaya Hospital, Myneni Centre, Patamata, Vijayawada, Krishna, Andhra Pradesh- 520 010, Ph no.0 866-24775442:- 14606400174395,14606400174718,14606400174593,14606400153605,14606400176648,14606400174411,14606400164065,14606400180558,14606400164198,14606400158802,14606400171912,14606400182448,14606400178040,14606400174189,14606400158794,14606400162648,14606400177968,14606400178032,14606400179204,14606400175327,14606400162630,14606400172480,14606400180541,14606400173777,14606400161863,14606400155329,14606400173231,14606400162051,14606400175475,14606400165914,14606400140388,14606400174932,14606400181168,14606400185284,14606400105324,14606400174254,14606400164040,14606400184550,14606400182604,14606800005272,14606400143168,14606400173587,14606400172654,14606400161541,14606400143176,14606400164628,14606400179261,14606400139620,14606400161509,14606400160766,14606400177786,14606400155790,14606400183172,14606400186019,14606400147433,14606400151955,14606400150593,14606400162770,14606400147417,14606400151963,14606400173140,14606400165724,14606400175251,14606400151971,14606400173264,14606400165708,14606400187546.

Br. Visakhapatanam: D. No: 12-1-16, Naga Chambers, Waltair Main Road, Vishakhapatnam- 530 002, Ph no. 0891-2744377 :- 12356400020485,12356400015477,12356400021756,12356400018935,12356400020519,12356400017366,12356400018117,12356400016459,12356400014439,12356400013175,12356400022366,12356400009579,12356400018943,12356400013167,12356400021020,12356400020071,12356400014777,12356400020089,12356400017267,12356400019917,12356800024293,12356400021087,12356100488230,12356100489790,12356100489782.

Br. Atmakuru: D.No. : 3-224/15, Vijetha EM High School Road, Ganapathi Nagar, Atmakur, Guntur, Andrapradesh- 522 503 :- 22506400028593,22506400029906,22506400029534,22506400030086.

Br. Ananthavaram: Siri Towers, Ananthavaram Village, Thullur Mandal ,Guntur- 522 236, Ph no. 08645281128 :- 22786400019764.

Br. Chittoor : 20-543/2, Sri Balaji Complex, Opp. Raghava Theatre, Jailkhana Road , Mittoor, Chittoor- 517 001, Ph no.0 8572-229177 :- 16736300000032,16736300000024,16736300000065,16736300000131,16736300000123,16736300000115,16736300000099,16736300000081,16736300000040,16736300000149,16736400081635,16736300000156,16736300000164,16736300000172,16736300000180,16736300000198,16736400075306.

Br. Guntur: D.No.6-14-36, 14th Lane, 1st Cross, Arundel Pet, Guntur - 522 002, Ph no. 0863-2332277 :- 16716400065820,16716400067032,16716400066893,16716400071356,16716400066612,16716400063262,16716400067396,16716100051492,16716400073204,16716400067081,16716400066737,16716400069467,16716400073212,16716400045657,16716400061506,16716400061167,16716400066257.

Br. Kadapa: # 21/648-1, Prasad Towers, Salf Felf Street (Old Municipal Office Road), Near Ramesh Theater, Kadapa- 516 001 :- 23246400001774,23246400004828,23246400005775,23246400007037,23246400007151,23246400007219,23246400007276,23246400007292,23246400007391,23246400007722,23246400009959.

Br. Kurnool: Plot No.14, Sy No.714/A, Nagi Reddy Revenue Colony, Beside Vijaya Hospital, Rajseswari Nagar, Kurnool- 518 002, Ph no. 0851-274331 :- 22986400006858,22986400005108,22986400005116,22986400005462,22986400006775,22986400003897.

Br. Lingayapalem: D NO. 10-52, NH-5, Beside Srinivasa Kirana Shop, Lingayapalem, Guntur- 522005 Ph: 086364514141:- 22496400027243.

Br. Narukullapadu: D NO: 3-106, Gandhi omma Veedhi, Narukullapadu Village, Amaravathi Mandal, Guntur- 522016, Ph no. 08500228484 :- 22846400022950,22846400019709,22846400019980.

Br. Tirupati: D.No.6-7-587, A K Nilayam, Sripuram Colony, Iskcon Road, Tirupati- 517 507 Ph: 91-877-2231361 :- 16836400063243,16836400063235,16836400059589,16836400059654,16836400059647,16836400063060,16836400043807,16836400063607,16836400058631,16836400058656,16836400058649.

Br. Gosala: D.No. 8-149, RS No.33/2, Raja Gari layout, Kobbari Thota, Gosala Village, Penamaluru Mandal, Krishna District- 521 151, Ph.No. 08662822080:- 22636400045220,22636400053372,22636400053224,22636400036070,22636400050261,22636400044454,22636400046384,22636400049602,22636400048679,22636400048661,22636400044793,22636400044371,22636400049560,22636400045535,22636400019837.

Br. Rajahmundry: D No 35-2-1, Kepee Arcade, Kanchumarti vari Street, Opp Big Mosque, Rajamundry, East Godavari- 533 101, Ph No. 91-883-2461457 :- 13416400034024.

Br. Vizianagaram : Door No.19-6-10, Fort Road, Vizianagram, Andhra Pradesh- 535 002 :- 23446400006043,23446400006175,23446400006688,23446400008742.

Br. Srikakulam: D.No: 5-7-6, Ground Floor, Krishna Park Junction, Srikakulam, Andhra Pradesh-532 001 Ph. No. 7012045140:- 23436400000203,23436400007232,23436400005772,23436400006408,23436400008891,23436400007877,23436400005673,23436400008271,23436400006432,23436400006762,23436400007778,23436400005814,23436400006564,23436400007125.

Br. Nidumukkala: 6-212, Beside Anjaneya Swamy Temple, Main Road,Nidumukkala, Tadikonda Mandal, Guntur, Andrapradesh- 522016 Ph. No. 9966295666 :- 22876400015217,22876400016140,22876400016157.

Bangalore 24-08-2023 Vice President & Zonal Head

మీకోసం

గోరువెచ్చని నీటిలో ఓ పది నిమిషాలు చమ్కీ గాజులను ఉంచి, వేసుకుంటే చమ్కీలు అతుక్కోవు.

జీవన సౌరభం

పైవారితో గౌరవంగా సాటివారితో స్నేహంగా మెలగడం కాదు.. తనకన్నా చిన్నవారితో మెలిగే తీరే వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది.

ఆసక్తి

రామయ్యపల్లి అనే గ్రామంలో రంగయ్య, రంగమ్మ అనే దంపతులు ఉన్నారు. వారిది చాలా పేద కుటుంబం. వాళ్లకు రాము అనే పిల్లవాడు ఉన్నాడు. రాముకు చదువు అంటే చాలా ఇష్టం. కానీ వారికి డబ్బులు లేకపోవడం వలన రాము వాళ్ళ నాన్న తనతో పాటు రామును కూడా కూలి పనికి తీసుకు వెళ్ళేవాడు. అక్కడ పక్కనే ఒక ప్రభుత్వ పాఠశాల ఉంది. సమయం దొరికినప్పుడల్లా రాము ఆ పాఠశాల కిటికీ వద్దకు వెళ్లి గురువులు చెప్పేది చాటుగా వినేవాడు. అలా కొన్ని రోజులు గడిచాయి. ఒక రోజు రాము పనిచేస్తూ ఒక పద్యం పాడాడు. పాఠశాలకు వెళ్తున్న తెలుగు మాస్టారు అది విన్నాడు. ఆయన, రాము దగ్గరకు వెళ్లి 'పద్యం ఇంత బాగా చదివావు. ఎక్కడ నేర్చుకున్నావు' అని అడిగాడు. దానికి రాము 'మీరు చెపుతుండగా కిటికీలో నుండి విని నేర్చుకున్నాను' అన్నాడు. 'అదేంటి.. నువ్వు బడికి రాకుండా ఇక్కడ ఎందుకు పనిచేస్తున్నావు? అని మాస్టారు రాముని అడిగాడు. అంతటితో ఆగకుండా రాము వాళ్ళ నాన్న దగ్గరికి వెళ్లి 'మీ కొడుకుకి చదువుకోవాలని చాలా ఆసక్తి ఉంది. బాగా చదివి నీకు మంచి పేరు తెస్తాడు. బడికి పంపు' అన్నాడు. ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఎలాంటి ఖర్చు ఉండదని కూడా చెప్పాడు. దానితో రంగయ్య కొడుకుని బడికి పంపించాడు. ఉపాధ్యాయుడు చెప్పినట్టుగా విని, రాము బాగా చదివి ఉద్యోగం తెచ్చుకున్నాడు. అప్పుడు రాము వాళ్ళ అమ్మానాన్న ఎంతో సంతోషించారు.

- రెడపాక అగ్రజ్,
8వ తరగతి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
నర్సింహుల పల్లి, పెద్దపల్లి జిల్లా.

కనిపెట్టండి

పిల్లలూ, ఇక్కడ బాక్సులో అడ్డంగా, నిలువుగా ఉన్న వరుసల్లో పక్కనే ఉన్న పదాలు ఉన్నాయి. కనిపెట్టండి చూద్దాం..

red
ham
coat
glove
block
fox

d	e	v	o	l	g
r	e	d	p	h	k
q	c	h	z	j	c
p	o	a	a	f	o
v	a	m	m	n	l
q	t	f	o	x	b

నేను గీసిన బొమ్మ

టి. ప్రీతి,
6వ తరగతి,
చలపతి స్కూలు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పల్లె ఇంట.. పతకాల పంట

ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యం పట్ల అవగాహన.. కృషి.. నైపుణ్యం ప్రదర్శించాలి. ఓ గ్రామీణ యువతి జాతీయస్థాయి క్రీడాకారిణిగా ఎదగాలంటే కొన్ని వేల గంటల శిక్షణ అవసరమే! ప్రపంచస్థాయి పోటీల్లో పాల్గొనాలనే కలను నిజం చేసుకోవాలంటే సంవత్సరాల తరబడివారు ప్రతిరోజూ కొన్ని గంటలపాటు ప్రాక్టీస్ చేస్తూనే ఉండాలి. అలాంటి కఠోర దీక్షతో ప్రపంచ ఒలింపిక్స్‌లో బారత్ జట్టు తరపున ఆటడానికి సిద్ధమంటున్నారు మనెడి హారతి. పేద కుటుంబం, ఆర్థిక ఇబ్బందులు తాండవం.. అయినా తాను ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకూ వెనుకంజవేయబోనంటూ ఆమె శపథం చేశారు.

ఓటమికి భయపడితే ఆటైనా..జీవితమైనా అక్కడే ఆగిపోతుంది. విజయం కావాలంటే గమనం మార్చుకోవాల్సిందే. లక్ష్యం విజయ పథాన నడిపిస్తుంది. ఇందుకు ఆమె జీవితం నిదర్శనం. కృషి..పట్టుదల ఉంటే ఎంతటి లక్ష్యానైనా అలవోకగా సాధించొచ్చుననీ, పేదరికం లక్ష్యానికి అడ్డుకాదని నిరూపించారని బాస్కెట్‌బాల్ క్రీడాకారిణి మనెడి హారతి. ఓ వైపు కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు. మరో వైపు తండ్రి సంపాదన అంతంతమాత్రం. తల్లి గృహిణి. ఆమెకు అక్క కూడా ఉన్నారు. వీరి కుటుంబం అంతా బాధల మయమే. ఈ కష్టాల నుంచి బయటపడాలంటే తానూ ఏదో ఒకటి సాధించాలని కంకణం కట్టుకుంది పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ల మండలం సీసలి గ్రామానికి చెందిన మనెడి హారతి.

అందరిలాగే తానూ ఉండకూడదని నిర్ణయించుకుంది. జీవితంలో ఏదో సాధించాలనే కంకణం కట్టుకుంది. చిన్నతనం నుంచి క్రీడలపై మక్కువ ఎక్కువ. స్ఫూర్తిదాయక విజయాలతో దూసుకెళ్తున్నారు. ఈమె తండ్రి నాగేశ్వరరావు చికెన్ దుకాణం నడుపుతున్నారు. తల్లి చంద్రకళ గృహిణి. వీరికి ఇద్దరు కుమార్తెలు. వీరిలో చిన్న కుమార్తె హారతి. క్రీడల్లో చూపిన ప్రతిభ ఆధారంగా చెన్నైలోని హిందుస్థాన్ యూనివర్సిటీలో ఉచిత డిగ్రీ సీటు సాధించి విద్యనభ్యసిస్తున్నారు. కాకినాడ ఏపీఎస్పీలో 8వ తరగతిలోచదువుతున్నప్పుడు అక్కడ కోచ్ బాస్కెట్ బాల్ ఆడేలా ప్రోత్సహించారు. తల్లిదండ్రులు ప్రోత్సహించడంతో ఆటల్లో సత్తా చాటింది. అనేక పతకాలు, బహుమతులు సాధించి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధుల మన్ననలను అందుకున్నారు.

జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ క్రీడాకారునిగా గుర్తింపు

బాస్కెట్‌బాల్ ఆడటానికి సహజమైన నైపుణ్యం అవసరం. అథ్లెటిసిజం (బలం, శక్తి, శీఘ్రత, సమతుల్యత, చురుకుదనం, ప్రతిచర్య మొదలైనవి) మెరుగుపరచడం ద్వారా బాస్కెట్‌బాల్ నైపుణ్యాలను (షూటింగ్, బాల్ హ్యాండ్లింగ్, పాసింగ్, రీబౌండింగ్ , డిఫెండింగ్) అనతికాలంలోనే ఆమె అందిపుచ్చుకున్నారు. నడుస్తున్నప్పుడు (డ్రిబ్లింగ్) బంతిని బౌన్స్ చేయడం ద్వారా , సహచరుడికి పంపడం ద్వారా ముందుకు సాగటంలో మంచి పరిణితి సాధించారు. పల్లె నుంచి ఢిల్లీ వరకు బాస్కెట్‌బాల్ పోటీలో రాణించడంతో ప్రతిభ ఆధారంగా చెన్నైలోని హిందూస్థాన్ కళాశాలలో చదువుకునే అవకాశాన్ని దక్కించుకున్నారు.

అద్భుతమైన ప్రతిభ..

మనెడి హారతి ఏపీఎస్పీలో కాకినాడ లో 8వ తరగతి ఇంగ్లీష్ మీడియం, సీసలి ఉన్నత పాఠశాల, కళాశాలలో తన క్రీడాప్రతిభ ప్రదర్శించడం ద్వారా మహిళల బాస్కెట్‌బాల్‌పై చెరగని ముద్ర వేసింది. హైస్కూల్ స్థాయిలోనే ఆమె ప్రతిభను గుర్తించిన ఉపాధ్యాయులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు వెళ్లేలా ప్రోత్సహించారు. ఐదేళ్ల కిందట వేసవి శిక్షణ శిబిరంలో తొలిసారి బాస్కెట్ బాల్ ఆడిన హారతి అప్పటినుంచి పట్టుదలతో సాధన సాగిస్తూ విజయ పరంపర కొనసాగిస్తున్నారు.పాఠశాల చరిత్రలో అత్యంత నిష్ణాతులైన క్రీడాకారిణుల్లో ఒకరిగా నిలిచింది. మహిళల బాస్కెట్‌బాల్ క్రీడాకారిణిగా రాణిస్తున్నారు. నిత్యం సాధన చేయడం అలవాటుగా మారింది. 2022లో మధ్య ప్రదేశ్‌లో జరిగిన యూత్ నేషనల్స్, యూత్ ఇండియా ట్రయల్ టోర్నీ, చిత్తూరులో జరిగిన సీనియర్, జూనియర్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఇప్పటివరకు 15 పతకాలు సాధించారు. జూన్ 6 నుంచి 11వ తేదీ వరకు ఢిల్లీలో జరిగిన జాతీయ బాస్కెట్ బాల్ పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించారు.నాలుగు జాతీయ బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొని మెరుగైన ప్రతిభను చాటారు.

జాతీయ పోటీల్లో 'హారతి' జయకేతనం

2018 మినీ నేషనల్స్‌లో (ఒడిస్సా), 2018 అండర్ 14 జాతీయులులో (ఛత్తీస్‌గఢ్), 2019-20లో అండర్ 14 విభాగంలో జాతీయ జట్టుకు రాష్ట్రం నుంచి ఎంపికైన ఇద్దరిలో హారతి ఒకరు. కోవిడ్ కారణంగా అప్పట్లో పోటీలు జరగలేదు. ఢిల్లీలో జరిగిన పోటీల్లో బిహార్ జట్టుపై విజయం సాధించారు. 2022 యువ జాతీయుడు

(మధ్యప్రదేశ్)లో 2023, 2023 అండర్ 19 (ఢిల్లీ)లో జూనియర్స్, సీనియర్స్ జాతీయ శిబిరం (చిత్తూరు), 2021 బెంగుళూరులో భారతీయ మార్గాలు, అండర్ 14 అంతర్ జిల్లాల్లో 1వ స్థానం (2018), మినీ అంతర్ జిల్లాల్లో 3వ స్థానం (2018), జూనియర్ అంతర్ జిల్లాల పోటీల్లో 2వ స్థానం (2022), సీనియర్స్ అంతర్ జిల్లాల పోటీల్లో 2వ స్థానం (2022), జూనియర్స్ అంతర్ జిల్లాల పోటీల్లో 1వ స్థానం (2023), యూత్ అంతర్ జిల్లా 2వ స్థానం (2022), అండర్ 19 అంతర్ జిల్లాల పోటీల్లో 1వ స్థానం సాధించారు.

భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తా ...

ప్రపంచ స్థాయి ఒలింపిక్స్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాలన్నదే నా లక్ష్యం. 8వ తరగతిలో కాకినాడ ఏపీఎస్పీలో చదువుతున్నప్పుడు అక్కడ కోచ్ బాస్కెట్ బాల్ ఆట ఆడేలా ప్రోత్సహించారు. ఆ సమయంలో ఎస్ఏఏపీ అకాడమీ సెలక్షన్ వచ్చింది. అప్పటినుంచి బాస్కెట్ బాల్ ఆటపై ఆసక్తి పెంచుకుని రాణిస్తున్నాను. అకాడమీలో కోచ్ వినోత్ కుమార్ బాగా ఆడేలా ప్రోత్సహించారు. ప్రస్తుతం రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్నాన. భవిష్యత్తులో భారత జాతీయ జట్టులో స్థానం కోసం ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో సాధన చేస్తున్నాను. నా విజయాల్లో కోచ్‌ల కృషి ఎంతో ఉంది.

- మనెడి హారతి

- గొట్టేటి శ్రీనివాసులు,
కాళ్ళ మండలం,
పశ్చిమ గోదావరి జిల్లా.

తెలుగు నటుడికి ఇదే తొలిసారి!

69 ఏళ్లలో ఏ తెలుగు హీరో పొందని గౌరవం
జాతీయ ఉత్తమ నటుడు పురస్కారం అల్లు అర్జున్ సొంతం

అల్లు అర్జున్.. ఇప్పుడు నిజంగానే తెలుగు చిత్రసీమకు ఐకాన్ స్టార్‌గా నిలిచాడు. 69 ఏళ్లలో ఏ తెలుగు హీరో పొందని గౌరవం పొందాడు. జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు దక్కించుకున్నాడు. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'పుష్ప' సినిమాకు గాను అల్లు అర్జున్ ఈ పురస్కారం పొందాడు. పుష్ప నిర్మాతలు, డైరెక్టర్ సుకుమార్.. అల్లు అర్జున్‌ను కలిసి ఆయనకు స్వయంగా అభినందనలు తెలిపారు. ఈ సమయంలో అల్లు అర్జున్ భావోద్వేగభరితం అయ్యారు. సుకుమార్‌ను పట్టుకొని కంటనీరు పెట్టుకున్నాడు. అందుకు సంబంధించిన వీడియోను మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంది. 69 ఏళ్ళల్లో ఈ ఘనత సాధించిన అల్లు అర్జున్‌కు శుభాకాంక్షలు తెలిపింది.

చిన్న సినిమా పెద్ద విజయం

వైష్ణవ్ తేజ్, కృతి శెట్టి జంటగా బుచ్చిబాబు డెబ్యూ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఉప్పెన' సినిమా ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా జాతీయ అవార్డును దక్కించుకుంది. నటీనటులు ఇద్దరూ తొలిసారి పరిచయమైన చిత్రమిది. మొదటి చిత్రంతోనే ఇంతటి ఘన విజయాన్ని అందుకున్నందుకు వైష్ణవ్‌తేజ్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ అవార్డులను తొలిసారి దక్కించుకున్న వారిలో అల్లు అర్జున్‌తో పాటు 'పుష్ప' సినిమా సంగీత దర్శకుడిగా దేవీశ్రీప్రసాద్‌కు ఉత్తమ సంగీతానికి, 'ఆర్ఆర్ఆర్' సినిమాకి గాను బెస్ట్ సింగర్, బెస్ట్ డాన్స్ మాస్టర్‌గా కాలభైరవ, ప్రేమ్ రక్షిత్ ఉన్నారు. అలాగే తన సాహిత్యంతో ఆస్కార్‌తో పాటు ఎన్నో అవార్డులను దక్కించుకున్న గేయ రచయిత చంద్రబోస్‌కి కూడా జాతీయ అవార్డు రావడం ఇదే మొదటిసారి. 'కొండపొలం' చిత్రంలో 'ధమ్ ధమ్ ధమ్' పాటకు గాను ఆయనకు జాతీయ అవార్డు వరించింది.

కొనసాగిన ఆర్ఆర్ఆర్ హవా

69వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో ఆర్ఆర్ఆర్ సినిమా తన హవాను కొనసాగింది. బెస్ట్ యాక్టర్ రేసులో ఆర్ఆర్ఆర్ నుంచి రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్, పుష్ప నుంచి అల్లు అర్జున్ పోటీపడిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ జాతీయ ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు.

హాలీవుడ్‌లోనూ హవా

ఆర్ఆర్ఆర్ హాలీవుడ్ చిత్రాలను దాటి 5 కేటగిరీల్లో విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. రాజమౌళి దర్శకత్వంలో రామ్ చరణ్, ఎన్టీఆర్ నటించిన భారీ బడ్జెట్ చిత్రం గతేడాది మార్చిలో విడుదలైంది. ఈ సినిమాలో 'నాటు నాటు..' సాంగ్ ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో ఆస్కార్ అవార్డ్‌కి ఎంపికైంది. ఈ చిత్రం గోల్డెన్ గ్లోబ్ అవార్డును దక్కించుకొంది. హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ అవార్డుల్లో (హెచ్‌సిఎ అవార్డు 2023) ఈ చిత్రం ఏకంగా ఐదు కేటగిరీల్లో విజేతగా నిలవటం విశేషం. హాలీవుడ్ సినిమాలతో పోటీ పడి ఏకంగా 5 కేటగిరీల్లో విజేతగా నిలిచింది. 2023 వేడుకల్లో డైరెక్టర్ ఎస్.ఎస్.రాజమౌళి, హీరో రామ్ చరణ్ పాల్గొన్నారు. చరణ్ అయితే అవార్డ్ ప్రెజంటర్‌గానూ మారారు. ఆర్ఆర్ఆర్ బెస్ట్ యాక్షన్ మూవీగా, బెస్ట్ స్టంట్స్ కేటగిరీల్లో ఆర్ఆర్ఆర్ విజేతగా నిలిచింది. నాటు నాటు బెస్ట్ సాంగ్‌గా అవార్డును దక్కించుకుంది.ఉత్తమ విదేశీ చిత్రం కేటగిరీలోనూ అవార్డును సొంతం చేసుకుంది. స్పాట్ లైట్ అవార్డ్ కూడా ట్రిపులార్‌కే దక్కింది. ఆర్ఆర్ఆర్ మూవీ 1920 బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన ఫిక్షనల్ పీరియాడిక్ మూవీ. ఇందులో అల్లూరి సీతారామరాజు పాత్రలో రామ్ చరణ్.. కొమురం భీమ్ పాత్రలో ఎన్టీఆర్ నటించారు.

టైబ్రేక్‌లో ప్రజ్ఞానంద ఓటమి

ఫిడే ప్రపంచకప్ చెస్ టైటిల్ కార్ల్‌సన్ కైవసం

బాకు (అజర్‌బైజాన్): ఫిడే ప్రపంచకప్ చెస్ టై బ్రేక్‌లో ప్రజ్ఞానంద ఓటమిపాలయ్యాడు. గురువారం జరిగిన టై బ్రేక్‌లో 18ఏళ్ల ప్రజ్ఞానంద టాప్‌సీడ్ మాగ్నస్ కార్ల్‌సన్ చేతిలో పోరాడి ఓడాడు. సుమారు మూడు రోజుల పాటు జరిగిన ఫైనల్ పోరులో తొలి రెండు గేమ్‌లు 1-1తో డ్రా కావడంతో విజేతను నిర్ణయించే టై బ్రేక్ కీలకం అయింది. తొలిసారి వరల్డ్ కప్ ఫైనల్ ఆడిన యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద ప్రపంచ నంబర్‌వన్ ఆటగాడికి చెమటలు పట్టించి ఓడాడు. ఫాబియానో కరునావా(ఇటలీ) మూడో స్థానంలో నిలిచాడు. టైటిల్ విజేత కార్ల్‌సన్‌కు రూ. 91లక్షలు, రన్నరప్ ప్రజ్ఞానందకు రూ.66 లక్షల ప్రైజ్‌మనీ దక్కింది.

దేశం గర్వించేలా చేశావు: సచిన్ టెండూల్కర్

ఫిడే ప్రపంచకప్ రన్నరప్‌గా నిలిచిన రమేశ్‌బాబు ప్రజ్ఞానందపై ప్రశంసల జల్లు కురుస్తోంది. ఫైనల్లో టైబ్రేక్ ఓడిన ప్రజ్ఞానందకు దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ట్విటర్ వేదికగా శుభాకాంక్షలు తెలిపాడు. 'టోర్నమెంట్‌లో అద్భుతంగా ఆడినందుకు అభినందనలు. నీ కలల్ని నిజం చేసుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉండు. దేశం గర్వపడేలా చేశావు' అని పేర్కొన్నాడు.

క్వార్టర్స్‌కు సాత్విక్-చిరాగ్

కోపెన్‌హాగెన్(డెన్మార్క్): బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి 2వ సీడ్ చిరాగ్‌శెట్టి-సాత్విక్ సాయిరాజ్ జోడీ ప్రవేశించింది. గురువారం జరిగిన మూడుసెట్ల హోరాహోరీ పోరులో చిరాగ్-సాత్విక్ జంట 21-15, 19-21, 21-9తో 5వ సీడ్ మలేషియాకు చెందిన మార్టిన్-కర్నాండోలను ఓడించారు. ఈ మ్యాచ్ సుమారు గంటా ఒక నిమిషాలసేపు సాగింది. ఇక మహిళల డబుల్స్ త్రీసా జోలీ-గాయత్రి గోపీచంద్ జంట పోరాటం ముగిసింది. ప్రి క్వార్టర్స్‌లో త్రీసా-గాయత్రి జంట 14-21, 9-21తో టాప్‌సీడ్, చైనాకు చెందిన ఛెన్-జియా, ఫెన్ చేతిలో వరుససెట్లలో ఓడారు. ఒక పురుషుల సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ 21-18, 15-21, 21-19 లో-కెన్-యు (సింగపూర్)పై నెగ్గి క్వార్టర్స్ చేరాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68